

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
బుధవారం | నవంబర్ 8, 2023 | www.navatelangana.com

నామినేషన్లు @ 5వ రోజు

- నాయకులు, కార్యకర్తలు, బంధువులతో కలిసి నామినేషన్లు దాఖలు చేసిన పలు పార్టీల నాయకులు



నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లా కేంద్రంలోని ఆర్‌ఓ కార్యాలయంలో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి కుటుంబ సభ్యులతోపాటు టీపీసీసీ మాజీ చీఫ్ పొన్నాల లక్ష్మయ్య, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, మాజీ ఎమ్మెల్సీ బోడ కుంటి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు మండల శ్రీరాములు, జల్లి సిద్ధయ్యలతో కలిసి మంగళవారం రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. నియోజకవర్గంలో పలు గ్రామాల నుంచి స్థానిక ప్రజాప్రతిని ధులు, పార్టీ శ్రేణులు వేలాది మంది తరలివచ్చారు. కాగా జనగామ జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో 7నామినేషన్లు దాఖలు అయ్యాయి. జనగామ నియోజకవర్గంలో- 4, స్టేషన్‌ఘన్‌పూర్‌లో-2, పాలకుర్తి నియోజకవర్గంలో -1 చొప్పున నామినేషన్లు వేశారు. జనగామ నియోజకవర్గం నుండి ఆర్ వో కార్యాలయంలో బీఆర్ఎస్‌కి చెందిన పల్లా రాజేశ్వర్ రెడ్డి రెండు సెట్ల నామినేషన్లు, స్వతంత్ర అభ్యర్థి సాధన మధుమోహన్, రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా (ఏ) పార్టీ నుంచి మంతెన నరేష్, ఇండియా ప్రజాబంధు పార్టీ అభ్యర్థి గంధమల్ల ఇస్తారీ లు నామినేషన్లు వేశారు. పాలకుర్తి నియోజకవర్గం నియోజకవర్గంలో మాధవరెడ్డి వెంకట్ రెడ్డి, (స్వతంత్ర అభ్యర్థి) నామినేషన్ దాఖలు చేశారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగారపు ఇందిరా ఆర్ నేని ప్రేమ్‌రెడ్డి రిపిక (ఆమ్ ఆద్మీ పార్టీ) నుండి

▸ మిగతా 2లో...







భూపాలపల్లిలో జోరందుకున్న

ఎన్నికల వేడి

- ప్రచారంలో దూసుకుపోతున్న కుటుంబ సభ్యులు
- వేగం పెంచిన మూడు ప్రధాన పార్టీలు
- ఢీ అంటే ఢీ అంటున్న బీఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి
- గెలుపుపై ఎవరి ధీమా వారిదే..



నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి నియోజకవర్గంలో ప్రచారం జోరందుకుంది. రాజకీ య పరిస్థితులు వేడెక్కాయి. జంప్ జిలానీలతో రాజకీయాలు మలు పులు తిరుగుతున్నాయి. ఎవరికి వారు దూకుడుగా ప్రచారాలు నిర్వహిస్తూ అభ్యర్థులు గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. భూపాలపల్లి నియోజక వర్గంలో ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్ నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుండి గండ్ర సత్యనారాయణ రావు, బీజేపీ నుండి చందుపట్ల కీర్తి రెడ్డిలు ఎమ్మెల్యే అభ్యర్థులుగా బరిలో నిల్చున్నారు. కాగా మూడు పార్టీల్లో అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారం నిర్వహిస్తున్నారు. పార్టీ అభ్యర్థుల ప్రచారాలతో జిల్లా కేంద్రంతో పాటు మండలాలు గ్రామాలు, పల్లెలు రాజకీయంగా హీట్ ఎక్కాయి. అభ్యర్థులు ఎన్నికలను ప్రతిష్టాత్మ కంగా తీసుకొని ప్రచారంలో దూకుడు పెంచారు. అభ్యర్థుల కుటుంబ సభ్యుల సైతం ప్రచారంలో పాల్గొంటున్నారు. భూపాల పల్లి నియోజకవర్గం లోని ఎనిమిది మండలాల్లో పార్టీ నాయకులు కార్యకర్త లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహి స్తూనే గ్రామాల్లో మొదలు పెట్టారు. పెరుగుతున్న జంప్ జిలానీ లు భూపాలపల్లి నియోజకవ ర్గంలో జంప్ జిలానీలు పెరిగి పోతున్నారు. కాంగ్రెస్, బీజేపీల నుండి బీఆర్ఎస్ పార్టీలోకి కొంతమంది కార్యకర్తలు చేరితే, బీఆర్ఎస్, బిజెపిల నుండి కాంగ్రెస్ పార్టీలోకి అదే స్థాయిలో నాయకులు, కార్యకర్తలు చేరుతున్నారు. ఆయా మండలాల్లో వలసలు ఆగడం లేదు. ఇటు నుండి అటు, అటు నుండి ఇటు వలసలు పోతుండడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు తలలు పట్టుకుంటున్నారు. నాయకులు, కార్యకర్తల చేరికలతో నియోజకవర్గంలో బలమైన పార్టీలు: బలహీనంగా, బలహీన పార్టీలు బలమైన పార్టీలుగా మారుతున్నాయి. రోజులు గడిచిన కొలది రాజకీయాలు మలుపులు తిరుగుతుండడంతో ఏ అభ్యర్థికి విజయం చేకూరుతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది.

సంక్షేమ పథకాలతో బీఆర్ఎస్..

దేశంలో ఎక్కలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో భూపాలపల్లి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ఆదరించి రమణారెడ్డిని కార్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన కుటుంబ సభ్యులు కోరుతున్నారు. బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి తరపున ఆయన సతీమణి బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, కోడలు వైశాలిరెడ్డి, కూతురు ప్రియాంకరెడ్డి భూపాలపల్లి నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో ప్రచారం నిర్వహిస్తూ సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటును అభ్యర్థిస్తున్నారు.

గత పాలనను గుర్తు చేస్తూ.. కాంగ్రెస్ పార్టీ

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో అభివృద్ధి కుంటుపడిందని కాంగ్రెస్ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమని

▸ మిగతా 2లో...

జనగామ సమగ్రాభివృద్ధే లక్ష్యం



- ఆశీర్వదిస్తే..ఐదేళ్లు సేవకుడిగా పనిచేస్తా
- ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ వేసిన పల్లా

నవతెలంగాణ-జనగామ

జనగామ ప్రాంత సమగ్ర అభివద్ధి లక్ష్యంగా పనిచేస్తానని బి ఆర్ ఎస్ జనగామ నియోజకవర్గ అభ్యర్థి పల్ల రాజేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్‌ఓ కార్యాలయంలో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి కుటుంబ సభ్యులతో పాటు టీపీసీసీ మాజీ చీఫ్ పొన్నాల లక్ష్మయ్య, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, మాజీ ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ నాయకులు మండల శ్రీరాములు, జల్లి సిద్ధయ్యలతో కలిసి రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. ఈసందర్భంగా నియోజకవర్గంలో పలు గ్రామాల నుంచి స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు వేలాది మంది తరలివచ్చారు. మహిళలు మంగళహారతులు, బోనాలు, బతుక మ్మలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలోని ఆయన నివాసం నుంచి ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్, నెహ్రూ పార్క్ ఆర్టీసీ చౌరస్తా మీదుగా ఆర్వో(ఆరీవో) కార్యాలయం వరకు యువత యువతతో భార్య ర్యాలీగా తరలివచ్చారు. నామినేషన్ దాఖలు చేసిన అ నంతరం పల్లా రాజేశ్వర్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. జనగామ నియోజకవర్గాన్ని మరింత అభివద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదిస్తే ఐదేళ్లు సేవకుడిగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానని అన్నారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆ శీస్సులతో జనగామ బీఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశానన్నారు. నియోజకవర్గ పెద్దలు పొన్నాల లక్ష్మయ్య, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, డాక్టర్ తాటికొండ రాజయ్య, బోడకుంటి వెంకటేశ్వర్లు, మండల శ్రీరాములు, సిద్ధిరాములు, పోకల జమున, టౌన్ అధ్యక్షుడు సురేష్ నాయకత్వంలో

▸ మిగతా 2లో...

హస్తం- పేదల నేస్తం : ములుగు ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-గోవిందరావుపేట

హస్తం పేదల నేస్తం కాంగ్రెస్ పార్టీ అని, అధికారంలోకి రాగానే రైతులకు రూ.2 లక్షల రుణమాఫి, క్వింటాల్‌కు రూ.500 బోనస్, రైతులకు ఏడాదికి రూ.15000, రైతు కూలీలకు రూ.12000, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, ప్రతి నెల మహిళకు రూ.2500 ఆర్థిక సహాయం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు, బీడీ కార్మికులకు, గీతా కార్మికులు అందరికీ రూ.4000 చేయూత పెన్షన్, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ములుగు ఎమ్మెల్యే డాక్టర్ ధనసరి సీతక్క అన్నారు. మంగళవారం మండలంలోని ఫ్రూట్ ఫారం సోమలగడ్డ, బొల్లెపల్లి, రాఘవపట్నం, పస్రా గ్రామాల్లో



కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో జోరుగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ నేను ఓట్ల కోసం వచ్చే నాయకురాలిని కాదని అన్నారు. అలాగే రాఘవ పట్నం గ్రామం నుండి 50 మందికి

▸ మిగతా 2లో...

బెదిరింపులకు భయపడేది లేదు.. ఖబర్దార్

- నామినేషన్ దాఖలు చేసిన సింగపురం ఇందిర
- పార్టీలో పలువురు ఎంపిటీసీలు



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ప్రస్తుత రోజుల్లో ఎవ్వరూ భయపడేది లేదని, దొంగ చాటున తమ నాయకులను చేర్చుకున్న మారలా తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, ఖబర్దార్ కడియం శ్రీహరిని కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ అభ్యర్థి సింగపురం ఇందిర హెచ్చరించారు. డివిజన్ కేంద్రంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో మంగళవారం వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ ఉత్తమ్ రావు దాల్వి, మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్యతో కలిసి, కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా సింగపురం ఇందిర నామినేషన్ వేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఇందిర మాట్లాడుతూ నియోజక వర్గంలో మాదిగ సామాజిక వర్గానికి పెద్దపీట వేసి కాంగ్రెస్ పార్టీ నుంచి తనకు

▸ మిగతా 2లో...

c
m
y
k

అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

2

సమగ్ర తెలుగు దినపత్రిక

బుధవారం నవంబర్, 08, 2023 www.navatelangana.com

నామినేషన్లు @ 5వ రోజు

నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్లు దాఖలు చేస్తున్న ఆయా ఆర్వో కార్యాలయాల వద్ద అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు సంబంధిత అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.

వరంగల్/హనుమకొండ :

అలాగే వరంగల్ మహానగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థిగా సంద్ర జాన్సన్ ఆర్ వో షేక్ రిజ్వాన్ భాషాకు నామినేషన్ దాఖలు అందజేశారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ స్థానానికి రావు పద్మ (బీజేపీ) హనుమకొండలోని ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ పత్రాన్ని అందజేశారు. అలాగే పెండెం రాఘవరావు నామినేషన్ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఎఐఎఫ్‌బి)నుండి ఒకటి, స్వతంత్ర అభ్యర్థిగా మరొక నామినేషన్ (రెండు సెట్ల)ను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎల్ రమేష్‌కు సమర్పించారు.

ఐదవ రోజు 3 నామినేషన్‌లు

భూపాలపల్లి :

తెలంగాణ సాదారణ అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా మంగళవారం ధర్మ సమాజ్ పార్టీ తరుపున భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కొత్తూరు రవీందర్ నామినేషన్ దాఖలు చేశారు. అదేవిధంగా ఆధార్ పార్టీ తరుపున భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా తాళ్ళపల్లి రమేష్ గౌడ్ నామినేషన్ దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థిగా భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా వావిలాల లక్ష్మణ్ నామినేషన్ దాఖలు చేశారు. వీరందరూ కూడా జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ రమాదేవికి నామినేషన్ పత్రాలను అందజేశారు.

భూపాలపల్లిలో జోరందుకున్న ఎన్నికల వేడి....

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన కుటుంబ సభ్యులు కోరుతున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు సతీమణి గణపురం జడ్పిటిసి గండ్ర పద్మ, ఆయన కూతురు అనూష సైతం నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో పర్యటిస్తూ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. మీ కోసం పని చేసిది కాంగ్రెస్ అంటూ గత పాలనను గుర్తు చేస్తున్నారు. అలాగే పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన నష్టాన్ని ఇంటింటికీ వివరిస్తూ చేతి గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచార నిర్వహిస్తున్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు గండ్ర వెంకటర మణారెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, చందుపట్ల కీర్తి రెడ్డి లు పోటాపోటీగా ప్రచారం నిర్వహిస్తూ గెలుపు పై ధీమా వ్యక్తం చేస్తున్నారు. కిందిస్థాయి నాయకులు, కార్యకర్తలు చెప్పిన విషయాలను పరిగణలోకి తీసుకుంటూ ముందడుగు వేస్తున్నారు.



ఆర్ఎంపీ, పీఎంపీ సంక్షేమానికి కృషి

మంథని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆర్ఎంపీ,పిఎంపీ వైద్యుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీని కృషి చేస్తోందని జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మేనిఫేస్టో చైర్మన్ దుద్దిళ్ల శ్రీదర్ బాబు అన్నారు. మంగళవారం కాటారం డివిజన్ గ్రామీణ వైద్యులతో దుద్దిళ్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మంథని నియోజకవర్గంలోని కొందరు గ్రామీణ వైద్య మిత్రులు పారా మెడికల్ శిక్షణ తరగతులు అంశాన్ని తన దృష్టికి తీసుకచ్చినట్లుగా తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2009లో ప్రత్యేక జీవోని తెచ్చి మెడికల్ శిక్షణ తరగతులు నిర్వహించినట్లుగా చెప్పారు. ఈ అంశాన్ని మేనిఫేస్టో లో చెర్చినట్లు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే శిక్షణ తరగతులు పునర్ ప్రారంబించునట్లుగా తెలిపారు. తెలంగాణ ఆర్ఎంపీ, పిఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్, జిల్లా మాజీ కార్యదర్శి, ఉపాధ్యక్షుడు దొడ్ల అశోక్, మంథని నియోజకవర్గ డివిజన్ అధ్యక్షుడు చారి, మల్హర్, కాటారం,మహదేవపూర్,పలిమేల మండలాల అధ్యక్షులు అశోక్,రమెస్ రెడ్డి,అంజన్న,జంగిడి సమ్మయ్య, సమ్మిరెడ్డి, వొన్న తిరుపతి రావు,రాజయ్య,శ్రీధర్, సుధాకర్, సత్యనారాయణ,లక్ష్మీ రాజాం పాల్గొన్నారు.

జనగామ సమగ్రాభివృద్ధే లక్ష్యం



రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేశానని పేర్కొన్నారు. జనగామ సమగ్రాభివృద్ధి కోసం ప్రజలంతా బీఆర్ఎస్ అభ్య ర్థులను ఎన్నుకోవాలని కోరారు. జనగామ నియోజకవర్గం ఇప్పటికే చాలా అభివృద్ధి చెందిందని, ఇంకా చెందాల్సి ఉం దని, ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారం, నియోజకవర్గ పెద్దల సలహాలు, సూచనలతో అభివృద్ధిని వేగవంతం చేస్తానని హామీ ఇచ్చారు. అయితే ప్రజల సంపూర్ణ సహకారంతో జన గామ ఎమ్మెల్యేగా తప్పకుండా గెలుపొందుతానన్న విశ్వాసం తనకు ఉందన్నారు. నియోజవర్గ అందరి పెద్దల సహకా రంతో ఎన్నికల రణరంగంలో దిగుతానని, ఇప్పటి వరకు ప్రజాప్రతినిధులుగా ఉన్న వారి సలహాలు, సూచలను పాటిస్తూ జనగామపై బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తానని స్పష్టం చేశారు. ప్రత్యేక ప్రణాళికతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రజాప్రతినిధుల సహకారంతో నియోజవర్గ సమగ్రాభివృద్ధి కోసం పనిచేస్తానని తెలిపారు.

బెదిరింపులకు భయపడేదిలేదు.. ఖబర్దార్



ప్రాధాన్యత కల్పించడమే ఘనతగా వర్ణిం చారు. అధికారంలో ఉన్న పార్టీలోకి చేరడమే ప నిగా, అధికారమే పరమావధిగా రాజకీయాలు చేస్తున్న తమ వైపు వస్తున్న శ్రేణులను కడియం చీకట్లో దొంగిలించినా వారు మా తరపు ఓటర్లే నని చెప్పారు. తెలంగాణ ప్రజా విముక్తికై ఆత్మబ లిదానాల గ్రహించి, పార్టీకి నష్టం వాటిల్లే అవ కాశం ఉన్నప్పటికీ తెలంగాణ తల్లి సోనియమ్మ స్వరాష్ట్ర కాంక్ష సాకారం చేసిందని అన్నారు. 30యేండ్ల చరిత్రని చెపుతున్న కడియం నియోజక వర్గంలో ఒక్క డిగ్రీ కళాశాల, టెక్స్ టైల్, లెదర్ పార్కు సమస్యలను పరిష్కరించారా అని ప్రశ్నించారు. ఏ బూతులో ఎన్ని ఓట్లు తెస్తారో చూస్తానని, ఊరు ఊరికి ఎన్ కౌంటర్ చేసిన కడియంకు ఈ రోజుల్లో ఎవ్వరూ భయ పడరని, నా కార్యకర్తల జోలికొస్తే వదిలేది లేదని ఖబర్దార్ కడియం అని వ్యాఖ్యానించారు. స్థానికే తరులని తరిమే సమయమొచ్చిందని, మీ అడ బిడ్డగా ఆదరించి, చేతి గుర్తుకు ఓటేసి గెలిపిస్తే, గత పాలకుల కంటే మిన్నగా అభివృద్ధి చేసి చూ పిస్తానని అన్నారు. దమ్ముంటే ఎమ్మెల్సీకి రాజీ నామా చేసి నామినేషన్ వేయాలని సవాల్ విసిరారు. 2023తో నియోజక వర్గ శాపం తొల గనున్నదని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఒక్క డబుల్ బెడ్ రూం, ఉద్యోగం, గృహలక్ష్మి దళిత బంధు, మూడెకరాల భూమి అందని ప్రతీ ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపిస్తే తప్పక తమ న్యాయమైన డిమాండ్లను నెరవెరుస్తమని అన్నారు. మహిళా లోకం కాంగ్రెస్ పార్టీకి పట్టం గడుతుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమం లో పార్లమెంటు కన్వీనర్ జిల్లా పార్టీ శ్రేణులు, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

హస్తం- పేదల నేస్తం : ములుగు ఎమ్మెల్యే సీతక్క

పైగా కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే సీతక్క కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వ్యవ సాయాన్ని పండుగ చేస్తామని సీతక్క తెలిపారు. లక్ష కోట్లతో దేశంలోనే అత్యుత్తమ ప్రాజెక్ట్ కట్టినమని గొప్పలు చెప్పుకున్న కేసీఆర్ నాణ్యత ప్రమాణాలు లోపించి మూడేళ్లకే కాళేశ్వరం ప్రాజెక్ట్ బీటలు వారడం కల్వకుంట్ల వారి అవినీతికి ప్రతీక అని అన్నారు. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసి మన తలాపున ఉన్న గోదావరి నీళ్లను తరలించడానికి కట్టిన ప్రాజెక్ట్ కూడా నాణ్యతతో కట్టకుండా లక్ష కోట్ల రూపాయలు దోచుకుపోయారని అన్నారు. బతుకులు మారుతాయని తెలంగాణ రాష్ట్రాన్ని సోనియమ్మ ఇస్తే రాష్ట్రాన్ని కల్వకుంట్ల కుటుంబం దోచుకుని మనల్ని మోసం చేసిందని అన్నారు. ఇకనైనా మోస పూరిత వాగ్ధానాలు చేసే నాయకుల్ని నమ్మవద్దని అన్నారు. ఈ దేశ స్వాతంత్ర్యం కోసం పుట్టిన కాంగ్రెస్ పార్టీని, తెలంగాణ స్వరాష్ట్ర కలను తీర్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్కసారి అవకాశం ఇవ్వండని అన్నారు. ఆరు గ్యారంటీ పథకాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అమలు చేస్తామని హామీలు ఇచ్చి ప్రతి ఇంటికి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జిలు తేల హరిప్రసాద్ జెట్టీ సోమయ్య రాఘవపట్నం గ్రామ కమిటీ అధ్యక్షుడు కంటైం సూర్యనారాయణ గోవిందరావుపేట మండల జిల్లా నాయకులు, మండల నాయకులు, మండల అనుబంధ సంఘాల నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కారు తోనే అభివృద్ధి సంక్షేమం సుపరిపాలన : ఎమ్మెల్సీ పోచారం

నవతెలంగాణ-గోవిందరావుపేట



కారు గుర్తుతోనే రాష్ట్రంలో సుపరిపాలన అభివృద్ధి సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్సీ పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పసర గ్రామంలో అంగడిలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు సురపనేని సాయికుమార్ ఆధ్వర్యంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లతో శ్రీనివాసరెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయలని అభ్యర్థించారు.ఆసరా పెన్షన్లు వృద్ధాప్య, వికలాంగ, వితంతు పెన్షన్లు నిరంతరంగా కొనసాగాలంటే కారు గుర్తుకు మళ్లీ అవకాశం కల్పించాలని అన్నారు. ఈ నియోజకవర్గంలో వేరే పార్టీ అభ్యర్థి ఉంటే అభివృద్ధి ఎలా సాధ్యమని నాగజ్యోతిని గెలిపించి అసెంబ్లీకి పంపించాలని అన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ గృహలక్ష్మి రైతుబంధు రైతు బీమా, రుణమాఫీ, బీసీ బందు ,దళిత బంధు వంటి పథకాలను నిరాటంకంగా కొనసాగేందుకు నాగజ్యోతిని అధిక మెజారిటీతో గెలిపించాలని సూచించారు. ములుగు నియోజకవర్గ అభివృద్ధి అత్యంత వేగంగా జరగాలంటే కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.

పురుగుల మందు తాగి వృద్ధుడు ఆత్మహత్య

నవతెలంగాణ-టేకుమట్ల

పురుగుల మందు తాగి వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సం ఘటన మండలంలోని వెలంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థాని కులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం వెల్లంపల్లి గ్రా మానికి చెందిన వృద్ధుడు తుమ్మేటి నరసింహారెడ్డి (80) దీర్ఘకా లిక అనరోగ్యంతో బాధపడుతూ ఉండేవాడు. ఈనెల 6న బాధ భరించ లేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగాడు. చిట్యాల సివిల్ ఆస్పత్రికి తీసుకెళ్లగా మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. కాగా మృతుడి కుమారుడు తుమ్మేటి రాజిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గట్ల సుధాకర్ తెలిపారు.



నిష్పక్షపాతంగా ఎన్నికల విధుల నిర్వహణ

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

నవతెలంగాణ-భూపాలపల్లి

అసెంబ్లీ ఎన్నికలు నేపథ్యంలో అధికారులు సిబ్బంది ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ నిష్పక్షపాతంగా ఎన్నికల విధులను నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి, రాష్ట్ర డీజీపీ అంజనా కుమార్, ఎన్నికల పరిశీలకులు, ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. నామినేషన్ ప్రక్రియ ముగిసిన తర్వాత పోటీలో ఉండే అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన మేర ఈవిఎం యంత్రాల సర్దుబాటు చేయాల్సి ఉంటుందని ఆయన అన్నారు. అవసరమైతే అదనపు బ్యాలెట్ యూనిట్లు జిల్లాకు అందించడం జరుగుతుందని, నవంబర్ 18న రెండవ దశ ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పెండింగ్ ఓటరు నమోదు దరఖాస్తుల 3 రోజుల వ్యవధిలో పరిష్కరించాలని అన్నారు. ఎన్నికల తనిఖీలలో నగదు, బంగారం ఇతర ఆభరణాలు జప్తు చేసే సమయంలో ఈఎస్ఎంఎస్ యాప్ లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రచారం సంబంధించి సమావేశాలు, సభలు నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థుల నుంచి వచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పుడు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. జిల్లాలో ఓటర్ స్లిప్పులు త్వరగా ముద్రించి పంపిణీ చేసే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని, ఓటరు స్లిప్పుల పంపిణీ నామినేషన్లు స్వీకరణ ప్రక్రియ ముగిసిన వెంటనే ప్రారంభించాలని అన్నారు. జిల్లాలో నోడల్ అధికారిని నియమించి ప్రతిరోజు ఓటర్ స్లిప్పుల పంపిణీ పై సమీక్ష నిర్వహించాలని అన్నారు. గతంలో తక్కువ పోలింగ్ నమోదైన పోలింగ్ కేంద్రాలపై అధిక దృష్టి సారించి పోలింగ్ శాతం పెరిగే విధంగా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె, అడనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

లాభాల వాటా గానీ 20శాతం బోనస్ గాని చెల్లించాలి : సీఐటీయూ

నవతెలంగాణ -కోల్ బెల్ట్



భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కాంట్రాక్టు కార్మికులతో కలిసి అందించాఉరు.

సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు పర్మినెంట్ కార్మికులతో పాటు లాభాల వాటా లేదా చట్ట ప్రకారం 20 శాతం బోనస్ చెల్లించాలని సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం(సిఐటియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కంపేటి రాజయ్య డిమాండ్ చేశారు. మంగళవారం జయశంకర్ అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు చాలీచాలని వేతనాలతో దుర్భర జీవితం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబ సభ్యులకు ఈ ఎస్ఐ సదుపాయాన్ని లేదా సింగరేణి హాస్పిటల్ లో కుటుంబ సభ్యులకు వైద్య సదుపాయం కల్పించాలని, నర్సరీ కాంట్రాక్టు కార్మికులకు అగ్రికల్చర్ నోటిఫికేషన్ ప్రకారం కనీస వేతనాలు , బోనస్ సిఎంపిఎఫ్/ ఈపీఎఫ్ అమలు చేయాలని, క్యాంటీన్ సదుపాయం కల్పించాలని, జాతీయ ,పండుగ సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు .

నవతెలంగాణ
వరంగల్
బుధవారం | నవంబర్ 8, 2023 | www.navatelangana.com

బాధ్యులపై చర్యలు తీసుకుంటాం : పద్మశ్రీ

'నవతెలంగాణ' కథనానికి స్పందన



నవతెలంగాణ-పర్వతగిరి

న్యూట్రీషన్ కిట్‌లో సరుకులు మాయమైన బాధ్యులపై పూర్తి స్థాయిలో విచారణ జరి పించి వారిపై చర్యలు తీసుకుంటామని మెడికల్ హెల్త్ న్యూట్రీషన్ జిల్లా ప్రాజెక్ట్ అధికారి ప ద్మశ్రీ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆమె సందర్శించి న్యూట్రీషియన్ కిట్‌లో సరుకుల మాయంపై ఎంక్వయిరీ నిర్వహించారు. ఆసుపత్రిలో ఉన్న న్యూట్రీషన్ కిట్లను పరిశీ లించి, సిబ్బంది వనజ కుమారి,కల్పన,రమాదేవి,కీర్యా లపై ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం తగు హెచ్చరికలు జారీ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతంకాకుండా చూసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. పీహెచ్సీ డాక్టర్ ఉదయ్‌రాజ్, సిబ్బంది వనజ కుమారి, కల్పన, రమాదేవిలను డీఎంహెచ్‌వో ఆఫీసులో విచారణకు హాజరుకావాలని ఆదేశించారు. విచారణ అనంతరం బాధ్యులపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

కాంగ్రెస్ పక్షాన్నే మైనార్టీలు : కొండా



నవతెలంగాణ-మట్టెవాడ

బీఆర్ఎస్ అభివద్ధి చేస్తుందని నమ్మి మోసపోయిన తూర్పు నియోజకవర్గంలోని మైనారిటీలు కాంగ్రెస్‌పక్షాన నిలుస్తున్నారని మాజీ మంత్రి కొండ సురేఖ అన్నారు. ఎల్బీనగర్ వాసి యూత్ నాయకుడు చోటు అలి యాస్ అమీర్ ఆధ్వర్యంలో యువత, మైనార్టీలు మంగళవారం అబ్బాస్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు .ఈ సందర్భంగా కొండ దంపతులు పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కొండ సురేఖ మాట్లాడుతూ వరంగల్ తూర్పులో చెప్పినట్లుగా వేలకోట్లఅభివృద్ధి ఎక్కడ జరిగిందని అన్నారు. పరకాలలో 92శాతం గెలుపు తమదే అని సర్వేలు చెప్పినప్పటికీ తూర్పు నుంచే బరిలో దిగుతున్నామని ఇక్కడ ప్రజలకు సేవచేసి గత ఎన్నికల్లో చేసిన పొరపాటును దిద్దుకోవాలని అనుకుంటున్నామన్నారు. రానున్న ఎన్నికలలో మైనారిటీలను మోసంచేసిన కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దదించాలని మైనార్టీలు కాంగ్రెస్ పార్టీతోనే ఉన్నారని అన్నారు. తూర్పు నియోజకవర్గ ప్రజల పరిస్థితి అధ్వానంగా ఉందని నాలుగువేల కోట్లతో అభివద్ధి చేశామంటున్న తూర్పు ఎమ్మెల్యే ఎక్కడ అభివద్ధి చేశాడో చెప్పాలని కబ్జాలు, సెటిల్మెంట్లతో, తాను అభివద్ధి చెందాడే తప్ప తూర్పు నియోజకవర్గంలో ఏ వర్గాన్ని అభివృద్ధి చేయలేదని ఆరోపించారు. తూర్పు ఎమ్మెల్యేగా గెలిచాక అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పిస్తామని, పేద మైనారిటీల కోసం స్థలాలు పంచి 5 లక్షలతో ఇల్లులు నిర్మించి ఇస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఉరుసు దర్గా పీఠాధిపతి ఉబేద్ బాబా, ముధసిర్(అడ్వకేట్), తహర్, చాంద్, మీనాజ్ సాహెబ్, రహేమున్నిసా, ఇస్మాయిల్ జబి, అఫ్రోజ్(మామ), అక్రమ్, తైసిన్, షఫీ, బిలాల్, యాకుబ్, షోయబ్, ఫైసల్, ఖాజా, ముకేశ్,సంజీవ,బిక్షపతి, మౌలానాసాజిద్,అబ్దుల్లాబేగ్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వర్తించాలి



నవతెలంగాణ-వర్ధన్నపేట

దివ్యాంగులకు వద్ధులకు ఎన్నికలకమిషన్ కల్పించిన ప్రత్యేక సౌక ర్యాలపై అవగాహన కల్పించి బాధ్యతగా ఎన్నికల విధులను నిర్వర్తించాలని ఎన్నికల కమిషన్ జిల్లా నోడల్ అధికారులు గొట్టే శ్రీనివాస్, భాగ్యలక్ష్మి వివో ఏలకు సూచించారు. మంగళవారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని గ్రా మీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) కార్యాలయంలో గ్రామ సంఘాల సహాయకులకు, ప్రతినిధులకు, దివ్యాంగులకు,వద్ధులకు రాష్ట్ర ఎన్నికల కమి షన్ కల్పించిన ప్రత్యేక సౌకర్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి వారుముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగులకు ఎన్నికల కమిషన్ కల్పించిన ప్రత్యేక సౌకర్యాలను వినియోగించుటకు సాక్ష్యం యాప్‌లో తమ వివరాలను ఆన్లైన్ నమోదు చేసుకోవాలని తెలిపారు. కదలలేని వృద్ధులు, వికలాంగులు, అందులు, చెవిటి మొదలగు వారికి ప్రత్యేక ఓటు వినియోగంపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా నిర్భయంగా స్వేచ్ఛగా ఓటు హక్కును ఓటు హక్కు 100శాతం వినియోగించుకునే విధంగా వివోఏలు కృషి చేయాలని కోరారు. ఈ సదస్సులో ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీదేవి ఎంఈఓ రంగయ్య ఈపీఎం వేణు దివ్యాంగుల జిల్లా అధ్యక్షుడు జన్ను రాజు మండల సమైక్య అధ్యక్ష కార్యదర్శులు అరుణ పల్లవి సెర్ప్ సీసీలు గోలి కొమురయ్య టి రమేష్ స్వామి ఐసిడిఎస్ సూపర్వైజర్లు సాంఘిక సంక్షేమ అధికారిని, దివ్యాంగుల జిల్లా ప్రతినిధులు తక్కలపల్లి రవీందర్ మదర్ పాషా వివిధ గ్రామాల గ్రామ సహాయకులు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

ఎన్నికల సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు.రాష్ట్ర శాసన సభ ఎన్నికలను నేపథ్యంలో కలెక్టరేట్ ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి.ప్రావీణ్య మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. 24గంటలు పని చేసే ఫిర్యాదుల కేంద్రం, విజిల్, కంట్రోల్ రూం, 1950 ,సోషల్ మీడియాఫిర్యాదుల నమోదును పరిశీలించి మరింత సమర్థంగా నిర్వహించుటకు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కంట్రోల్ రూమ్‌లో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి ఎన్నికల సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలనీ ఆదేశించారు. సి-విజిల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు 38కేసులు నమోదు కాగా అన్ని పరిష్కారించామన్నారు. ఓటర్ వివరాలు, ఎన్నికలకు సంబంధిత వివరాల కోసం 1950 టోల్ ఫ్రీ నంబర్కు 237 కాల్‌రాగా వాటిని పరిష్కరించా మని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు ఫిర్యాదులు వచ్చినా, మీడియాలో ఫేక్ న్యూస్ ప్రసారమైన వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలని తెలిపారు.

యువత సి-విజిల్ యాప్ ను ఉపయోగించి ఎన్నికల్లో జరిగే అక్రమాలను, ఉల్లం ఘన లను తమ దష్టికి తీసుకుని రావాలని, 24గంటలు కలెక్టరేట్ కార్యాలయంలోని సమీకత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రం నుండి సి-విజిల్ యాప్ ఫిర్యాదులపై పర్యవేక్షణ చేయడం జరుగుతుందని అన్నారు. అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహిణ, ఇతర ఎన్నికల ఉల్లంఘనలపై లైవ్ ఫోటోలు, వీడియోలు సి - విజిల్ యాప్ ద్వారా పంపాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ వాసుచంద్ర, డిపిఆర్ఓ ఆయూబ్ అలీ, ఏవో శ్రీకాంత్ , డిఐఓ అప్పిరెడ్డి, ఇతర విభాగాల తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అనుకూల శక్తులను ఓడించండి : సీపీఐ(ఎం)

- వామపక్ష, ప్రజాతంత్ర శక్తులను బలపరచాలని సీహెచ్.రంగయ్య పిలుపు



నవతెలంగాణ-నర్సంపేట

బీజేపీ అనుకూల శక్తులను ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా చింతమల్ల రంగయ్య కోరారు. మంగళవారం సీపీఐ(ఎం) కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యులు అనంతగిరి రవి అధ్యక్షతన నిర్వహించిన పట్టణ కమిటీ విస్తృతస్థాయి సమావేశంలో రంగయ్య మాట్లాడారు.దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చి తొమ్మిదేండ్లు గడిచిపోయిన అట్టడుగులోని వ్యవసాయ కార్మికులు, దళితులు, పేదలు కార్మికుల జీవన ప్రమాణాలు ఏమాత్రం మెరుగు పడలేదన్నారు. నిరుద్యోగం, విద్య వైద్యం వంటి అనేక సమస్యలను పరిష్కరించకుండా ప్రపజలు నిర్మించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసీ, బ్యాంకింగ్ బీఎస్ఎన్ఎల్, విమానయానం, రైల్వేలను, బొగ్గు ఉత్పత్తి సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అప్పనంగా అప్పజెప్పిందన్నారు. ప్రయివేటీకరణ చేయడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పూనుకుందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను మొత్తంగా కారుచౌకగా ఆధాని కంపెనీకి అప్పజెప్తోందన్నారు. దేశంలోమతాన్ని కేంద్రంగా చేసుకొని మత విద్వేషాలను రగిలిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వైఫల్యాలను కప్పిపుచ్చుకొనేందుకు మత కల్లోలాను సష్టిస్తుందని విమర్శించారు. ఇటీవల మణిపూర్‌లో అమానుష సంఘటనలు ఇందుకు రుజువు చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో బీజేపీ తిరిగి అధికారంలోకి వస్తే దేశంలోని అన్ని రాష్ట్రాల్లో మతకలహాలు జరిగే ప్రమాదం లేకపోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. పోరాటాలతో వెనక్కి తీసుకొన్న రైతు వ్యతిరేక చట్టాలను తిరిగి అమలు చేసే అవకాశాలు లేకపోలేదన్నారు. నేడు దేశంలో నిరుద్యోగ సమస్యలా విల యతాండవం చేస్తుందన్నారు. దేశంలో రాష్ట్రంలో పార్లమెంటు, అసెంబ్లీలో కమ్యూనిస్టుల ప్రాభల్యం తగ్గిన తర్వాత ప్రజల హక్కులు ప్రజాతంత్రవాదనలకు సమస్త ప్రజానీకానికి సంబంధించిన అనేక సమస్యలను ప్రస్తావించే పార్టీలు లేకుం డా పోయాయని తెలిపారు. కమ్యూని స్టులు చట్టసభల్లో లేకపోవడం ప్రజలంద రికీ తీవ్ర నష్టమని ప్రజలు గుర్తించాల్సిన అవసరముందన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీని ఓడించానికి వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తులను బలపర్చడం కోసం సీపీఐ(ఎం) నిర్ణయం తీసుకుం టుందని తెలిపారు. ప్రజలు సీపీఐ(ఎం) ఆలోచనలను బలపర్చాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు కొరబోయిన కుమారస్వామి, పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, పట్టణ నాయకులు గడ్డమీది బాలకష్ణ, కందికొండ రాజు, జగన్నాథం కార్తీక్, కలకోట అనిల్, ఎండి ఫరిదా, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, ఇంద్ర, విలియం కేరి, లక్ష్మి, యాకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

60 ఏళ్లలో చేయని అభివృద్ధి పదేళ్లలో చేశాం : చల్లా



నవతెలంగాణ-నడికుడ

మండలంలోని రాయపర్తి, పులిగిల్ల గ్రామాలలోని కాంగ్రెస్, బీజేపీ పార్టీ నుండి పలువురు నాయకులు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత 60ఏళ్ల కాలంలో చేసింది ఏమిలేదని, ఆనాడు ఆపార్టీలు చేయని అభివృద్ధి, ప్రజలకు సంక్షేమ పథకాలు గడిచిన పదేళ్లకాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో చేసామని అన్నారు. పార్టీ లో చేరిన వారు అల్లం శ్రీనివాస్, రాసమల్ల కొమురయ్య, కోరేం శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

వలస పక్షులవలే రేవూరి ...

గీసుగొండ : కాలానికి అనుగుణంగా పక్షులు వలస పోయినట్టు పార్టీలు మారే రేవూరిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని రేవూరినిను ఉద్దేశించి చల్లా ధర్మారెడ్డి ఎద్దేవా చేశారు. వరంగల్ మహానగర పరిధిలోని 16 15 డివిజన్ ఎమ్మెల్యే చల్లా ప్రచారంలో భాగంగా ఆడపడుచులు కోలాటలతో చల్లా ధర్మారెడ్డికి ఆహ్వానం పలికారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా మాట్లాడుతూతెలంగాణ ద్రోహులు కాంగ్రెస్ బిజెపి పార్టీలు మన రాష్ట్రంలో గల్లంతవ్వడం ఖాయమని ఎమ్మెల్యే చల్లా అన్నారు, ముచ్చటగా మూడోసారి ఆశీర్వదించి గెలిపిస్తే రాష్ట్రంలోనే మన నియోజకవర్గాన్ని మొదటిస్థానంలో నిలుపుతారని అన్నారు. గ్రామాల్లో తిరుగుతున్న బీజేపీ కాంగ్రెస్ నాయకులను తెలంగాణ రాష్ట్రానికి ఆ పార్టీలు చేసిన మేలు ఏంటో అడగండన్నారు. 17హామీలతో ప్రతిపక్షాలకు మైండ్ బ్లాక్ అవుతుందన్నారు. 24గంటల కరెంటు ఇచ్చే తెలంగాణ ప్రభుత్వం కావాలా లేక మూడు గంటలు ఇస్తానన్న కాంగ్రెస్ ప్రభుత్వం కావాలో ప్రజలే ఆలోచించాలని కోరారు. రేవూరి తన స్వార్థ రాజకీయాల కోసం పార్టీలు మారుతున్నారని అన్నారు, మరోసారి కూడా బీఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టం కట్టడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే చల్లా ఉన్నారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లానాయకులు సుంకరి శివ, మండల పార్టీ అధ్యక్షుడు రాజకుమార్, జెడ్పిటిసి పోలీస్ ధర్మారావు, మండల నాయకులు రడం భరత్, ఏనుమాముల మార్కెట్ మాజీ చైర్మన్ చింతంస దానందం, మండల యూత్ అధ్యక్షులు శిరీసే శ్రీకాంత్, దళిత బంధు చైర్మన్ కోటప్రమోద్, మండల మహిళా నా యకులు కొండ రాధ, రేణుక, సర్పంచులు జైపాల్ రెడ్డి, మల్లారెడ్డి, చిన్ని, అంకతి నాాగేశ్వరరావు, రాజు, గోలి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
హనుమకొండ
బుధవారం | నవంబర్ 8, 2023 | www.navatelangana.com

ఓటు హక్కును వినియోగించుకోవాలి : అసిస్టెంట్ కలెక్టర్ శ్రద్ధశుక్లా

నవతెలంగాణ-హన్మకొండ

జిల్లాలో ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని హనుమకొండ అసిస్టెంట్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల పిలుపునిచ్చారు. మంగళవారం స్వీప్ ఆధ్వర్యంలో జేఎన్ఎస్ స్టేడియంలో ఓటర్ క్యాంపెన్ భాగంగా వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రద్ధ శుక్లా మాట్లాడారు. 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలనిసూచించారు. ఓటర్ నమోదు శాతం పెంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అనంతరం వాలీబాల్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ ఆఫీసర్ ఎం.హరిప్రసాద్, హనుమకొండ డీవైఎస్ ఓ గగులోతు అశోక్ కుమార్, కోచ్ లు, సిబ్బంది పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చల్లారని అసమ్మతి

- నిరుత్సాహంగా నాయిని ప్రచారం

నవతెలంగాణ-హన్మకొండ

గత పది సంవత్సరాలుగా అధికారానికి దూరంలో ఉన్న కాంగ్రెస్ ఈసారి ఎలాగైనా అధికారంలోకి రావాలని తహతహ లాడుతున్న కాంగ్రెస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో నిరుత్సాహంగా ప్రచారం నిర్వహిస్తోంది. గత రెండుసార్లు పార్టీ టికెట్ ఆశించి భంగపడ్డ నాయిని రాజేందర్ రెడ్డి ఈసారి ఎలాగైనా టికెట్ సాధించి గెలవాలని ప్రయత్నం చేసి చివరికి టికెట్ సంపాదించాడు కానీ గతంలో పాలకుర్తి నుంచి పోటీ చేసి ఇప్పుడు వరంగల్ పశ్చిమ టికెట్ ఆశిస్తున్నా మాజీ డిసిసి అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి తో ముప్పు వాటిల్లే ప్రమాదం ఏర్పడింది. ఎన్నికలకు మరో 20 రోజులు మాత్రమే సమయం ఉండడంతో దాదాపు అన్నిచోట్ల కాంగ్రెస్ అసంతప్తి నేతలను బుజ్జగిస్తుంది కానీ పశ్చిమ నియోజకవర్గంలో మాత్రం జంగా తగ్గేదేలే అని కాలు దువ్వుతున్నాడు. టికెట్ ఇప్పటికీ నాకే ఇవ్వాలని లేదంటే ఇండిపెండెంట్ గా పోటీ చేసి నాయిని రాజేందర్ రెడ్డిని ఓడిస్తానని ఆత్మీయ సమ్మేళనాల పేరుతో సమావేశాలు నిర్వహిస్తున్నాడు..

నిరాశగా నాయిని ప్రచారం...

ఎంతోకాలంగా ఎదురు చూసి కాంగ్రెస్ టికెట్ సాధించిన నాయిని రాజేందర్ రెడ్డికి టికెట్ వచ్చిన ఆనందమే లేదు. ప్రచారం మాత్రం సాదాసీదాగా చేస్తున్నాడు. ప్రచారంలో ఎక్కడ దూకుడు కనిపించడం లేదు. కాంగ్రెస్ కేడర్ కూడా స్తబ్దతగా ఉంది. కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని మార్చి విశాల్ భవన్లో పెట్టిన కనీసం పట్టుమని పదిమంది కార్యకర్తలు కూడా కనిపించడం లేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి ఇస్తుందని ఈసారి కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని బయట ప్రచారం జరుగుతున్న పశ్చిమ నియోజకవర్గంలో మాత్రం ఇలా కాంగ్రెస్ డీలా పడిపోవడంతో కార్యకర్తలు దిక్కు తోచని స్థితిలో ఉన్నారు

సాదాసీదాగా నాయిని నామినేషన్...

ఎంతో ఆర్భాటంగా తన కేడర్ తో ర్యాలీ నిర్వహించి నామినేషన్ వేయవలసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి సోమవారం ఎంతో సాదాసీదాగా ఒక ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని కార్యకర్తలు ఉత్సాహంగా ఉన్న ఇలా కాంగ్రెస్ అభ్యర్థి నిరుత్సాహంగా ప్రచారం చేస్తే ఎలా గెలుస్తామని కార్యకర్తలు గుసగుసలాడుకుంటున్నారు.

బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి

- జెడ్పీటీసీ రేణికుంట్ల సునీతప్రసాద్


నవతెలంగాణ-హసన్‌పర్తి



బీఆర్ఎస్‌తోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమని జెడ్పీటీసీ సునితప్రసాద్ అన్నారు. మండలంలోని జయగిరిలో బీఆర్ఎస్ సమన్వయ సమితి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేరమేష్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ఇంటింటికి రావాలంటే భవిష్యత్తులో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. సర్పంచ్ రాణిరాజు ఆద్వర్యంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో ఎంపీపీ కేతపాక సునిత రాజు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బండి రజనీకుమార్, ఎంపీటీసీ విజయచంద్రకుమార్, పీఏసీఎస్ చైర్మెన్ జక్కు రమేష్‌గౌడ్, డైరెక్టర్ మ్యాక భగవాన్‌రెడ్డి, సర్పంచ్‌లఫోరం అధ్యక్షుడు పెసరు శ్రీనివాస్‌రెడ్డి, పెద్ది తిరుపతమ్మమల్లారెడ్డి, మాజీ జెడ్పీటీసీ కొత్తకొండ సుభాష్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాల ఎన్‌సీసీ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-సుబేదారి



హైదరాబాద్‌లో నవంబర్ 5వ తేదీ వరకు నిర్వహించిన ఎన్‌సీసీ ఇంటర్ గ్రూప్ కాంపిటీషన్ పోటీలలో సంస్కృతిక విభాగంలో వరంగల్ గ్రూప్ విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్షిప్ గెలుచుకున్నారని కేయూ వీసీ ఆచార్య టి రమేష్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఉపకులపతి విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు, ఎన్సిసి అధికారి డాక్టర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకోవాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తాపట్నాయక్



నవతెలంగాణ-సుబేదారి

స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లాకలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. మంగళవారం స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఐడీఓసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటుహక్కు నమోదుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వంద శాతం ఓటింగ్ లక్ష్యంగా ఓటింగ్ జరగాలని, 'ఓట్ ఫర్ స్యూర్' (నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను) అన్న నినాదంతో స్వీప్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఓటరు జాబితాలోఓటు ఉందా లేదా ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ ద్వారా తెలుసుకోవాలని, ఓటు ఏ పోలింగ్ కేంద్రం, ఏ ప్రాంతంలోవుందో తెలుసుకోవచ్చన్నారు. మిషన్ 29లో భాగంగా బస్టాండు, రైల్వే స్టేషన్లతో పాటు జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లోనూ ఆట-పాట, సంస్కృతి కార్యక్రమాలతో, బుర్ర కథలతో, ఫ్లాష్‌మాబ్, 2కేరన్, ఎలక్షన్ కమిషన్ సింబల్స్‌తో కూడుకున్న రంగోలిలతో ఇలా ఎన్నో విధాలుగా ఓట్ హక్కుపై అవగాహన కల్పించాలి అని అన్నారు. ముఖ్యంగా గేటెడ్ కమ్యూనిటీ, అపార్ట్మెంట్లలో నివసించే వారికీ ఓటు హక్కుపై అవగాహన కల్పించాలన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా మిమ్స్, కంటెంట్ వీడియో ద్వారా విస్తతంగా ప్రచారం చేయాలన్నారు. ఓటు ప్రజల చేతిలో వజ్రాయుధంలాంటిదని దానిని సద్వినియోగం చేసుకొని ప్రజలకు సేవ చేసే నాయకుడిని ఎన్నుకునే విధంగా ప్రజలకు వివరించాలని విద్యార్థు లను కోరారు. వచ్చే దీపావళి పండుగ రోజు సంద్భంగా దీపాలతో ఓటుహక్కు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలని కోరారు. తాము చేసిన కార్యకలాపాలు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్‌చేస్తూ మాసోషల్ మీడియా ఐడిలను వివరిస్తూ ట్యాగ్ చేయాలని కోరారు. ఎన్నికల ఓట్ కు సంబంధించిన ఏదైనా వివరాలకు ఓటర్స్ హెల్ప్ యాప్‌ని వినియోగించాలని, టోల్‌ఫ్రీ 1950కాల్‌చేసి తెలుసుకోవచ్చు అన్నారు. సి-విజిల్ యాప్ ను తమ ఫోన్లలలో ప్లే-స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకొని తమ చుట్టుపక్కల జరుగుతున్న ఎన్నికల కోడ్ ఉల్లంఘనలను అప్లోడ్ చేయాలని, సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. హనుమకొండ జిల్లా ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో ఇండస్ట్రియల్ జీఎం హరిప్రసాద్, ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్, ఎన్ఎస్ఎస్ పిఓలు శ్రీదేవి, శ్రీనివాస్, మాస్టర్జి కళాశాల పి.ఓ సూర్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

చెక్ పోస్టుల ఆకస్మిక తనిఖీ

నడికుడ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్ మహేందర్‌జీ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలనిబంధనల ప్రకారం ప్రతీ వాహనం తనిఖీ చేయాలని ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించిన ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు.

దాస్యంను అధిక మెజారిటీతో గెలిపించాలి : ఎమ్మెల్సీ సారయ్య

నవతెలంగాణ-హన్మకొండ



వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దాస్యం వినయ భాస్కర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే తప్పకుండా మంత్రి అవుతాడని ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య అన్నారు. మంగళవారం హనుమకొండ లోని న్యూశాయంపేట సమీపంలో రజక భవనంలో రజక సంఘం మరియు సెలూన్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనమండలి సభ్యుడు బస్వరాజు సారయ్య హాజరై మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల నాయకుడు ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. కమ్యూనిటీ భవన నిర్మాణానికి వినయ్‌భాస్కర్ ఎంతగానో సేవ చేశాడని, అదేవిధంగా సెలూన్ అసోసియేషన్ కూడా 600 గజాలు ఇప్పించిన ఘనత వినయ్ భాస్కర్ కు దక్కుతుందన్నారు. మీరు గెలిపిస్తే ఎన్నికల తర్వాత మంత్రి అవుతాడని, మీకు మరిన్ని సేవలు చేస్తాడని ఈ సందర్భంగా తెలిపారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో అత్యంత ఆత్మీయంగా పలకరించే వ్యక్తి వినయ్ భాస్కర్ అని, పశ్చిమ నియోజకవర్గ ప్రజలందరికీ మంచి భవిష్యత్తు ఉందన్నారు.

కెసిఆర్ అన్ని కుల సంఘాలకు ఎంతగానో ప్రాధాన్యత ఇచ్చారని,అదేవిధంగా మన కుల సంఘానికి కూడా రూ.6 కోట్లు నిధులు ఇచ్చిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానిది, బీఆర్ఎస్ పార్టీదన్నారు.అలాంటి ప్రభుత్వానికి మనం ఓటువేసి, భారీ మెజారిటీతో గెలిపిం చాలని కోరారు.విస్తృతంగా ప్రచారం చేసి వినయ్ భాస్కర్ కు ఎక్కువ ఓట్లు పడేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతిలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషకరమన్నారు. హనుమకొండలో వినయ్ భాస్కర్ చేసినన్ని సేవలు ఎవరు చేయలేదని, ఎక్కువ నిధులు తీసుకొచ్చి ఎంతగానో అభివద్ధి చేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇంతమంది వచ్చి ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ కు మద్దతు తెలపడం ఆనందంగా ఉందని,అందరి ఆశీర్వాదం, సహకారంతో భారీమెజారిటీతో గెలిపించాలని అన్నారు. నిరంతరం పేదల కోసం పనిచేసే వ్యక్తి వినయ్ భాస్కర్ అని,ఆపద వచ్చినప్పుడు ఆదుకునే వాడని, బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి అని అన్నారు. మాజీ కార్పొరేటర్ దాస్యం విజయ్ భాస్కర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరితో సన్నిహిత సంబంధం ఉందని, ప్రతి ఇంటిలోని వ్యక్తులు మాకు తెలుసని అన్నారు. గౌరవప్రదమైనటువంటి వృత్తి చేస్తున్నటువంటి రజకులకు, నాయి బ్రాహ్మణులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలి పారు. కారు గుర్తుకు ఓటు వేసి వినయ్ భాస్కర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. గడప కోటేష్ కుమార్ రూపొందించిన కరపత్రాలను బస్వరాజు సారయ్య ఆవిష్కరించారు. ప్రతి ఒక్కరు ఒక్కొక్క ఇంటికి ఈ కరపత్రాల ద్వారా వెళ్లి, కెసిఆర్ రాష్ట్ర ప్రభుత్వం రజకుల అభ్యున్నతి కోసం ఏం చేసిందో తెలపాలన్నారు. ఈ

కార్యక్రమానికి డాక్టర్ మధు చందర్ సభాధ్యక్షత వహించగా, కార్పొరేటర్లు చీకటి శారద ఆనంద్, నెక్కొండ కవితా కిషన్, మాజీ కార్పొరేటర్లు శివశంకర్, జోరిక రమేష్, నాయకులు సురేష్,గూడెల్లి రామచంద్రం, సమ్మయ్య, అంకయ్య, రాజు, సూర్య ప్రకాష్, రామస్వామి, సాంబయ్య, రమేష్, కష్ణ, వేణు,నరేందర్, దుబ్బాకుల సారయ్యతోపాటు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చల్లాకు ఎమ్మెల్యేగా పట్టంకట్టాలి

- ప్రచారంలో ధర్మారెడ్డి సతీమణి జ్యోతి

నవతెలంగాణ-పరకాల

పదేండ్ల ప్రస్థానంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ఆదరించి పట్టం కట్టాలని, మా బలం బలగం నియోజకవర్గ ప్రజలేనని పరకాల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి అన్నారు. మంగళవారం పరకాల మండలం లక్ష్మీపురం గ్రామంలో గడప గడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా పూలవర్షం కురిపించారు. మహిళలు మంగళహారతులతో అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చల్లా జ్యోతి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఎమ్మెల్యే అభివద్ధి చేశారాన్నారు. మహిళల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. రాష్ట్రంలో అనేక పథకాలతో అన్ని వర్గాలకు ఆర్థిక తోడ్పాటుకు చేయూతనిస్తున్నారని తెలిపారు. అభివద్ధి, సంక్షేమం మరింత ముందుకు వెళ్లాలంటే రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేసి మన అభ్యర్థి మీ అభిమాన నాయకుడు చల్లా ధర్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని పులుపునిచ్చారు. గ్రామ మహిళలు మూకుమ్మడిగా కారు గుర్టుకు ఓటు వేసి మరింత గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు.

ఈ ప్రచార కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
5
బుధవారం | నవంబర్ 8, 2023 | www.navatelangana.com

కష్టపడినా... గుర్తింపు లేకనే కాంగ్రెస్‌కు రాజీనామా

- డాక్టర్ బొల్లపల్లి క్రిష్ణ



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ఎమ్మెల్యే టిక్కెట్టు ఆశించి, భంగపడిన రాష్ట్ర నాయకులు టిపీసీసీ వైద్యవిభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొల్లపల్లి క్రిష్ణ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. నియోజక వర్గ కేంద్రంలో మంగళవారం ఏ ర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైద్య విధులను పక్కనబెట్టి గ్రామాలన్ని తిరిగి పార్టీ పటిష్టతకు, ప్రజల పక్షాన నిలిచి అధికార పక్షాన్ని నిలదీసి స్వంత ఖర్చులతో శ్రమిస్తే, పార్టీలో గుర్తింపు లేదని వాపోయారు. కాంగ్రెసులో సఖ్యత లేదని ఆరోపించారు. భవిష్యత్తు కార్యాచరణపై సమ యం ఆసన్నమైందని, కాంగ్రెస్‌తో భవిష్యత్తు లేదని అర్థమైపోయిందని తేలిందన్నారు. ప్రజల పక్షాన నిలబడి అభివృద్ధి ఎజెండాగా, నియోజక వర్గ ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటానని ఉద్వేగపూరితంగా అన్నారు. పార్టీలు ముఖ్యం కాదని, పనిచేసే వ్యక్తులు కావాలని గుర్తించాలని పేర్కొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ యూత్ అధ్యక్షుడు మహేష్



నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి మండల బీజేపి యూత్ అధ్యక్షుడు రాఘవాపురం గ్రామానికి చెందిన పూజారి మహేష్ ఎంపిపి నల్లా నాగిరెడ్డి ఆధ్వర్యంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స మక్షంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరగా అదేవిధంగా చెన్నూరు, తొర్రూరు గ్రామాలకు చెందిన కొంతమంది పార్టీలకార్యకర్తలు బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సం దర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని వారు ఈ నెల రోజులు కష్టపడి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల అధ్యక్షులు పాలకుర్తి గ్రామ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, యూత్ నాయకులు కమ్మగాని వెంక టేష్ గౌడ్‌లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత ప్రచారం...

పాలకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా మంత్రి ఎర్రబెల్లి దయా కర్ రావును గెలిపించాలని మంగళవారం పాలకుర్తి మండల కేంద్రంలోని 53వ బూత్‌లో జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్ రావు, 54వ బూత్‌లో గ్రామ సర్పంచ్ వీర మనేని యాకాంతరావులు వేరువేరుగా కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి దయాకర్‌రావు పాల కుర్తి గ్రామాన్ని టూరిజం హబ్‌గా మార్చేందుకు కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేశారని భారీ మెజారిటీతో దయాకర్ రావును గెలిపించాలని గ్రామ ప్ర జలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కడుదుల కర్ణాకర్ రెడ్డి, కమ్మగాని రమేష్, చిదురాల మార్కండేయ, కటబత్తిని రమేష్,సలేంద్ర సోమన్న యాదవ్, పస్నీరు సారంగపాని, కమ్మగానిసుధాకర్ గౌడ్, ఏనుగుతల అశోక్, ఎండి. యా కుబ్, బొమ్మశెట్టి కుమార్, శేరు వెంకన్న,ఎండి. రాజ్ మహ్మద్, వంగ అశోక్, చిలు వేరు సోమయ్య, ఎండి.తాహిర్, గాదె నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించడం ఖాయం....

నవతెలంగాణ-లింగాలఘనపురం

బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించి సిఎం కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖా యమని జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ ధీమా వ్యక్తంచేశారు. మంగళవారం మండలంలోని లింగాలఘనపురం క్లస్టర్ పరిధిలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్సీ కడియం శ్రీ హరి ఆదేశానుసారం బిఆర్ఎస్ పార్టీ, మండల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని లింగాల ఘనపురం క్లస్టర్‌లో చిక్కులోనిగూడెం, నాగారం, బండ్ల గూడెం, గుమ్మడవెల్లి గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో గడపగడపకు చేర వేసే ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమాల్లో సర్పంచ్‌లు గణపతి, వి జయకుమారస్వామి,శ్రీపాల్ రెడ్డి, ఎంపిటిసిలు సిద్దులు, కిరణ్ కుమార్, కృష్ణ వేణి శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నాగేందర్, ఆంజనేయులు, శ్రీవారి, విష్ణు, విజయ ,యాదగిరి, మదార్, గంగధర్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కొమ్మూరి ప్రచారంలో కుటుంబ సభ్యులు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, జనగామ నియోజకవర్గ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గెలుపు కోసం ఆయన కుటుంబ సభ్యులంతా ప్రచారంలో తలమునకలై ఉ న్నారు. కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి భార్య అరుణ, కుమారుడు ప్రశాంత్‌రెడ్డి, కోడలు ది వ్యలతో పాటు మరో కుమారుడు చేర్యాల ప్రాంతంలో ప్రచారం చేస్తున్నారు. కో డలు దివ్య మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర, జనగామ మండ లాధ్యక్షురాలు కాముని జయ, కౌన్సిలర్ వంగాల కళ్యాణి, సుజాత తదితరులతో కూడిన మహిళా బృందం నిత్యం పట్టణంలో పలు వార్డుల్లో ప్రచారాన్ని కొనసాగి స్తున్నారు. కుమారుడు ప్రశాంత్ రెడ్డి జిల్లా కేంద్రంలో కార్యకర్తలు, నాయకులకు అందుబాటులో ఉంటూ తండ్రికి చేదోడు వాదోడుగా వ్యవహరిస్తున్నారు.

మహిళా నేతల పూజలు...

కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లానేతలు మంగళవారం స్థానిక పోచమ్మ గుడి లో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ ప్రత్యేకంగా పూజలు చేశారు. ప్రతాప్‌రెడ్డి కోడలు దివ్య ఆధ్వ ర్యంలో చేసిన ఈపూజల్లో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర, కౌన్సిలర్ వంగాల కళ్యాణి, సిద్దెంకి సర్పంచ్ సుంకరి నిర్మల, కాముని జయ, ఏల జనార్ధన్, కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనం తరం పట్టణంలోని 18వ, 19వ వార్డుల్లో ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ అభ్యర్థి ప్రతాప్‌రెడ్డి గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భువన గిరి మహిళా కాంగ్రెస్ అబ్జర్వర్ శాంతా ఫిలిం, కర్లపాటి మధుకర్, పలువురు మ హిళా నేతలు, కార్యకర్తలు మద్యం, డబ్బులతో కాదు...



పోరాటాల రుచి ఏంటో చూపిస్తాం

- ప్రజా ఉద్యమాలే అండగా ఎన్నికల్లో ముందుకు సాగుతాం
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి. అబ్బాస్



నవతెలంగాణ-జనగామ

మద్యం,డబ్బుతో ముందుకు సాగుతున్న బూర్జువ పార్టీలకు కమ్యూనిస్టుల ప్ర జా పోరాటాల రుచేంటో చూపిస్తామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం డి. అబ్బాస్ అన్నారు. మంగళవారం సీపీఎం జనగామ జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ జనగామ నియోజకవర్గం సమావేశం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మ ల్లారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి. అబ్బాస్ ముఖ్య అతిథిగా పాల్గొనిమాట్లాడారు. జనగామ ప్రాంతం అమరుల నెత్తుటితో తడిసిన, కమ్యూనిస్టుల త్యాగాలతో నిండిన పుడమి అన్నారు. ఈ గడ్డపై క మ్యూనిస్టులు లేరని, కమ్యూనిస్టులకు ఓట్లు పడవని, డబ్బు, స్వార్ధ రాజకీయాలతో మాట్లాడిన వారి నోర్లు మూసుకుపోయేలా మన సత్తా ఏంటో.. మన పోరాట ప్రతి మ ఏంటో చూపించాల్సిన రోజు ఆసన్నమైందన్నారు. పొత్తు ధర్మం పాటించని వారికి మనమేంటో.. మన విలువ ఏంటో...తెలిసి రావాలంటే మనం అందరం రణ రంగా నికి సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికలలో ఎర్ర జెండా రెపరెపలతో సుత్తి కొడవలి నక్షత్రం మెరిసిపోతుందని తెలిపారు. మద్యం, డబ్బులతో కాదు... పోరాటాల రుచి ఏంటో చూపిస్తామన్నారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే మోకు కనకారెడ్డి జనగామ నియోజకవర్గం నుంచి నామినేషన్ వేస్తు న్న సందర్భంగా పార్టీలకు అతీతంగా మనలను నమ్మించి మోసం చేసిన పార్టీలకు గుణపాఠంగా పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం చేయాలన్నారు. మోకు కనకారెడ్డిని జ నగామ నియోజకవర్గం ప్రజలు అధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జనగామ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకారె డ్డి, ఆ పార్టీ నాయకులు దాసరి కళావతి, సాంబరాజు యాదగిరి, ఇర్రి అహల్య, రాప ర్తి రాజు, రాపర్తి సోమన్న, సింగారపు రమేష్, బూడిది గోపి, రాళ్లబండి శశిధర్, కొం గరి, వెంకటల్ మావో, సిఎచ్. సత్తిరెడ్డి, బి.కృష్ణారెడ్డి, శారద, సిఎచ్. రవికుమార్, జన గామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, సుంచు విజేందర్, భూక్యా చందు నాయక్, బోడ నరేందర్, పోత్కునూరి ఉపేందర్, బిట్ల గణేష్, పి.నాగరాజు, ఎండి.అజారోద్దీన్, సిఎచ్. సోమన్న, మునిగేల రమేష్, కొండపాక యాదయ్య, ఎన్నకుస కుమార్, బెల్లం కొండ వెంకటేష్, గంగాపురం మహేందర్, మాచర్ల సారయ్య, సాదం రమేష్, ధర్మ భిక్షం, దడిగె సందీప్ తదితరులు పాల్గొన్నారు.

24 గంటల కరెంటు కావాలంటే కారు గుర్తును గెలిపించాలి

- పదిహేను రోజులలోపే మిగిలిన రుణమాఫీ
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ వ్యవసాయానికి 24 గంటల కరెంటిచ్చి దుబారా చేస్తూ, రైతులను సోమరిపోతులుగా చేస్తున్నారని రేవంత్ రెడ్డి అంటున్నాడని, 24 గంటలు అవసరం లేదని, వ్యవసాయానికి మూడు గంటల కరెంటు సరిపోతుందని అంటున్నారని కాంగ్రెస్ పార్టీ చెప్పినట్టుగా మూడు గంటల కరెంటు రైతులకు సరిపో తదా, తప్పుదారి కాంగ్రెస్ చేతి గుర్తుకు ఓటేస్తే ఆగమైపోతామని కరెంటు కావాలంటే కారు గుర్తుకే ఓటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండలంలోని థానేదార్‌పల్లి, విశ్వనాథపూర్, నమిలిగొండ, గ్రామాల్లో గ్రామశాఖ అధ్యక్షులు కంసాని రాజిరెడ్డి, కోల హరికృష్ణ, కంజర్ల యాదగిరి, ఇనుగాల సంపత్‌రెడ్డి, అధ్యక్షతన ముఖ్యకార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ తెలంగాణ రాకముందు, వచ్చిన తర్వా త అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు సాగుతుందన్నారు. ప్రమాద బీమాతో రైతుకు తక్షణమే రూ. 5లక్షల అందిస్తున్న ఘనత, పండించిన పంటను గింజ లేకుండా కొ నుగోలు చేస్తూ, ఎరువులు, విత్తనాలు సకాలంలో అందిస్తున్నామని, పంట రుణాలు మాఫీ చేశామని, మిగిలిన రుణమాఫీ పదిహేను రోజుల్లో మాఫీ అవుతాయని ఎవ్వ రూ ఆందోళన చెందవద్దన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీచైర్మన్, జిల్లా అధ్యక్షులు పా గాల సంపత్‌రెడ్డి, క్లస్టర్ ఇంచార్జీలు బెలిదే వెంకన్న, ఎంపీపీ రేఖాగట్టయ్య, సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, ఆకుల కుమార్, సర్పంచులు పోగుల సారంగపాణి, సు రేష్ కుమార్, అనుమాండ్ల మల్లేష్, ఉప్పల స్వామి, చంద్రయ్య, కోతి రేణుక రాము లు, మండలాధ్యక్షుడు మాచర్ల గణేష్, ఎంపిటిసి రజాక్, గన్ను నర్సింహులు, ఏఎం సి వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి, మోటం ప్రభాకర్, పద్మారెడ్డి, సురేష్, ఎంకే, రఘు రాములు, ఉప సర్పంచ్ చందు, నర్సయ్య, బూర్ల రాజు, పొన్న రాజేష్ పాల్గొన్నారు.

పాలకుర్తిలో కాంగ్రెస్ గెలుపు ఖాయం

- యశస్విని ఝాన్సీ రెడ్డి



నవతెలంగాణ-కొడకండ్ల

పాలకుర్తి నియోజక వ ర్గంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజ లు బ్రహ్మరథం పడుతున్నార ని పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు తథ్య మని పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి అన్నారు. మంగళ వారం మండల కేంద్రానికి చెందిన వడ్డెర ఎరుకల మాల సామాజిక వర్గానికి చెందిన 60 కుటుంబాలు టిఆర్ఎస్ పార్టీ నుండి పాలకుర్తి నియోజకవర్గం అభ్యర్థి యశస్విని ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సోమ నరసయ్య, మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్, యూత్ అధ్యక్షులు రాజేష్ నాయక్, పట్టణ అధ్యక్షుడు రవీందర్, ఎస్సీ, ఎస్టీ సెల్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విజయభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలి

ఈనెల 9న పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి యశస్వి ని ఝాన్సీ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వస్తున్నందున ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కొడకండ్ల మండల పార్టీ అధ్యక్షుడు ధారావత్ సురేష్ నాయక్ అన్నా రు. అనంతరం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో రేవంత్ రెడ్డి విజ యభేరి బహిరంగ సభ ఉంటుందని గ్రామాలలో పార్టీ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సూచించారు.

బీఆర్ఎస్‌కు కోవర్టుగా మారిన తిరుపతిరెడ్డి

మాజీ ఎంపీపీ గద్దం యాకయ్య



నవతెలంగాణ-పాలకుర్తి

బీఆర్ఎస్ పార్టీతోపాటు మంత్రి ఎర్రబెల్లి దయా కర్ రావుకు కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకున్న ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి కోవర్టుగామారి నమ్ముకున్న కాంగ్రెస్ పా ర్టీ కార్యకర్తలను మోసం చేశాడని మాజీ ఎంపీపీ గద్దం యాకసోమయ్య విమర్శించారు. మంగళవా రం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎంబి సలీం, తొర్రూర్ సొసైటీ మాజీ చైర్మన్లు గోనే దామోదర్ రెడ్డి, కూస భాస్కర్ రెడ్డి, ఉద్యమకారుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఘనగాని రాజేందర్ గౌడ్‌లు మా ట్లాడుతూ ప్రజాస్వామ్యం గల కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే అభ్యర్థి కోసం దరఖాస్తులు చేసుకోవడం స హజమన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్న ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి నమ్ముకున్న కార్యకర్తల ను మోసం చేసేందుకు కుట్ర చేశాడని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ టికెట్టు ఎవరికి వచ్చిన కలిసి పనిచేద్దామన్న తిరుపతిరెడ్డి టికెట్టు రాకపోవడంతో బీఆర్ఎస్‌కు చెంచాగా మారాడని విమర్శించారు. తిరుపతి రెడ్డి నిర్ణయాలను విభేదించామని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హను మాండ్ల ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. తిరుపతి రెడ్డి మోసపూరిత మాటలను నమ్మే స్థితిలో పాలకుర్తి కార్యకర్తలు ఎవరు లేరని తెలిపారు. తిరుపతిరెడ్డి నిజస్వరూపాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ కా ర్యకర్తలు యశస్విని రెడ్డి గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమార స్వామి గౌడ్, మండల కార్యదర్శి బైరు భార్గవ్, జిల్లా నాయకులు అనుముల మల్లారెడ్డి, సీనియర్ నా యకులు బొమ్మగాని భాస్కర్ గౌడ్, సలేంద్ర వెంకటయ్య, పస్నీరు వెంకన్న, గుగులోతు రాంసింగ్ నా యక్, కమ్మగాని నాగన్న గౌడ్, అడ్డూరి రవీందర్ రావు, జలగం కుమార్, కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, మంగ శ్రీశైలం,గుండ్ల వెంకన్న, బొబ్బల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మీకు భద్రతగా మేమున్నాం.. నిర్భయంగా ఓటేయండి : ఎస్పీ



నవతెలంగాణ-కొత్తగూడ

మావోయిస్టులకు, నక్సలైట్లకు, ఎవరు భయపడద్దని మీకు భద్రతగా మేము ఉన్నామని నిర్భయంగా ఓటేయాల ని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ అన్నారు. మావోయిస్టు ప్రభావిత మండలాలైన కొత్తగూడ, గంగారం పోలీస్ స్టేషన్లను మంగళవారం జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జిపాటిల్ సందర్శించి తనిఖీ చే శారు. అనంతరం స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. అంతేకాకుండా వేలుబెల్లి, గంగారం పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 30న జరగనున్న శాసనసభ ఎన్నికల్లో ఓటు హక్కును ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా, నిర్భయంగా స్వేచ్ఛగా వినియోగించుకొని 100 శాతం పోలింగ్ జరిగేలా సహకరించాలని కోరారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుది ట్టమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అపరిచిత వ్యక్తుల మాయమాటలు నమ్మొద్దని, అపరిచిత వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీస్ స్టేషన్‌లో తెలియ జేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ టి.సత్యనారాయణ, సీఐ కే.ఫణిదర్, కొత్తగూడ ఎస్సై నగేష్, గంగారం ఎస్సై దిలీప్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రబెల్లిని గెలుపు కోసం కృషి చేయాలి

- ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషాదయాకర్ రావు



నవతెలంగాణ-పెద్దవంగర

పాలకుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో ధీటుగా అభివృ ద్ధి చేశామని, వచ్చే ఎన్నికల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రా వును ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉ షాదయాకర్ రావు అన్నారు.మంగళవారం ఆమె మండల కేంద్రంలో నిర్వహిం చిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెను కదాసుల రామచంద్రయ్య శర్మ, జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్‌తో కలిసి గడపగడపకు తిరుగుతూ ఎర్రబెల్లి దయాకర్ రావు ఓటు వేయాలని అభ్యర్థిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధికి పాటుపడుతున్న ఎర్ర బెల్లిని ప్రజలు మరోసారి నిండు మనస్సుతో దీవించాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలకు ప్రజలే తగిన గుణపాఠం చెప్పాలన్నారు. మండ లంలోని చిట్యాల గ్రామంలో ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య, సర్పంచ్ రా వుల శ్రీనివాస్ రెడ్డి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోసం ఎన్నికల ప్ర చారం చేపట్టారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు నిమ్మల శ్రీ నివాస్, మహేష్, సాయి, కొల్లూరు రమేష్, ఉపసర్పంచ్ ఈదురు లచ్చమ్మ, మాజీ సర్పంచ్ గట్ల లక్ష్మీనారాయణ,మాజీ ఎంపీటీసీ రహీం,ఉపాధ్యక్షుడు మొ గులగాని హరీష్, ప్రధాన కార్యదర్శి వల్లపు పరమేష్, దేశెట్టి మహేష్, పోతు గంటి శ్రీశైలం, గట్ల సాయి, కొయ్యేడి యాకయ్య, ఈదురు లచ్చమ్మ, ఈదురు వెంకన్న, ఈదురు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని బీఆర్ఎస్ పార్టీకి చెం దిన ఎంపీటీసీ, నాయకులు మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. మండలంలోని జగ్గు తండా గ్రామ పంచాయతీ ఎంపీటీసీ తమ్మి శెట్టి కుమారి, మండల నాయకులు తమ్మి శెట్టి వెంకటపతి, రామచంద్రాపురం ఉపసర్పంచ్ తొట్టి కృష్ణ, మాజీ ఎంపీటీసీ మంగీలాల్, యూత్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు.పార్టీలో చేరినవారికి మా జీ ఎమ్మెల్యే కోరం కనకయ్య పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని వెలికట్ట దొడ్డ వినయ్ బాబు ఆధ్వర్యంలో బీఆర్ ఎస్ పార్టీకి చెందిన ముఖ్యమైన నాయకులు పాలకుర్తి నియోజకవ ర్గం నాయకురాలు అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఝా న్సీ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తిలో ఎర్రబెల్లి దయాకర్ రావును ఓడించడానికి ప్రతి ఒక్క కార్యకర్త కాంగ్రెస్ సైనికుల పనిచేయాలని కోరారు. కాంగ్రెస్‌లో చేరి న వారిలో వెలికట్ట గ్రామ ఉపసర్పంచ్ దీకొండ యాకన్న, కుల సంఘాల జేఏ సీ కన్వీనర్ వెంకన్న గౌడ్, ఎస్ఎంసి చైర్మన్ మడిపెద్ది సారయ్య, బిఆర్ఎస్వి కే యూ గొల్లపల్లి మహేష్, అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, యాకూబ్ 160 మంది నా యకులు చేరారు. ఈ కార్యక్రమంలో సునీత రాజేందర్,బందు వెంకన్న, సంజీ వ, జంపయ్య మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రనాయక్‌కు ఘన స్వాగతం

నవతెలంగాణ-మరిపెడ

కాంగ్రెస్ డోర్నకల్ నియోజకవర్గ అభ్యర్థిగా డాక్టర్ జాటోతు రామచంద్ర నాయక్‌ను ప్రకటించిన తర్వాత కురవి వీరభద్ర స్వామి దర్శనానికి వెళుతున్న సందర్భంలో మొదటిసారిగా మరిపెడకు వచ్చిన ఆయనకు కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక గాంధీ బొమ్మ దగ్గర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో రామచంద్రనాయక్ కాన్వాయ్‌కి ఘనస్వాగతం పలికారు. ఆయన కు టికెట్ రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు గుగులోత్ రవి నాయక్, ఐలుమల్లు, లింగారెడ్డి, బోర గంగయ్య, కారంపూడి వెంకటేశ్వర్లు, మల్లికార్జున్ పాల్గొన్నారు.



మండలాన్ని దత్తత తీసుకుంటా... ప్రత్యేక నిధులు మంజూరు చేస్తా

- గారెడోల్ల పార్టీల మాటలు నమ్మి మోసపోకండి
- మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-గూడూరు

ఎన్నికల్లో మహబూబాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోతు శంకర్ నాయక్‌కు మండ లం నుండి 5 వేల మెజార్టీ వచ్చేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని మండల అభివృద్ధి కి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని, గారెడోల్ల పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. మంగళవారం గూడూరు మండల కేంద్రంలో ఓ ఫంక్షన్ హాల్లో బూతు లెవల్ విస్తృత స్థాయి సమావేశం మండల బీఆర్ఎస్ పార్టీ అ ధ్యక్షులు వేం వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. మొదట ఇటీవల మృతి చెందిన పోనుగోడు గ్రామ సర్పంచ్ నల్లమస వెంకన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు.ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సత్యవతి రాథోడ్ మాట్లాడు తూ ఎన్నికల్లో తప్పనిసరిగా మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను, ఎమ్మెల్యేగా శం కర్ నాయక్‌ను గెలిపించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధిని జీర్ణించుకో లేక కాంగ్రెస్, బిజెపిలు ఆరోపణలు చేస్తున్నాయని ప్రజలు తగిన బుద్ధి చెప్పవలసిన సమయం ఆసన్నమైందని, ప్రతి ఓటర్ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్‌ను అత్యంత మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం పలు పార్టీలకు రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరిన వారిని పార్టీలోకి ఆహ్వానించారు

ప్రజలకు పాలేరుగా సేవ చేస్తా : ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్ నాయక్

ప్రజలకు పాలేరుగా సేవలుచేస్తా కారు గుర్తుకు ఓటు వేసి బారి మెజార్టీతో గెలి



పించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ అన్నారు. ప్ర తి గ్రామీణ స్థాయి కార్యకర్త, ప్రతి నాయకులు తప్పనిసరిగా నా గెలుపు కోసం కలిసి కట్టుగా కృషి చేయాలని మీ రుణం తీర్చుకుంటానన్నారు. మండలంలో నాయకత్వం బలంగా ఉందని ఈ 20 రోజులు తప్పక శ్రమించాలన్నారు.అందరూ ఐక్యతతో 30న జరగనున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వేడు కున్నారు. ఈ సమావేశంలో జిల్లా భరసా పార్టీ ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి, జడ్పీ చైర్మన్ బిందు, రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, జెడ్పికో ఆప్షన్ నెంబర్ ఎండి కాసిం, వైస్ చైర్మన్ ఆరే వీరన్న, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు ముక్క లక్ష్మణరావు, మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ముఖ్య నాయకులు బీరవెల్లి వేణుగోపాల్ రెడ్డి, లెక్కల యష్పాల్ రెడ్డి, వాంకుడోత్ కటార్ సింగ్, ఎంపీటీసీ బోడ కిషన్,సోము నాయక్, రేగ వెంకటేశ్వర్లు, శివ, వెంకన్న, ఐలబోయిన సమ్మక్క, నవీన్, విజయ్ పూల్ సింగ్, మంగీలాల్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయం

- కాంగ్రెస్ అభ్యర్థిని యశస్విని రెడ్డి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

పాలకుర్తి గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని కాంగ్రెస్ అభ్యర్థి అనుమాండ్ల ఝాన్సీ యశస్వి ని రెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని కొమ్మనపల్లి తండా, చింతలపల్లి జీకే తండా అమ్మపురం గుర్తూరు సో మారం గ్రామాలలో గడపగడపకు కాంగ్రెస్ పల్లె పల్లెకు-జన్మమ్మ కార్యక్రమంలో యశస్విని రెడ్డి పాల్గొని మాట్లాడా రు. ఈ సందర్భంగా గ్రామాలలో బతుకమ్మలు బోనాలతో ఘన స్వాగతం పలికి గ్రామంలో మహిళలు భారీ ర్యాలీ ని ర్వహించి సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యశస్విని మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో దయాకర్ రా వును తరిమికొట్టేందుకు ప్రజలందరూ నడుంబిగించాల ని పేదలకు భూములు ఇవ్వాలన్న ఇల్లు కట్టించాలన్న మన పొలాలకు నీళ్లు రావాలన్న మన బిడ్డలకు ఉద్యోగం రావా లన్న పరిశ్రమలు ఏర్పాటు కావాలన్నా కాంగ్రెస్ పార్టీకి ఓ టు వేయాలని కోరారు. గత తొమ్మిది సంవత్సరాల నుండి టిఆర్ఎస్ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారు తెలంగాణ రా



ష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని 9 సంవత్సరాలు చేయని అభివృద్ధి ఐదు సంవత్సరాల్లో చేసి చూపిస్తానని అన్నారు. నేను తర్వాత నాకు వచ్చే జీతాన్ని కూడా పాలకుర్తి నియోజకవర్గం ఉపయోగిస్తా అని నేను రాజకీయాలకు దాచుకొని దోచుకోవడానికి రాలేదని వి లాసవంతమైన జీవితాన్ని వదిలి పేద ప్రజల కోసం అభి వృద్ధి చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, అమ్మపురం ఎంపిటి సి ముద్దం విక్రమ్ రెడ్డి, చింతలపల్లి సర్పంచ్ కాటం మల్లా రెడ్డి, అచ్చిరెడ్డి, మహబూబ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్త లు గ్రామాల్లోని ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ఎర్రబెల్లి గూడెం గ్రామంలో బీఆర్ఎస్‌కు భారీ షాక్

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని ఎర్రబెల్లి గూడెం గ్రామ స ర్పంచ్ బొమ్మిరి అశోక్, ఉపసర్పంచ్ శివరాత్రి సు ధాకర్, కొంతమంది వార్డు సభ్యులు రైతు సమ న్వయ సమితి గ్రామ కో-ఆర్డినేటర్ ఎర్రబెల్లి గూడెం పీఏసీఎస్ మాజీ చైర్మన్ కొనుగోటి రా మారావులతోపాటు సుమారు 200ల మంది కాంగ్రెస్‌లో చేరినట్లు కాంగ్రెస్ పార్టీ మహబూబా బాద్ జిల్లా అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి తెలిపారు. ఎర్రబెల్లి గూడెం గ్రామంలో పిఏ సిఎస్ మాజీ చైర్మన్ పొనుగోటి రామారావు స్వ గృహంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదల యా దవ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు నా యిని సత్యపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గుగు లోతు బాలాజీ నాయక్‌తో కలిసి కాంగ్రెస్‌లో చే రిన వారికి కండువాలు కప్పి స్వాగతించే కార్య క్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఈ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ ని ప్రజలు బొంద పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. జిల్లాలో కాంగ్రెస్ జెండా ఎగరవేయ డం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, ఎంపీటీసీల సంఘం రాష్ట్ర కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్య, మండల ఉపాధ్యక్షుడు బండారు మల్లయ్య,గ్రామ శాఖ అ ధ్యక్షుడు పల్లె యాకయ్య, మాజీ సర్పంచ్ పట్టం శెట్టి నాగరాజు, నాయకులు ఉపేందర్, మంద అ శోక్, దాసరి ప్రకాష్, నెలకుర్తి వెంకటరెడ్డి, వెన్నం క్రాంతి రెడ్డి, ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు ఉ ప్పులయ్య, కార్యదర్శి రాజబోన యాకయ్య, చొప్పరి సారయ్య, గుండెబోయిన రామచంద్రు, గుండెబో యిన మధు, గంజి ఐలయ్య, పెద్ద క్రాసు సార య్య, ఒర్సు యాకయ్య, కందగట్ల నాగయ్యతో పాటు కొంతమంది వార్డు సభ్యులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో అభివృద్ధిని కండ్లారా చూస్తున్నాం

- ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ సీతామాలక్ష్మి

నవతెలంగాణ-ఇనుగుర్తి

కేసీఆర్ పాలనలో కలలు కన్న అభివృద్ధిని కండ్లారా చూస్తున్నామని మహబూబాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎ మ్మెల్యే శంకర్ నాయక్ సతీమణి డాక్టర్ సీతామాలక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని చిన్ననాగారం గ్రామంలో ప ర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలో సీతామహాలక్ష్మిని మహిళలు మంగళహారతులతో, కోలా టం ఆటలతో ఘనస్వాగతం పలికారు. గ్రామంలో కాలి న డకన వీధివీధిన తిరుగుతూ గ్రామస్తులతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పని తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో చిన్నా పెద్ద తేడా లేకుండా భారీ గా తరలివచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కా ర్యక్రమాలను ప్రజలకు సీతామాలక్ష్మి వివరించారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నేతలు 70 ఏళ్లుగా మాయ మాట లు చెబుతూ అధికారంలో కొనసాగారు తప్ప... ప్రజలకు ఏలాంటి మేలు చేకూర్చలేదని మండిపడ్డారు. ఎన్నికల ముందు మాత్రమే ప్రజల ముందుకు వచ్చి అడ్డగోలు హా మీలు ఇస్తూ మోస గించడమే వారి లక్ష్యం అన్నారు. రాబో యే ఎన్నికల్లో మూడవసారి బానోత్ శంకర్ నాయక్‌ను ప్ర



జల ఆశీర్వాదంతో గెలిపించాలని ఆశాభావం వ్యక్తం చేశా రు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు మండలం ఎంపీపీ ఎ ర్రబెల్లి మాధవి నవీన్ రావు, తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ విజయ్ యాదవ్, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు బండారి శ్రీనివాస్ రెడ్డి, రైతు కోఆర్డినేటర్ బైరు పటేల్ కొ మురయ్య, గ్రామసర్పంచ్ గాయపు జైపాల్ రెడ్డి, ఉప స ర్పంచ్ మద్దెల సైదమ్మ కరుణాకర్, నెల్లికుదురు మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, మీట్యా తండా సర్పంచ్ బానోత్ న రేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దెల సుధాకర్, ఉపాధ్య క్షుడు చెడుపాక సురేష్, ప్రధాన కార్యదర్శి చెడుపాక యా కయ్య, వార్డు సభ్యులు బైరు మంజుల భద్రయ్య, యూత్ అధ్యక్షుడు ఉడుత అనిల్ యాదవ్, కోఆర్డినేటర్ సభ్యుడు సందీప్ గౌడ్, వినయ్ గౌడ్, గుండ్ల వెంకన్న, బానోత్ బా లు నాయక్, నీలాబాయి, ముత్యయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
బుధవారం | నవంబర్ 8, 2023 | www.navatelangana.com

రమణారెడ్డిని గెలిపించాలి : ఎమ్మెల్సీ సారయ్య

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

భూపాలపల్లి నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకట రమణారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ భూపాలపల్లి నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ బసవరాజు సారయ్య అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా అర్బన్ రజక సంఘం ముఖ్య నాయకుల సమావేశం మంగళవారం జిల్లా కేంద్రంలోని సుభాష్ కాల నీలో స్థానిక కౌన్సిలర్ ముంజంపల్లి మురళీధర్ ఆధ్వర్యంలో జరగగా, సమా వేశానికి ముఖ్యఅతిథిగా సారయ్య హాజరై రజకుల సమస్యలపై ప్రసంగిం చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర నాయకులు పైడిపల్లి రమేష్,



టౌన్ అధ్యక్ష, కార్యదర్శులు వైనాల శోభన్ బాబు, గోపరాజు రాజు, మహిళా అధ్యక్షురాలు ఓరుగంటి లక్ష్మి, నాయకులు నిమ్మల కుమార్, రావుల పోశం, రఘు , తిరుపతి, రమాదేవి, పోచమ్మ, ఐలమ్మ, ఉప్పల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ దంపతులు రాజీనామా...

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



మండలకేంద్రానికి చెందిన ఎంపీటీసీ దంపతులు ఎర్రబెల్లి వనిత పున్నం చందర్ రావులు ఎంపీటీసీ పదవికి, మండల రైతు బంధు సమితి సభ్యత్వానికి రాజీనామా చేసి వారి రాజీనామా పత్రాలను జడ్పీ సీఈవో, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులకు అందజేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారు విలేక రులతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ ప్రస్థానం నుండి ఎన్నో పోరాటాలు చేశామని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎన్నో ఒడిదొడుగులను ఎదు ర్కొని, ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకున్న మమ్మల్ని ఆదరించి జిల్లాలో అత్యధిక మెజార్టీతో ఎంపీటీసీగా గెలిపించిన మొగుళ్లపల్లి ప్రజలకు, మాకు అన్ని విధాలుగా సహకరించిన బీఆర్ఎస్ పార్టీ అధిష్టానానికి జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. ఎంపీటీసీగా గెలుపొందినప్పటి నుండి మాకు ఉన్న పరిచయాలతో మొగుళ్ళపల్లిలో కొన్ని అభివద్ధి పనులు చేసినప్పటికీ, రైతు బంధు సమితి సభ్యునిగా రైతులకు, ఎంపీటీసీగా గెలిపించిన ప్రజలకు ఎంతో సేవ చేయాలనుకున్న స్థానికంగా ఉన్న మండల, గ్రామ ప్రజా, ప్రతినిధులు సహకరించకపోవడంతో పాటు దళిత బంధు, గృహ లక్ష్మీ, బీసీ బంధులాంటి పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేసే సమయంలో తనకు ఎలాంటి సమా చారం అందించకపోవడంతో మనస్థాపం చెంది ఎంపీటీసీ పదవికి, రైతుబంధు సమితి సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. మా మీద నమ్మకంతో గెలిపించిన ప్రజలకు, రైతులకు మేము అనుకున్న రీతిలో న్యాయం చేయలేక పోయినందున రాజీనామా చేస్తున్నట్టు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు..

- వైఎస్ఆర్‌టీపీ జిల్లా అధ్యక్షులు అప్పం కిషన్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా రాష్ట్రంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ వైఎస్ షర్మిల ఆదేశాల మేరకు భూపాలపల్లి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు తెలియజేస్తున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ తెలిపారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి మాట్లాడారు. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఈ ఎన్ని కల్లో పోటీ చేయడం లేదని కార్యకర్తలు పూర్తిస్థాయిలో కాంగ్రెస్ తో కలిసి పని చేసి భూపాలపల్లి, మంథని నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న గండ్ర సత్య నారాయణరావు, దుదిల్ల శ్రీధర్ బాబును అత్యధిక మెజారిటీతో అభ్యర్థులను గెలిపించాలని కిషన్ కోరారు. కెసిఆర్ అవినీతిపాలనను అంతం చేయాలని ప్రజలు పడుతున్న ఇబ్బందుల నుండి బయటికి రావాలని నిరుద్యోగులు , రైతుల ఆత్మహత్యలు అగలని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, సంతోష్, తిరుపతి రావు, కష్ణ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి మీకు రుణపడి ఉంటా..

- బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కీర్తి రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



మీ ఇంటి ఆడబిడ్డగా మీరు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని మీకు రుణపడి ఉంటానని భూపాలపల్లి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి ప్రజలను అభ్యర్థించారు. మంగళవారం భూపాలపల్లి పట్టణంలోని సుభాష్ కాలని, రామ్ నగర్ కాలనీలో అర్బన్ అధ్యక్షులు సామల మధూసూధన్ రెడ్డి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు దోంగల రాజేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గడప గడపకు ప్రచారంలో కీర్తి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూపా లపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేస్తున్నాను ఆదరించి అందరూ తప్పకుండా మీరు కమలం పువ్వు గుర్తుకే మీ ఓటు వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అంతే కాకుండా నన్ను గెలిపిస్తే మీ కష్ట సుఖాలకూ అండగా ఉంటామని ఆడబిడ్డగా ఆశీర్వదించండి మీకు రుణపడి ఉంటాను అని అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం మహిళలు, యువకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కీర్తి రెడ్డి అధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమం రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు బూత్ అద్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

రంగాపూర్‌లో బీఆర్ఎస్‌కు షాక్..

- అసమ్మతి నేతల మూకుమ్మడి రాజీనామాకు సిద్ధం

నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని రంగాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోగల వీరాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు పెనక విశ్వనాథం, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ జవ్వాజి మల్లయ్య, మండల కమిటీ సభ్యులు తోలెం కాంతా రావు, బీఆర్ఎస్ గ్రామ కమిటీల మాజీ అధ్యక్ష, కార్యద ర్శులు వూసం వెంకటేశ్వర్లు, ఊశం లింగయ్య, గ్రామ పెద్ద ఉషం రామారావుతో పాటు 170 మంది బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు సోమవారం



రాత్రి సమావేశం ఏర్పాటు చేసుకొని రాజీనామాకు సిద్ధమైనట్లు తెలిపారు. రంగాపూర్ గ్రామపంచాయ తీలో మొత్తం సుమారు 760 ఓట్లు ఉంటాయి. ఇందు లో వీరాపూర్ గ్రామంలోనే మేజర్ గా 170 మంది టిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు. వీరాపూర్ గ్రామం నుండి నూట డెబ్బై మంది రాజీ నామా చేస్తే రంగాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. తాజా పరిణామంతో తాడ్వాయి మండల బిఆర్ఎస్ పార్టీకి గట్టి దెబ్బ తగిలినట్లు అవుతుందని చర్చించుకుం టున్నారు. మండలంలోని బీఆర్ఎస్ నాయకుల నిరం కుశ వైఖరితో మండలంలో పార్టీ పరిస్థితి దిగజా రున్నట్లు తెలిపారు. వీరాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, తెలంగాణ రాక ముందు నుండి కెసిఆర్ తెలంగాణ ఉద్యమంలో పిలుపునిస్తే ముందం జలో ఉండి విధులు నిర్వహించిన నాయకులు, అసమ్మ తితో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన చెందారు. ఇది జరుగుతే ఎట్టకేలకు తాడ్వాయి బీఆర్ఎస్ పార్టీకి తీరని నష్టం జరుగుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

సీతక్కకు బలం అవుదాం.. కాబోయే మంత్రిగా గెలిపించుకుందాం

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కె భాస్కర్

నవతెలంగాణ- ములుగు

సీతక్క కు బలం అవుదాం కాబోయే మంత్రిగా గెలి పించుకుందాం అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కత్తెర పల్లి భాస్కర్ నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ బుధవారం ఉదయం 10 గంటలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దనసరి సీతక్క నామినేషన్ వేయ బోతున్నారని, ఈ కార్యక్రమానికి ములుగు నియోజకవర్గ ప్రజలు, ప్రజా సంఘాలు, అన్న తమ్ముళ్లు,అక్క చెల్లెళు ్ళ,యువతీ యువకులు, సీతక్క అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చి మన ములుగు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతక్కని బలపర్చాలని కోరారు. ములుగు నియో జకవర్గంలో 50 వేల భారీ మెజారిటీతో సీతక్క మరొక మారు ఎమ్మెల్యేగా ఎన్నిక అవ్వబోతున్నారని, రాబోయే



కాంగ్రెస్ ప్రభుత్వంలో సీతక్క మంత్రి అవడం తధ్యం అని ఆయన జోష్యం చెప్పారు. రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచక పాలన అంతం అవ్వాలని కోరుకునే ప్రతి ఒక్కరూ హాజరు అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి యాసం రవికుమార్, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి గుంటోజు శంకర్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి అనిల్, మండల ఉపాధ్యక్షులు హర్షం రఘు, కాంగ్రెస్ నాయకులు గండ్రత్ మహేందర్, దాదా రాంబాబు, మునుకుంట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ వేసిన బీఎస్పీ అభ్యర్థి చల్ల నారాయణరెడ్డి

నవతెలంగాణ - కాటారం

బహుజన్ సమాజ్ వాదీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్ల నారాయణరెడ్డి మంగళవారం నామినేషన్ దరఖాస్తులు ఎన్నికల రిటర్నింగ్ అధికారి హనుమా నాయక్ కి మొదటి సెట్ అందజేశారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్ పార్టీలో ప్రజలను మభ్యపెడుతూ మరో మారు మోసం చేయడానికి ప్రజల్లో ముందుకు వస్తున్నారని ప్రజలు ఆలోచించి తగిన గుణపాఠం చెప్పవ లసిన సమయం ఏర్పడిందని ఆయన ఈ సంద ర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. బిఎస్పీ పార్టీకి ఓట్లు వేసి గెలిపిస్తే మంథని అభివద్ధి దిశలో కషి చేస్తానని పేర్కొన్నారు.

నేడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతక్క నామినేషన్

జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్

నవతెలంగాణ- ములుగు

ములుగు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సీతక్క బుధవారం నామినేషన్ దాఖలు చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పిలుపునిచ్చారు. ఉదయం 10 గంటలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్నారని తమ్ముళ్లు,అక్క చెల్లెళ్ళు,యువతి యువకులు,నా శ్రేయోభలాషులు,ములుగు ప్రజా భందువులు పెద్ద ఎత్తున తరలి వచ్చి నన్ను బలబర్చలని మనస్ఫూర్తిగా కోరారు.

మైలారంలో గండ్ర జ్యోతి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-గణపురం

మండలంలోని గాంధీనగర్ మైలారం గ్రామాలలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు వరంగల్ రూరల్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి ఆధ్వర్యంలో మంగళవారం ఇం టింటి ప్రచారం నిర్వహించారు. మాజీ మహిళా సంఘం అధ్యక్షురాలు దౌడు సుమలత రమేష్ ఆధ్వర్యంలో ఇంటిం టి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు నియోజకవర్గంలో జరిగిన అభివద్ధి ప్రజలకు వివరించారు. కేసీఆర్‌ను మూడోసారి ముఖ్య మంత్రిగా చూడాలని భూపాలపల్లి నియోజకవర్గం లో ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణ చంద్ర రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీనరసింహారావు, బీఆర్ఎస్ పార్టీ మండల



అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి ఎంపిటిసి మోటపోతుల శివశంకర్ గౌడ్, ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు కూతురు రమణ జిల్లా కోశాధికారి దౌడు రమేష్, నాయకులు బైరవని కుమారస్వామి రాజశేఖర్ రత్నం , రవి గాదె శేఖర్, ఉప సర్పంచ్ బోళ్ళ కష్ణ ముత్యాల సంపత్, గ్రామ కమిటీ అధ్యక్షుడు మామిడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ సెల్ కాటారం మండల అధ్యక్షునిగా కోట్టే ప్రభాకర్

నవతెలంగాణ - కాటారం



కాటారం మండలం ఓబిసి సెల్ మండల అధ్యక్షులుగా కాటారం మండలం కేంద్రానికి చెందిన కొట్టే ప్రభాకర్ నియమిస్తున్నట్లు మేనిఫెస్టో కమిటీ చైర్మన్, మాజీ మంత్రి వద్దుల శ్రీధర్ బాబు తెలిపారు. మంగళవారం కొట్టే ప్రభాకర్ మాట్లాడుతూ తనపై నమ్మకం నుంచి తన నియమాకానికి సహకరించిన దుద్దిల్ల శ్రీధర్ బాబుకి , శ్రీను బాబు, మండల అధ్యక్షులు వేము నూరి ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే బీసీలకు న్యాయం జరుగుతుందని అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ధేయంగా పనిచేస్తానని పేర్కొన్నారు

మహాదేవపూర్‌లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

నవతెలంగాణ-మహాదేవపూర్

శాసనసభ ఎన్నికల నేపథ్యంలో జిల్లా పోలీసులు మంగళవారం పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. మహాదేవపూర్ మండల కేంద్రంలో కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రధాన కూడళ్ల గుండా పోలీసు ధికారులు, సిబ్బంది, సాయుధ పోలీసు సిబ్బంది కవాతు నిర్వహించారు. అనంతరం డిఎస్పీ మాట్లాడుతూ పోలీసు వ్యవస్థపై భరోసా కల్పించడం లక్ష్యంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహిం చామని పోలింగ్ రోజున ఎటువంటి భయం లేదా సంకోచం లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఓటర్ల మనస్సులలో



విశ్వాసాన్ని కలిగించడానికి గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ కిరణ్, మహాదేవపూర్ ఎస్సై లు రాజ్ కుమార్ భవాని సేన్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
బుధవారం | నవంబర్ 8, 2023 | www.navatelangana.com

వెన్నుపోటు పొడిచారు : ఎమ్మెల్యే గండ్ర దంపతులు

నవతెలంగాణ-గణపురం

బాహుబలి సినిమాలో కట్టప్ప లాగా నా అనుకున్న వారు వెన్నుపోటు పొడిచారని భూపాలపల్లి లో ఉన్న ప్రభుత్వ భూమిని పట్టా చేయ నందుకే పార్టీ మారారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వరంగల్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి ఆరోపించారు. మంగళవారం మండలంలోని చెల్పూర్ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్‌రావు, ఎంపీటీసీ చెన్నూరు రమాదేవి ఆ ధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద యాత్రలో రాష్ట్ర నాయకులు కేశవ్ రావుతో కలిసి వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కేసీఆర్ సంక్షేమ పాలనకు ప్రజలు పట్టం కడతారన్నారు. భూపాలపల్లి నియోజకవర్గ శాసన సభ్యుడిగా తనకు మరోసారి అత్యధిక మెజారిటీ ఇవ్వాలన్నారు. వెళ్లిన కట్టప్పలకు ప్రజలే తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి నాపై దుష్ప్రచారం చేసే నాయకులకు దమ్ముంటే నిరూపించండి,లేకుంటే రాజకీయంగా పోరాటం చేయాలని సవాల్ విసిరారు. మొన్నటి వరకు బొగ్గు దొంగలు అంటూ ఆరోపణలు చేసిన గండ్ర సత్యనారాయణ రావు ఈరోజు వారిని పార్టీలోకి ఎలా తీసుకున్నాడని ఆరోపించారు. లీడర్లు మారినంత మాత్రాన ఒరిగేది ఏమీ లేదని ప్రజలు తమ వైపు ఉన్నారని రాబోవు ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మరింత అభివద్ధి చేస్తానన్నారు. నాయకులు, బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ లక్ష్మీ నరసింహారావు, సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు మోత్కూరి పవన్ తదితరులు పాల్గొన్నారు.



మెరుగైన వైద్య సేవలు అందించాలి : డీఎంహెచ్ఓ

నవతెలంగాణ-టేకుమట్ల

ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డీఎంహెచ్ఓ మధుసూదన్ అన్నారు. మండలంలోని వెలిశాల ప్రాథమిక వైద్యశాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ, ఆస్పత్రికి వచ్చే వారికి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం గర్మిళ్ల పల్లిలో నిర్మిస్తున్న ఆరోగ్య ఉపకేంద్ర భవనాన్ని పరిశీలించారు. భవనాన్ని నాణ్యతతో నిర్మించాలని, నిర్మాణంలో ఎలాంటి అవకతవకలు ఉండకూడదని భవన కాంట్రాక్టర్‌కు సూచించారు. వెలిశాల ఆస్పత్రి వైద్యాధికారి ఆశాజ్యోతి, జిల్లా ఎన్యూఎఎస్ అధికారి చిరంజీవి, ఎమ్మెల్ హెచ్ పి మధురిమ, హెల్త్ అసిస్టెంట్ కష్ణారెడ్డి, ఎల్‌టి బుచ్చిబాబు, సిబ్బంది విద్యాసాగర్, డీఈఓ రమేష్, చిత్ర, కష్ణ స్వామి, లక్ష్మి పాల్గొన్నారు.

జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పిడిసిల్ల సబ్ సెంటర్‌ను మంగళవారం జిల్లా వైద్యాధికారి మధుసూదన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిడిసిల్ల సబ్ సెంటర్లో నూతనంగా నిర్మాణంలో ఉన్న సబ్ సెంటర్ భవనాన్ని, సబ్ సెంటర్ లో రికార్డులను పరిశీలించారు.అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఏ ఎన్ ఎం,ఆశా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరోగ్య పరీక్షల గురించి ప్రతి గ్రామంలోని మహిళలకు అవగాహన కల్పించాలని సూచించారు. మహిళలు అధిక సంఖ్యలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య పరీక్షలు చేయించుకునేల ప్రోత్సాహించాలన్నారు. సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్స్ డాక్టర్ నాగరాణి, నవత సిబ్బంది పాల్గొన్నారు.

ఎలాంటి అవకతవకలు తావు ఇవ్వొద్దు : జిల్లా ఎస్పీ

నవతెలంగాణ - ములుగు

చట్టానికి లోబడి శాంతివంతంగా నామినేషన్ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం అన్నారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో మంగళవారం జిల్లా పోలీస్ అధికారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ఎలక్షన్ నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైనందున తగువిధంగా భద్రత ఏర్పాట్లు నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ఎలక్షన్ నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైనందున తగువిధంగా బందోబస్తు చర్యలు చేపడుతున్నామని దానికి అనుగుణంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, మరి ముఖ్యంగా మావోయిస్టు ప్రాబల్యం ఉన్న ప్రాంతాలలో ములుగు పోలీస్, సిఆర్పిఎఫ్ బలగాలతో పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నిక ప్రక్రియను నిష్పక్షపాతంగా స్వేచ్ఛగా జరిగేలా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ముందస్తు చర్యలు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి అశోక్ కుమార్, ఏఎస్పి సిరిశెట్టి సంకీర్త్, అదనపు ఎస్పీ సదానందం, ములుగు డీఎస్పి రవీందర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్, సీఐలు రంజిత్ కుమార్, రాజు, శంకర్, ఎస్ఐలు వెంకటేశ్వర్లు, రాజు,ఓంకార్, షైక్ మస్తాన్, కృష్ణ ప్రసాద్, రవి, కమ్యూనికేషన్ సిఐ రోహిత్, టాస్క్ ఫోర్స్ ఎస్ఐ తాజుద్దీన్ పాల్గొన్నారు.

హక్కును వినియోగించుకోవాలి : డీఎస్పీ

నవతెలంగాణ-చిట్యాల

నేటి ప్రజాస్వామ్యంలో ఓటర్లు ఓటు హక్కును ఎలాంటి భయభ్రాంతులకు ప్రభులోభాలకు గురి కాకుండా తమ ఒక ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని భూపాలపల్లి డీఎస్పీ రాములు అన్నారు మండల కేంద్రం శివారు పోలీస్ స్టేషన్ పరిధి నుండి చిట్యాల, వెంకటరావుపల్లి(సి)చింతలపల్లి మీదుగా సర్కిల్ పరిధిలోని పోలీస్ , సిఆర్పిఎఫ్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి రాములు మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తమ ఓటు హక్కు వినియోగించుకునే క్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ వేణు చందర్, ఎస్ఐ జంగిలి రమేష్, జాడి శ్రీధర్, ఆరు మండలాల ఎస్ఐలు మండల హెడ్ క్వార్టర్‌లో సిఆర్పిఎఫ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనల మేరకు అధికారులు పనిచేయాలి

- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు

జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఎన్నికలు కమిషన్ నిబంధనలు అధికారులు తూచా తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఎన్నికల నిర్వహణ పై ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి పొరపాట్లు జరుగకుండా, ఇబ్బందులూ లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేందుకు పోలింగ్ అధికారులు కీలక పాత్ర పోషించాలని అన్నారు. అందుకు కావాల్సిన అన్ని మౌలిక సదుపాయాలు సమకూర్చుకోవాలన్నారు. పోలింగ్‌కు ఒక రోజు ముందు పోలింగ్ సామాగ్రి తీసుకున్న తర్వాత పోలింగ్ కేంద్రంలో కావలసిన ఏర్పాట్లను అన్ని పూర్తి చేసుకొని సిద్ధంగా ఉండాలని అన్నారు. 13 రకాల అత్యవసర సేవల రంగాలకు చెందిన సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించినట్లు తెలిపారు. నవంబర్ 9 నుంచి



నవంబర్ 30 మధ్యలో రెండోసారి, డిసెంబర్ 2 నుంచి డిసెంబర్ 5 మధ్యలో మూడోసారి ఎన్నికల పరిశీలకుల పర్యటన ఉంటుందని తెలిపారు. ఎన్నికల విభాగం అధికారులు, ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యువతకు ప్రేరణగా నిలవాలి

దివ్యాంగులు వయోవద్ధులు ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో 2023 అసెంబ్లీ ఎన్నికలు, స్వీప్ కార్యక్రమములో భాగంగా దివ్యాంగులు, వయోవద్ధులకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులు, వయోవద్ధులతో మాట్లాడుతూ 80 ఏళ్ల వయసు పైబడిన వద్ధులు, పోలింగ్ స్టేషన్ వరకు వెళ్లలేని దివ్యాంగుల కోసం ఎన్నికల కమిషన్ ఇంటి నుండే ఓటు హక్కు వినియోగించుకునే వీలు కల్పించిందని చెప్పారు. అందుకు అర్హత ఉన్న వారంతా 12 డి ఫారం నింపాలని తెలిపారు. ఇందుకు ప్రభుత్వ అధికారులు, బిఎల్వోలు సహకరిస్తారని తెలిపారు. జిల్లాలో ఉన్న ఓటర్లు తప్పక ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. దివ్యాంగులు, వయోవద్ధులు తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకుని తద్వారా మిగతా ఓటర్లకు ఆదర్శంగా నిలవాలని కోరారు. ప్రభుత్వం కల్పించిన ఓటు హక్కును బాధ్యతగా స్వీకరించాలని సూచించారు. ప్రతి పోలింగ్ సెంటర్ వద్ద వయోవృద్ధులు, వికలాంగుల కోసం తాము అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ఎటువంటి అసౌకర్యం లేకుండా ఓటు హక్కు వినియోగించుకోవచ్చని తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత, డిపిఓ వెంకయ్య, సిడిపిఓ స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే..

- 24 గంటలు కరెంట్, రూ.2లక్షల రుణమాఫీ
- కాంగ్రెస్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వ్యవసాయానికి 24 గంటల కరంట్,రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ వెంటనే అమలు అవుతుందని జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, తెలంగాణ కాంగ్రెస్ మేనిపేస్టో చైర్మన్, మంథని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీదర్ బాబు అన్నారు. మండలంలోని మల్లారం, రావులపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు అధికంగా పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు, పెరిగిన గ్యాస్ ధరలు, పెరిగిన బస్సు చార్జీల నుండి ఉపశమనం కలిగించడానికి మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతీ నెల రూ.2,500 అందజేస్తామన్నారు. రూ.500 కే వంట గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులో మహిళలు ఉచిత ప్రయాణం, రైతు భరోసా పథకం ద్వారా ఏటా రైతులకు,కౌలు రైతులకు ఎకరానికి రూ.15,000, వ్యవసాయ కూలీలకు.రూ.12,000, వరి పంటకు క్వింటాల్‌కు రూ.500 బోనస్.ఇస్తుందన్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి ప్రతీ నెల 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు పథకం ద్వారా ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు ఇస్తామన్నారు. ఉద్యమకారులకు 250 చ.గ ఇంటి స్థలం ఇవ్వడం జరుగుతుందన్నారు. యువ వికాసం పథకం ద్వారా పేద విద్యార్థులకు రూ.5లక్షల విద్యా భరోసా కార్డు అందజేస్తామన్నారు. ప్రతీ మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్‌తోపాటు చేయూత ద్వారా వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులు, నేత కార్మికులు, ఎయిడ్స్, ఫైలేరియా బాధితులకు నెలకు రూ.4,000 పింఛన్,పేదలకు రూ.10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమా అమలు చేస్తామని అన్నారు. మల్లారం గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కారం చేయడంలో పాలకులు విఫలమైయ్యారని ఎంపిపి చింతలపల్లి మలహల్‌రావు విమర్శించారు.

ప్రతి కార్యకర్త సైనికునిలా పని చేయాలి

కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఒక సైనికునిలా పని చేయాలని తెలంగాణ మేనిపేస్టో చైర్మన్, మంథని కాగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీదర్ బాబు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని ఆయా



గ్రామాల్లో బీఆర్ఎస్, బీజేపీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి శ్రీధర్ బాబు కండువాలు కప్పి ఆహ్వానించారు. తాడిచెర్ల నుంచి వార్డు సభ్యురాలు తమ్మిశెట్టి పద్మ తోపాటు 30మంది, ఎడ్లపల్లి గ్రామంలో 20 మంది, పెద్దతూండ్ల నుంచి 20మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంథని అభ్యర్థి దుద్దిళ్ల శ్రీదర్ బాబు చేస్తున్న అభివృద్ధి, కాంగ్రెస్ మేనిపేస్టోలోని ఆరు గ్యారంటీలకు ఆకర్షితులై కాంగ్రెస్ లో చేరినట్లు వారు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య, జిల్లా అధ్యక్షుడు ప్రకాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, ఎంపిటిసి ప్రకాష్ రావు, యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, మల్లారం వార్డు సభ్యుడు లింగన్నపేట శ్రీదర్,సింగిల్ విండో డైరెక్టర్ ఇప్ప మొండయ్య, గ్రామ యూత్ అధ్యక్షుడు లింగన్నపేట రమేష్, లింగయ్య,మాధవరావు, రూపేస్‌రావు మాజీ జెడ్పిటిసి కొండ రాజమ్మ, ఉప సర్పంచ్ చెంద్రయ్య, నాయకులు బొబ్బిలి రాజు గౌడ్,కేశారపు చెంద్రయ్య, ఇందారపు ప్రభాకర్,రాజయ్య,రాజా సమ్మయ్య పాల్గొన్నారు.

హమాలి కార్మికుల సమస్యలు పరిష్కరిస్తా

కాటారం :

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంపటి హమాలి కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని మేనిఫెస్టో కమిటీ చైర్మన్ జిల్లా శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం ప్రచారంలో భాగంగా గారెపల్లి హమాలీ సంఘం వద్ద కార్మికులు గుమకూడి ఉండడం చూసి వారితో యోగక్షేమాలు తెలుసుకొని హమాలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు, హమాలీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మండల అధ్యక్షులు వేమునూరి, ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు,, కాటారం ఉపసర్పంచ్ నాయి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు గద్దె సమ్మిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్, చీమల వెంకటస్వామి, చీమల రాజు, పసుల మొగిలి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వండి

- గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలంతా ఒక్కసారి అవకాశం ఇవ్వండని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని కొరికిషాల, అప్పయ్య పల్లె, బద్దంపల్లి, పోతుగళ్ళ ,ఇప్పలపల్లె, అకినపల్లి, గణేష్ పల్లె, ములకలపల్లి, పెద్దకోమటి పల్లి, పర్లపల్లి, మెట్టుపల్లి, మొట్లపల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రజా దీవెన యాత్ర 17వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను తప్పక అమలు చేస్తుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్ దేనని ఎద్దేవా చేశారు. అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన మోరంచపల్లి గ్రామంతో పాటు నియోజకవర్గంలోని చాలా గ్రామాలలో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవడంలో విఫలమైందన్నారు. 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలకు పాలేరులా సేవ చేస్తానన్నారు. పోతుగల్,ఇప్పలపల్లె, ములకలపల్లి, గ్రామాల నుండి బీఆర్ఎస్ ముఖ్య నాయకులు ఆరుమూళ్ళ రామస్వామి, ఎండీ ఇబ్రహీం, కేతేపల్లి తిరుప తిరెడ్డి ముల్కలపల్లి గ్రామం నుండి విశ్రాంత ఏఎస్ఐ పులి వీరారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ ముఖ్య నాయకుడు పులి మహేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వేముల చంద్రమౌళితోపాటు మరో 200 మంది కాంగ్రెస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి నాయకులు లింగారవు, రమేష్, రాజు, రాము, రఫీ, రవి, ప్రకాష్ రావు, సుదర్శన్, నీల రాజు పాల్గొన్నారు.



విద్యార్థులకు ఉపాధ్యాయులు ఉత్తమ బోధన అందించాలి



నవతెలంగాణ-చిట్యాల

విద్యార్థులకు ఉత్తమ బోధన అందించాలని జిల్లా సెక్టోరియల్ అధికారి రాజగోపాల్ అన్నారు. మంగళవారం మండలంలోని పలు పాఠశాలు, ఎమ్మార్సీ కార్యాలయాన్ని జిల్లా సెక్టోరియల్ అధికారి రాజగో పాల్, ఏఎస్ వో కర్ణాకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ, గురుకుల పాఠశాల, కాకతీయ పాఠశాలలను సందర్శించి రికార్డులు పరిశీలించారు. యూడైస్ ప్లెస్ డాటా ఎంట్రీని 100 శాతం పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. పాఠశాలలో చదివుతున్న ప్రతీ విద్యార్థి వివరాలు ఆధార్తో అనుసందానం చేయాలన్నారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థుల శక్తి సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులకు ఉత్తమ భోదన అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ పర్సన్ మహేందర్రెడ్డి, డీఈవో కార్యాలయం సిబ్బంది కిషన్ రెడ్డి, సీఆర్పీ రాజు, ప్రధానోపాధ్యాయులు భిక్షపతి, రాజ్ మహ్మద్ పాల్గొన్నారు.

కళా ఉత్సవాలలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

జడ్పీఎస్ఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు సతీష్ కుమార్



నవతెలంగాణ-గణపురం

విద్యార్థిని విద్యార్థులు కళా ఉత్సవాలలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దేసు సతీష్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో కళా ఉత్సవాలను ప్రారంభించారు. మండల నోడల్ అధికారి ఉప్పలయ్య ఉపాధ్యాయులు భరత్ కుమార్ కుమారస్వామి, షకీరా బేగం రాంబాబు రమేష్ శ్రీనివాస్ స్వామి దేవేందర్ సదానందం అనిత అంజాత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళా ఉత్సవాలలో నత్యం సంగీతం డ్రామా తదితర పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసినట్టు తెలిపారు.

సింగరేణి కార్మికులు ఓటు హక్కు వినియోగించుకోవాలి

జెడ్పీ సిఈఓ విజయలక్ష్మి



నవతెలంగాణ -కోల్ బెల్ట్

డిసెంబర్ 3న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో సింగరేణి కార్మికులు తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని భూపాలపల్లి జెడ్పీ సీఈవో విజయలక్ష్మి కోరారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కేటికే -1 ఇంక్లైన్లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా ప్రజా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎల్.విజయలక్ష్మి, మునిసిపల్ కమిషనర్ కే.అనిల్ కుమార్ లు ఓటు హక్కు వినియోగం పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సింగరేణి ప్రాంతం లో ఓటు హక్కు వినియోగం తక్కువగా ఉంటున్నదని, ఓటింగ్ శాతం పెంచడానికి కార్మికులు ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యం లో ముఖ్యమైన ప్రక్రియ అని దాన్ని వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు. అంతేకాక ఓటు హక్కు తప్పకుండా వినియోగించుకుంటామని కార్మికుల చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గని మేనేజర్ వెంకట్రావు మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థల్లో విధులు నిర్వహించే ఉద్యోగులు రాజకీయ పార్టీలు నిర్వహించే ప్రచార కార్యక్రమాలలో పాల్గొన రాదని, పాల్గొన్న ఉద్యోగులపై ఎలక్షన్ కమిషన్ వారు చర్యలు తీసుకునే అధికారం ఉన్నది కావున ఉద్యోగులు రాజకీయ వ్యవహారాలలో జోక్యం చేసుకోకూడదని ఉద్యోగులకు సూచించారు. ఈ కార్యక్రమం లో గని సంక్షేమాధికారి ఎస్. సాధన్, రక్షణ అధికారి పాండే, అధికారులు సాగర్, విష్ణు వర్ధన్ రెడ్డి, కష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజా ఆశీర్వాద సభను భారీగా వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-మల్హర్రావు

ఎన్నికల ప్రచారంలో బాగంగా మంగళవారం మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మదుకర్ ఆధ్వర్యంలో ప్రజా ఆశీర్వాదయాత్ర సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యదితిగా బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు హాజరై ప్రసంగించారు. ఈ సభకు మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రాఘవ రెడ్డి, రైతు బంధు సమితి అధ్యక్షుడు గొనె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో నుంచీ భారీగా బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు వివిధ వాహనాల్లో తరలి వెళ్లారు.మా కుటుంబం, బీఆర్ఎస్ పార్టీ అనే నినాదంతో తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల్లోని బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు,నాయకులు వెళ్లినట్లుగా తెలిపారు.

బిజెపికి చల్లా రాజీనామా...బీఎస్పీలో చేరిక

నవతెలంగాణ-మల్హర్రావు

మంథనిలో బిజెపికి బిగ్ షాక్ తగిలింది. నియోజకవర్గంలోని కాటారం పిఎసిఎస్ చైర్మన్ చల్లా నారాయణరెడ్డి బిజెపి పార్టీకి రాజీనామా చేసినట్లుగా సోమవారం అర్ధరాత్రి ప్రకటించారు. సీఎన్నర్ బిఆర్ఎస్ టికెట్ ఆశించి బంగపడిన ఆయామ గత నెల 27న కేంద్రమంత్రి,బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. మంథని బీజేపీ టికెట్ ఇస్తానన్న అధిష్టానం హామీ నిలుపుకోకపోవడంతో నారాయణరెడ్డి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి నారాయణరెడ్డి రాజీనామా పత్రాన్ని పంపారు. మంగళవారం బిఎస్పీ పార్టీ ఏడు రాష్టాల ఇంచార్జి రాజ్యసభ సభ్యులు గౌతమ్ రాంజీ ఆధ్వర్యంలో బీఎస్పీ లో చేరి మంథని నియోజకవర్గ బిఎస్పీ ఎమ్మెల్యే టికెట్ బిఫామ్ తీసుకున్నారు. త్వరలో నామినేషన్ దాఖలాలు వేయనున్నట్లుగా సీఎన్నర్ ప్రకటించారు.

బీఆర్ఎస్ లో చేరిన బీజేపీ జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు గోనే రాజిరెడ్డి

నవతెలంగాణ - కాటారం

కాటారం మండలం దామరకుంట గ్రామానికి చెందిన బీజేపీ జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు గోనె రాజిరెడ్డి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ గోనె రాజిరెడ్డికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు గెలుపు కోసం కషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంతోషం శ్రీనివాస్ రెడ్డి, పుట్ట ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ వీరాభిమాని కాంగ్రెస్లో చేరిక

నవతెలంగాణ-మహాదేవపూర్

దశాబ్ద కాలం నుండి బీఆర్ఎస్ పార్టీ లో ఉండి ఆ పార్టీ పాలన, సిద్ధాంతాలు నచ్చక తనకు ఎలాంటి ఆదరణ లభించక విసిగిపోయి శ్రీధర్ బాబు పై అభిమానంతో మంగళవారం మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ వీరాభిమాని ఎండీ అక్రం ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రి వర్యులు, ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు చైర్మన్ చల్లా తిరుపతి రెడ్డి గారు,సీనియర్ నాయకులు చల్లా సమ్మిరెడ్డి, లడ్డు,రావూఫ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన రైతులను ఆదుకోవాలి : మాజీ జెడ్పీటీసీ



నవతెలంగాణ-వెంకటాపురం

వర్షాలు లేక వరిపంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ జడ్పీటీసీ వంకా రాములు డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలో ని బొదాపురం పంచాయి లోని సీతారాంపురం, ఆలు బాకా పంచా యతీ లోని ముత్తరాం,తిప్పాపురం పంచాయితీ లోని కలిపాక, పెంకవా, కొత్తగుంపు,తిప్పాపురం గ్రామాల్లో వరి పంట నష్టపోయిన ప్రాంతాలను సీపీఐ(ఎం) బృందం పరిశీలించింది. గిరిజన రైతుల తో పంట నష్టం వివరాలు అడిగిలుసు కున్నారు.అనంతరం మాజి జడ్పీటీసీ వంకా రాములు మాట్లాడుతూ. వర్షా బావ పరిస్థితి లో సీతారాంపురం లో 150 ఎకరాల్లో వరి పంట పూర్తిగా ఎండి పోయింది అన్నారు. తిప్పాపురం,ముత్తరాం,కలిపాక,కొత్త గుంపు లో 500 ఎకరాల్లో సుమారు 250 ఎకరాల్లో పంట నష్ట పోయారన్నా రు. పంట నష్ట పోయిన గిరిజన రైతులను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు తోట నాగేశ్వరరావు, గంగినబోయిన కష్ణ, రైతులు కన్నయ్య, మల్లయ్య, ముత్తయ్య, శంకర్,నాగేశ్వరరావు ,ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్లో చేరికలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలం కుదురుపల్లి గ్రామం నుంచి మాజీ మంత్రి ఏఐసీసీ సెక్రెటరీ మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో కుదురుపల్లి గ్రామ బీఆర్ఎస్ వార్డ్ మెంబర్ల , సీనియర్ మహిళ నాయకురాలు,సీనియర్ కార్యకర్తలు 30 మంది కార్యకర్తలు మంగళవారం కాంగ్రెస్ పార్టీలోకి చేరారు వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆహ్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోట లక్ష్మి సమ్మయ్యగ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం..

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలం రాపల్లికోటలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం 6 గ్యారంటీల గురించి వివరిస్తూ గడపగడపకు నాయకులు తిరిగారు. ప్రజలకు తెలంగాణ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాల గురించి వివరించారు. తెలంగాణ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ పథకాల కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాపల్లికోట గ్రామ శాఖ అధ్యక్షులు కల్ల గట్టయ్య, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి కాట్రేవుల నవీన్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొగ్గుల తిరుపతి, బొగ్గుల చంద్రయ్య, అట్టేం రాజు, బట్టి శ్రీను, కాటవేని రాజయ్య, వార్డు మెంబర్ బట్టి సతీష్, గ్రామ శాఖ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు పంచిక సుజాత, బోగ్గుల రమాదేవి, బట్టి దేవక్క, చల్ల సరోజన, యూత్ కాంగ్రెస్ నాయకులు బట్టి కత్తరశాల, తదితరులు పాల్గొన్నారు.





ఆదివాసి విద్యార్థిని సంధ్యకు ప్రత్యేక వైద్యం

జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య

నవతెలంగాణ -తాడ్వాయి

గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతున్న బంధాల గ్రామానికి చెందిన ఆగబోయిన సంధ్యను జిల్లా ప్రోగ్రాం అధికారి చికిత్స నిమిత్తం ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ చేసి వైద్యం అందిస్తున్నారు. ఆదివాసి విద్యార్థి ఆరోగ్యం తెలుసుకున్న మండల ప్రత్యేక అధికారి, జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య మంగళవారం ములుగు ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ జగదీష్, జిల్లా ప్రోగ్రాం అధికారి పవన్ కుమార్ తో కలిసి వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థిని విషయంలో ప్రత్యేకత శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు. మెరుగైన వైద్యం కోసం వరంగల్ లోని ఎంజీఎం హాస్పిటల్ కు తరలించి, వైద్యం అందించాలని ఆస్పత్రి డిసిహెచ్ఎస్ అండ్ సూపర్డెంట్ డాక్టర్ జగదీశ్ గారిని కోరారు. అవసరమైతే ప్రత్యేక వైద్యం నిమిత్తం నిమ్స్ హాస్పటల్ హైదరాబాద్, కు పంపించి మెరుగైన వైద్యం అందించనున్నట్లు తెలిపారు. సంధ్య ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.



గౌడ సంఘం మండల కార్యదర్శిగా మండల రాజు గౌడ్

నవతెలంగాణ - ములుగు

తెలంగాణ గౌడ సంఘం మండల కార్యదర్శిగా వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన మండల రాజు గౌడ్ను మంగళవారం తెలంగాణ గౌడ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు మునినిపల్లి మొండయ్య గౌడ్ ఆధ్వర్యంలో నియమించి నియామక పత్రాన్ని అందించారు. అనంతరం మండల కార్యదర్శి మండరాజు మాట్లాడుతూ మండలంలో గౌడ కులస్తుల అభివద్ధి కోసం కషి ఎల్లవేళలా అందుబాటులో ఉండి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని హామీ ఇచ్చారు. రాజు సేవలు గుర్తించి పదవిని అందించినట్లు జిల్లా అధ్యక్షులు మునిని పెళ్లి మొండయ్య గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ గౌడ సంఘం అధ్యక్షులు కోటగిరి సురేందర్ గౌడ్ ఉపాధ్యక్షులు పులి రమేష్ గౌడ్ గౌరవ అధ్యక్షులు మండరాజు గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా ఉపాధ్యక్షులు కూనూరు మహేందర్ గౌడ్ మండల అధ్యక్షులు గట్టు శంకర్ గౌడ్ జిల్లా నాయకులు బుడిగే బిక్షపతి గౌడ్ గట్టు కుమార్ స్వామి గౌడ్ జనగాం శ్రీనివాస్ గౌడ్ దూలం శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

మాదిగల విశ్వరూప మహాసభ విజయవంతం చేయాలి : ఎమ్మార్పీఎస్



నవతెలంగాణ- తాడ్వాయి

ఈ నెల నవంబర్ 11న పరేడ్ గ్రౌండ్ హైదరాబాద్లో జరుగు మాది గల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ములుగు జిల్లా కో ఇన్చార్జి ఏకు శంకర్ మాదిగ పిలుపు నిచ్చారు. మంగళవారం ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా కన్వీనర్ పుల్లూరు కరుణాకర్ మాదిగ ఆధ్వర్యంలో మండలంలోని కొత్తూరు, ఊరట్టం, రెడ్డి గూడెం, మేడారం గ్రామాలలో ఇల్లులు తిరుగుతూ విస్తత ప్రచారం నిర్వహించి, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత సాధించేందుకు అంతిమ యుద్ధానికి మాదిగ ఉపకులాలు, విద్యార్థులు సిద్ధం కావాలన్నారు. బిజెపి ఎస్సీ వర్గీకరణ చేస్తామని మాటలు చెబుతున్నా, చేతల్లో చిత్తశుద్ధి లేదన్నారు. తక్షణమే వర్షాకాల పార్లమెంటు సమావేశంలో బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గజ్జల ప్రశాంత్, పుల్లూరి కరుణాకర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ చెల్పూర్ గ్రామశాఖ అధ్యక్షుడిగా శ్రీనివాస్

నవతెలంగాణ-గణపురం

చెల్పూర్ గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా అల్లూరి శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శిగా పొన్నం రమేష్ లను నియమించినట్లు జిల్లా అధ్యక్షురాలు అధ్యక్షురాలు గండ్ర జ్యోతి రెడ్డి తెలిపారు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర వెంకటరమణరెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ డ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షులుగా అల్లూరి చిన్న.శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శిగా పోన్నం.రమేష్ లను నియమించిన రాష్ట్ర యువజన నాయకులు గండ్ర గౌతమ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నడిపెల్లి.మధుసూదన్ రావు, రాష్ట్ర నాయకులు గొట్టేముక్కుల కేశవరావు, భూపాలపల్లి ఎంపీపీ మండల.లావణ్య విద్యాసాగర్ రెడ్డి భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పోలుసాని.లక్ష్మీనరసింహారావు, సొసైటీ చైర్మన్ పోరెడ్డి.పూర్ణచంద్రారెడ్డి, ఎంపీటీసీ చెన్నూరి.రమాదేవి మధూకర్, ఉప సర్పంచ్ ఎండి.రజియా వార్డు సభ్యులు ఎండీ అంజద్, పొనగంటి.సదయ్య సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ దాసరి.రవీందర్, సొసైటి.డైరెక్టర్ రాందాసు రాజు, టెంపుల్ చైర్మన్ లు అయిత రమేష్, తదితరులు పాల్గొన్నారు.







సమస్యల పరిష్కారమే ఎస్టీయూ లక్ష్యం

ములుగు జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఉపాధ్యాయ మరియు విద్యారంగ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్న సంగం ఎస్టియు టిఎస్ అని ఆ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్ అన్నారు. మంగళవారం మండలంలోని పసర గ్రామంలో ఎస్టియు గోవిందరావుపేట మండల అధ్యక్షులు జన్ను సామ్సన్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మధుసూదన్ హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయ మరియు విద్యారంగా సమస్యల పరిష్కారంలో ఎస్టీయూ సంఘం నిరంతరం నిర్విరామంగా శ్రమిస్తూ పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. సంగం అభివద్ధికి సభ్యులు నిరంతరం శ్రమించాలని అన్నారు. అనంతరం మండల శాఖ నూతన కమిటీనీ ఏకగ్రీవంగాఎన్నిక ఎన్నుకోవడం జరిగింది.ఈ కమిటీలో ఎస్ టి యు మండల శాఖ అధ్యక్షుడు గా కందిక రాజు, ప్రధాన కార్యదర్శి గా జన్ను శ్యామ్సన్, ఆర్థిక కార్యదర్శి గా కొరగట్ల రామ్మూర్తి, జిల్లా కౌన్సిలర్గా ఎం. హేమలత లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తదుపరి ఎస్టియు మండల నూతన కమిటీ సంఘం నాయకులకు సభ్యులకు కమిటీలో ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివద్ధి కోసం సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం కషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సోలం క్రిష్ణయ్య ఎన్నికల అధికారి సల్లూరి రమేష్ బాబు, ఎన్నికల పరిశీలకులు బత్తుల సతీశ్ కుమార్ ,ప్రాథమిక సభ్యులు నరేందర్,రాంబాబు,స్వామి తదితరులు పాల్గొన్నారు



ఆదివాసీల హక్కుల సాధన కోసం ఉద్యమిద్దాం

జిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి

నవతెలంగాణ-వెంకటాపురం

ఆదివాసీ హక్కుల కోసం ఉద్యమించాలని జీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనేం సాయి పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా అధ్యక్షులు రేగ గణేష్ అధ్యక్షతన జరుగిన కార్యకర్తల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఆదివాసీల అభివద్ధి,హక్కులు చట్టాల అమలు కోసం ,రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఆదివాసీల గురించి ఏ మాత్రం పట్టించకోవడం లేదని,పాలక పక్షాల కు రానున్న ఎన్నికల్లో ఆదివాసీలు తప్పకుండా గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. పోడు భూమి కోసం ఆదివాసులు దశాబ్దా కాలం నుండి పోడు కోసం నిరంతరంగా ఉద్యమం చేస్తూనే ఉన్నారని అన్నారు.గిరి వాసులు లేకపోతే అడవులు ఎప్పుడో అంతరించి పోయేవని, అడవిని కాపాడుతూ తమ పొట్టకూటి కోసం కొంత పోడు భూమిని సాగు చేసుకుంటే దానిని అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకోవడం దారుణమని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పదించి ఆదివాసీలకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆదివాసీలు అందరూ ఐక్యంగా ఉండి తమ సమస్యలు పరిష్కారం కోసం మన హక్కుల కోసం చట్టాల కోసం కృషి చేయాలని పిల్పునిచ్చారు.ఈ కార్యక్రమంలో జి ఎస్ పి,ములుగు జిల్లా నాయకులు కణితి వెంకటకష్ణ, పూనెం ప్రతాప్ పాయం కష్ణ,ఆదివాసీ యువత కందుల రామకష్ణ, ఇర్పా వెంకటేశ్వర్లు, బంగారి సత్యం,కోరం లక్ష్మీనారాయణ, వట్టం మహేష్, వట్టం రవి,ఇరప గోపాల్,కోరం సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

సంఘటితంగా పోరాడుదాం : పిడిఎస్యు

నవతెలంగాణ - ములుగు

భారతదేశ విద్యార్థి ఉద్యమాల్లో విప్లవ విద్యార్థి అమరవీరల ప్రాణత్యాగాలు వెలకట్టలేనివని, వీరి స్ఫూర్తితో శాస్త్రీయ విద్య సాధన కోసం విద్యార్థులంతా సంఘటితంగా పోరాడాలని పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి నరసింహారావు పిలుపునిచ్చారు. నవంబర్ 5 నుండి 11 వరకు విప్లవ విద్యార్థి అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలో "విప్లవ విద్యార్థి అమరవీరుల సంస్మరణ సభ" కె భరత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బి నరసింహారావు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ , రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం విద్యారంగా అభివద్ధిని, విద్యార్థి ,యువతకు విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనను పూర్తిగా విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లోతెలంగాణ విద్యార్థి ,యువతకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని ఇంటికొక ఉద్యోగం తో పాటు ఉద్యోగం లేని వారికి నెలకు 3 వేల రూపాయల నిరుద్యోగ భతిని కల్పిస్తానని హామీ ఇచ్చిన ప్రభుత్వాలు మరిచిపోయాయని అన్నారు. దళిత, గిరిజన, బడుగు, బలహీన, ముస్లిం మైనార్టీ పేద వర్గాలకు ఉచిత విద్య , వైద్యంతో పాటు చదివిన చదువులకు సరైన కొలువులు కల్పించాలని డిమాండ్ చేశారు. నేటి విద్యార్థులు విప్లవ విద్యార్థి అమరవీరులైన జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలాశంకర్, దుస్స చేరాలు, రంగవల్లి, మారోజు వీరన్న స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు అలువాల నరేష్, జిల్లా నాయకులు ఎన్ భగవత్, వై అఖిల్ , ఇ.నరహరి, శివ సాయి, సిద్దు, జ్యోతి, పి.నతీష,కీర్తన,తదితరులు పాల్గొన్నారు.






ఏన్కపల్లిలో పోలీసుల కార్డన్ సెర్చ్

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోనిఎనకపల్లిగ్రామంలో మంగళవారం ఎస్సై రాజకుమార్ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఇంటింటా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అనంతరం ప్రధాన కూడలిలో ప్రజలతో కలిసి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఎస్సై మాట్లాడారు. ఎలక్షన్స్ నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ రూల్స్ గురించి వివరించారు. సోషల్ మీడియాలో ఎవరైనా అసభ్యకర పోస్టులు పెడితే చట్ట పరమైన కేసులు నమోదు చేస్తామని తెలిపారు.గ్రామంలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మావోయిస్టుల సమాచారం అందించిన వారికి తగిన నగదు బహుమతి ఇవ్వబడుతుందని అన్నారు. వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. నిషేధిత పదార్థాలైన గుట్కా గుడుంబా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే తమ దష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ,రాజ్ కుమార్ తో పాటు కానిస్టేబుల్స్ సిబ్బంది మరియు యువకులు తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి రూ.38వేల ఆర్థికసాయం



నవతెలంగాణ-గోవిందరావుపేట

తమతో పాటు చదువుకున్న బాల్య స్నేహితుడు మతి చెందగా స్నేహితుని కుటుంబానికి మిత్రులంతా 38 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. మండల కేంద్రంలో ఎలగందుల సాంబశివరావు ఇటీవల మతిచెందగా సాంబశివరావు బాల్యమిత్రులు ఆర్థికంగా ఆదుకోవాలని 38 వేల రూపాయలను మతుని కుటుంబానికి మంగళవారం అందించారు. 1990-91 వ సంవత్సరంలో సాంబశివరావుతో పాటు పదవ తరగతి చదివిన బాల్యమిత్రులు ఈ ఆర్థిక సహాయాన్ని అందించారు. కాగా మతునికి భార్యతో పాటు ఇద్దరు వికలాంగులైన పిల్లలు ఉన్నారు. భవిష్యత్తులో కూడా కొంతమేర ఆర్థికంగా ఆదుకుంటామని బాల్య మిత్రులు భరోసా కల్పించారు. చిన్ననాటి స్నేహితులు అందించిన ఆర్థిక సహాయానికి సాంబశివరావు కుటుంబ సభ్యులు కతజ్ఞతలు తెలిపారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

నవతెలంగాణ-మల్హర్రావు

మండలంలోని అడ్వాలపల్లి గ్రామంలో అక్రమంగా నాటు సారాయి తయారు చేస్తూ జోరుగా విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు మంగళవారం కాటారం ఎక్సైజ్శాఖ సిఐ ప్రశాంతి ఆధ్వర్యంలో విస్తతంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 1800 లీటర్ల నల్లబెల్లం పానకం ధ్వంసం చేశారు. గుడుంబా తయారు చేసిన,విక్రయించిన చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు. గుడుంబా నిర్వాహకులు పలువురు పారిపోయినట్లుగా చెప్పారు. ఈ కార్యక్రమంలోఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన రేగులగూడెం సర్పంచ్ దోమ రాహుల్ రెడ్డి

నవతెలంగాణ - కాటారం

కాటారం మండలంలోని రేగుల గూడెం సర్పంచ్ దోమ రాహుల్ రెడ్డి బిజెపి పార్టీలో చేరారు. మంథని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రుపట్ల సునీల్ రెడ్డి సర్పంచ్ రాహుల్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.సునీల్ రెడ్డి మాట్లాడుతూ పార్టీల చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. బిజెపి గెలుపునకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా రాహుల్ రెడ్డి మాట్లాడుతూ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. రాహుల్ రెడ్డి వెంట సుమారు 50 మంది యువకులు బిజెపిలో చేరారు.

అయ్యప్ప ఆలయ పూజా దుకాణం వేలం

నవతెలంగాణ -కోల్ బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శ్రీ హరిహర చతుర్రూప అయ్యప్పస్వామి దేవాలయానికి సంబంధించిన పూజ సమాను దుకాణంనకు నవంబరు 20, 2023 నుండి ఒక సంవత్సరం పాటు నిర్వహణ కొరకు ఈ నెల 15, బుధవారం రోజున ఉదయం 10 గంటలకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించబడునని ఆలయ కమిటీ అధ్యక్షులు బండారి రమేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు వేలం పాటలో పాల్గొనాలని, వివరాలకు కమిటీ వారిని సంప్రదించాలని తెలిపారు.

కాంగ్రెస్ మహిళా రాపల్లి కోట గ్రామ కమిటీ అధ్యక్షురాలుగా సుజాత

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని రాపల్లి కోటకాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా పంచక సుజాతనుమంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు నియమించినట్టు మహాదేవపూర్ మహిళా అధ్యక్షురాలు బండెల సత్తెమ్మ మంగళవార తెలిపారు. ఉపాధ్యక్షురాలుగా అట్టేమమత,"ప్రధాన కార్యదర్శిగా జాగరి తిరుపతక్క, కార్యదర్శిగా గడ్డం మల్లక్క, ప్రచార కార్యదర్శిగా మోచే రాజక్క, కార్యవర్గ సభ్యులు గాగంట సమ్మక్కగుండాల దుర్గక్క మద్ద దుర్గక్క నియమించినట్టు సత్యమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కళ్లగట్టయ్య గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

ముఖ్యమంత్రిసభకు తరలివెళ్లిన ప్రజలు

నవతెలంగాణ-మహదేవపూర్

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభ మంథని నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం జరిగింది. బహిరంగ సభకు మహాదేవపూర్ మండలం నుండి పార్టీ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రతి గ్రామం నుండి ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు ఆధ్వర్యంలో బస్సుల్లో ప్రజలు భారీ ఎత్తున తరలి వెళ్లారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
10
మహబూబాబాద్
బుధవారం | నవంబర్ 8, 2023 | www.navatelangana.com

పోలీసుల అధ్వర్యంలో రైల్వే స్టేషన్‌లో తనిఖీలు

నవతెలంగాణ-గార్ల



ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో స్థానిక రైల్వే స్టేషనులో మంగళవారం తనిఖీలు నిర్వహించినట్లు గార్ల-బయ్యారం సిఐ బాబురావు తెలిపారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల నియమాలను ప్రజలు, ప్రయాణికులు తెలుసుకుని పోలీసులకు సహకరించాలని కోరారు. అక్రమ రవాణా ను నిరోధించి అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు విస్తృతంగా తనిఖీలు చేపడుతున్ననట్లు సిఐ బాబురావు తెలిపారు. ఈ తనిఖీలలో ఎస్సై బానోత్ వెంకన్న, ఏఎస్సై రవీందర్, పోలీస్ సిబ్బంది శ్యామ్, నాగమణి తదితరులు ఉన్నారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ

నవతెలంగాణ-గూడూరు



మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సంగ్రాం సింగ్ పాటిల్ గూడూరు పోలీస్ స్టేషన్‌ను మంగళవారం తనిఖీ చేశారు. గూడూరు మండలం ఎలక్షన్‌కి సంబంధించిన పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గురించి తగు సూచనలు చేశారు. మండలంలో శాంతి యుతంగా ఎన్నికలు జరిగేలా చూడాలని సీఐ ఫణిధర్, ఎస్సై రాణా ప్రతాప్‌కు సూచించారు. పోలీస్ స్టేషన్‌కి సంబంధించిన రికార్డ్సను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డీఎస్పీ సత్యనారాయణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ హాస్టల్ ప్రారంభించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



మండలంలోని గుర్తూర్ మోడల్ స్కూల్ హాస్టల్‌ని వెంటనే ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దారు నర్శయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ దాదాపు విద్యా సంవత్సరం ప్రారంభమై 8 నెలలు గడుస్తున్న విద్యా శాఖ అధికారులు మొద్దు నిద్ర పోతున్నారని, జిల్లాలో చాలా మోడల్ స్కూల్ హాస్టల్ల పరిస్థితి ఇలాగే ఉందని, విద్యార్థులు రోజు వెళ్లిరావాడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారన్నారు. మహ-బాద్ జిల్లాలో విద్యా శాఖ అధికారులు మోడల్ స్కూల్ హాస్టళ్ల పట్ల నిర్లక్ష్యంగా ఉన్నారని అనడానికి ఇదే నిదర్శనం అన్నారు. హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచకపోవడం వలన వారికి నాణ్యమైన భోజనం అందడం లేదన్నారు. విద్యా శాఖ అధికారులు స్పదించి, గుర్తూర్ మోడల్ స్కూల్ హాస్టల్ తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ తొర్రూర్ నాయకులు ప్రసాద్, చరణ్, నవీన్, మహేష్, వినయ్ పాల్గొన్నారు.

మొండి గోడలతో దర్శనమిస్తున్న ప్రభుత్వ పాఠశాలలు : ఎస్ఎఫ్ఐ నేత వీరబాబు

నవతెలంగాణ-మరిపెడ



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంలోని మరిపెడ మండలం రాంపురం గ్రామంలోప్రభుత్వ పాఠశాలలు మొండి గోడలతో దర్శనమిస్తున్నాయని ఎస్ఎఫ్ఐ జిల్లా నేత పి.వీరబాబు అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం రాంపురం హైస్కూల్‌లో సర్వే చేయడం జరిగింది. సర్వే చేసిన అనంతరం విద్యార్థుల నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంలో గత 40 సంవత్సరాల నుండి రాంపురం హైస్కూల్ రేకుల షెడ్డులో నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టెన్త్ క్లాస్ వరకు గత 30 సంవత్సరాల క్రితం 800 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో ప్రస్తుతం 32 మందికి చేరుకోవడానికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఎస్ఎఫ్ఐ వీరబాబు ఆరోపించారు. ఆరవ తరగతి నుంచి టెన్త్ క్లాస్ వరకు నడుపుతున్న హై స్కూల్ దుస్థితి తెలంగాణ రాష్ట్రంలోనే నిదర్శనం అన్నారు. ఇలాంటి స్కూలు ఏ మారుమూల గ్రామాల్లో కూడా లేదని స్థానిక ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ విద్య పైన ఎలాంటి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పెడచెవ్వున పెడుతున్నారని ఆరోపించారు. అధికారులు, ప్రభుత్వాలు మారినా నూతన భవనం మాత్రం ఏర్పాటు చేయడం లేదన్నారు.ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సాయి సుధీర్, సందీప్, ప్రణయ్, కుమార్ కార్తీక్, నరేష్, సురేష్ పాల్గొన్నారు.

డ్రైయినేజీలను శుభ్రం చేయాలని వినతి

నవతెలంగాణ-గార్ల

గ్రామీణ ప్రాంతాలలో మురుగు నీటిలో ఉన్న ట్రై చేయండి డ్రైనేజీని శుభ్రపరచి ప్రజలను రోగాల బారి నుండి కాపాడేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని తెలంగాణ గిరిజన సంఘం మండల కార్యదర్శి భూక్యా హరినాయక్ అధికారులను డిమాండ్ చేశారు. మండల పరిధిలోని కోట్యానాయక్ తండ, ముత్తితండ గ్రామాలలో టీజీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామాల్లో పర్యటించి మురుగునీటి డ్రైనేజీ వ్యవస్థను శుభ్రం చేయాలని పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ కు వినతిపత్రం అందించారు.ఆయాగ్రామాల్లో అస్తవ్యస్తంగా మురుగునీటి పేరుకుపోవడం వలన విష జ్వరాల బారిన పడి ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే గ్రామాలలో డ్రైనేజీలోపేరుకు పోయిన ఉన్న మట్టిని తొలగించి శానిటేషన్ చేపట్టి ప్రజలను రోగాల బారి నుండి కాపాడాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో లకావత్ శ్రీను నాయక్, రమేష్, రామిని, గ్రామస్థులు ఉన్నారు.

సమ సమాజ స్థాపన కోసం ఉద్యమించండి

పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్

నవతెలంగాణ-మహబూబాబాద్

సమ సమాజ స్థాపన కోసం అమరవీరుల ఆశ ఆశయ సాధన కోసం విద్యార్థులు ఉద్యమించాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి బానోతు దేవేందర్ కోరారు. మంగళవారం మానుకోట జిల్లా కేంద్రంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో పీడీఎస్‌యూ విద్యార్థి అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ జార్జిరెడ్డి ఉద్యమ పటిమను పుణికిపుచ్చుకుని ఎందరో విద్యార్థులు అమరులు అయ్యారన్నారు. గొడిశాల మనోజ్ మాట్లాడుతూ నిరంతరం విద్యార్థుల సమస్యలపైన పోరాడేదే పీడీఎస్‌యూ అని తెలిపారు. ప్రతి ఏటా నవంబర్ 5 నుండి 11 వరకు పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాహుల్, రాంబాబు, సౌజన్య, అఖిల, స్వప్న, స్వర్ణ, నవీన్, మధు, శివాజీ, రవి, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ పట్ల అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-గార్ల

బాలికలు క్యాన్సర్ వ్యాధి పట్ల పాఠశాల దశ నుండే అవగాహన కలిగి ఉండాలని గార్ల 2 ఎంఎల్ హెచ్ పి కె.అనీలా అన్నారు. స్థానిక గిరిజన ఆశ్రమ పాఠశాలలో జాతీయ క్యాన్సర్ అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆయుష్మాన్ భారత హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్ గార్ల-2 అధ్వర్యంలో విద్యార్థునులకు మంగళవారం అవగాహన సదస్సును నిర్వహించారు. జన్యువులలో ఉత్పరివర్తనలు లేదా మార్పులు సాధారణ రొమ్ము కణాలు క్యాన్సర్‌గా అభివృద్ధి చెందడానికి కారణమవుతాయని చెప్పారు. రొమ్ము వాపు లేదా గట్టిపడడం ఉంటుందని, రొమ్ము ఆకారం, పరిమాణంలో లేదా రంగులో మార్పులు గమనించినట్లయితే వైద్యులను సంప్రదించాలని సూచించారు.ఏదైనా క్యాన్సర్ వ్యాధులను వైద్య పరీక్షల ద్వారా ముందస్తుగా గుర్తించడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని విద్యార్థునులకు అవగహన కల్పించారు.ఈ సదస్సులో పాఠశాల హెచ్ యం డి.కోటేశ్వరి, ఎఎన్‌యంలు పి.పద్మ, ఉదయ, పార్వతీ పాల్గొన్నారు.

దొంగతనం కేసులో జైలు శిక్ష

నవతెలంగాణ-నెల్లికుదురు

దొంగతనంకి పాల్పడిన వ్యక్తికి కోర్టు జైలు శిక్ష విధించినట్లు నెల్లికుదురు ఎస్సై కనుకుల క్రాంతి కిరణ్ తెలిపారు. వివరాల ప్రకారం మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో రుద్రారపు సమ్మయ్య అనే వ్యక్తి వ్యవసాయ పనుల నిమిత్తం భార్యతో కలిసి ఇంటికి తాళం వేసి వెళ్లాడని తిరిగి పనులు ముగించుకొని సాయంత్రం ఐదున్నర గంటలకి ఇంటికి వచ్చేసరికి తాళం పగలగొట్టి ఉండగా ఇంట్లో ఉన్నటువంటి నగదు పోయిందని, వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని అన్నారు.దొంగతనానికి పాల్పడిన వ్యక్తి సూర్యాపేట మండలంలోని మోతే గ్రామానికి చెందిన దోస పార్టీ వంశీ అనే వ్యక్తిని కోట్లు హాజరు పరచగా అతనికి ఒక సంవత్సరం జైలు శిక్షణ విధించినట్లు తెలిపారు.

పల్లా నామినేషన్‌కు భారీగా తరలిన శ్రేణులు

నవతెలంగాణ-బచ్చన్నపేట

జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి నామినేషన్ వేసిన సందర్భంగా మండల కేంద్రంలోని బీఆర్ఎస్ నాయకులు తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో రైతు సమన్వయ జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బోడిగం చంద్రారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు వడ్డేపల్లి మల్లారెడ్డి, నారెట్ల బాల్రెడ్డి, మాసాపేట రవీందర్ రెడ్డి, వేముల వెంకటేష్ గౌడ్, ఎంపీటీసీలు దూడల కనకయ్య గౌడ్, కర్ణాల వేణుగోపాల్ ఉన్నారు.

ఏజెన్సీ మండలాలను సస్యశ్యామలంగా మారుస్తాం

- భారీ మెజారిటీతో బడే నాగజ్యోతిని ఎమ్మెల్యేగా గెలిపించాలి
- ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి, ఎమ్మెల్సీ పోచంపల్లి

నవతెలంగాణ-కొత్తగూడ



కొత్తగూడ, గంగారం ఏజెన్సీ మండలాల్లో ఏజెన్సీ ప్రజల సమస్యలను పరిష్కరించి, గిరిజన, గిరిజనేతరులకు పట్టాలు ఇచ్చి సంక్షేమ పథకాలు అందించే బాధ్యతను టిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకుంతుందని ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా మంగళవారం కొత్తపల్లి, రౌతు గూడెం, పెగడపల్లి, గోవిందాపురం, నీలంపెల్లి, ఎదులపల్లి, దుర్గారం, ముస్మి, లడాయి గడ్డ, రామన్నగూడెం, వేలుబెల్లి, బత్తులపల్లి గ్రామాలలో పర్యటించిన ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిలకు మహిళలు,ప్రజలందరూ కలిసి పూలాబిషేకం చేస్తూ కోలాటం ఆడుతూ బతుకమ్మలతో బ్రహ్మరథం పట్టారు. అనంతరం ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నాగజ్యోతి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నేను కూడా నిత్యం ఏజెన్సీ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న పాకాల నుండి కొత్తగూడ, గంగారం మండలాలకు సాగునీరు అందించి ఏజెన్సీ మండలాలను సస్యశ్యామలంగా తీర్చిదిద్దుతామన్నారు. ఇచ్చిన మాట తప్పని ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని, మీరు భారీ మెజార్టీతో ములుగు ఎమ్మెల్యేగా బడే నాగజ్యోతిని గెలిపించి ముఖ్యమంత్రి కెసిఆర్‌కు బహుమతిగా అందించి ఈ ప్రాంతా అభివృద్ధిని కొనసాగించుకోవాలన్నారు. గత ప్రభుత్వాల పాలనలో మనకు ఒరిగింది ఏమీ లేదని కెసిఆర్ కొట్లాడితే వచ్చిన తెలంగాణ ప్రభుత్వంలోనే ఘనమైన అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రజలందరూ మీ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించి నాగజ్యోతిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బడే నాగజ్యోతి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే కర్తవ్యంగా పని చేస్తానని అన్నారు. నా తండ్రి ఉద్యమంలో తుపాకీ పట్టి తిరిగి నేలకొరిగిన గడ్డకు ప్రజాసేవ చేసేందుకు నేను మీ ముందుకు వస్తున్నానన్నారు. మీ అందరి ఆదరాభిమానాలు, ఆత్మీయ పలకరింపులకు నా శిరస్సు వంచి పాదాభివందనాలు చేస్తున్నానని బావోద్వేగానికిలోనై చెప్పారు. ఈ కార్యక్రమంలో ఒడిసిఎంఎస్ వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు అజ్మీర ధరమ్ సింగ్, మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు, మండల అధికార ప్రతినిధి బానోతు జవహర్ లాల్ నెహ్రూ, బిఆర్ఎస్వి కొనుకటి ప్రశాంత్, వేలుబెల్లి ఎంపిటిసి మోకాళ్ళ సంతోష రాణి వెంకటేష్, సాదిరెడ్డిపల్లి ఎంపిటిసి ననుబోతుల స్వప్న లింగన్నలతోపాటు ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు, సోషల్ మీడియా ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

కొరం కనకయ్య గెలుపుకు కృషి చేద్దాం

నవతెలంగాణ-గార్ల

ఇల్లందు ఎమ్మెల్యేగా కోరం కనకయ్యను అధిక మెజార్టీతో గెలిపించుకుందామని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ధనియాకుల రామారావు అన్నారు. నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కోరం కనకయ్యకు కాంగ్రెస్ అధిష్టానం టికెట్ కేటాయించడాన్ని హర్షిస్తూ మంగళవారం స్థానిక నెహ్రూ సెంటర్‌లో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల సమస్యలపై సుదీర్ఘ అవగాహన కలిగి ఉన్న కోరం కనకయ్య గెలుపునకు సమిష్టిగా కృషి చేద్దామని చెప్పారు.అనంతరం కోరం కనకయ్యను కలిసి అభినందనలు తెలపడానికి ఇల్లందు బయలు దేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీబాయి, గుండా వెంకటరెడ్డి, బి.నాగేశ్వరరావు, గుగులోత్ శ్రీను, బానోత్ సురేష్, బి.హతిరాం, బి.రవి నాయక్, వీరేందర్, బి.సుందర్, పృధ్వి, కోలా కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కారు, ఆటో కార్మికులకు భవనం నిర్మిస్తా.. !

- ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్

నవతెలంగాణ-మరిపెడ

మండల కేంద్రంలో ఉన్న కార్ అండ్ ఆటో యూనియన్ అసోసియేషన్స్ వారికి భవనం కట్టిస్తామని డోర్నకల్ శాసనసభ్యులు డిఎస్ రెడ్యా నాయక్ అన్నారు. మంగళవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని నవీన్ రావు గెస్ట్ హౌస్‌లో కారు, ట్రాలీ, ఆటో డ్రైవర్ల అసోసియేషన్ సమావేశంలో జరిగింది. ఈ సమావేశానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావుతో కలిసి రెడ్యా నాయక్ పాల్గొన్నారు. డోర్నకల్ నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ కారు గుర్తు పై ఓటూ వేసి భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని డ్రైవర్లు సంపూర్ణ మద్దతి తెలుపుతూ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోమరిపెడ మున్సిపాలిటీ చైర్మన్ సింధూర రవి నాయక్, వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, పట్టణ అధ్యక్షులు ఉప్పల నాగేశ్వరరావు, ఎంపీపీ అరుణ రాంబాబు, జెడ్పిటిసి శారదా రవీందర్, మాజీ ఎంపీపీ గుగులోతు వెంకన్న, మాజీ ఒడిఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి, కౌన్సిలర్స్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, మచ్చర్ల స్రవంతి భద్రయ్య, రేఖ లలిత వెంకటేశ్వర్లు, పానుగోతు సుజాత వెంకన్న, భయ్యు బిక్షం, శ్రీను, బోడ రాందాస్, కనకదుర్గ శ్రీనివాస్,కిషన్ నాయక్,హతిరామ్, ఎడెల్లి పరశురాములు, ఉపేంద్ర లింగమూర్తి, కోఆప్షన్ సభ్యులు, మక్సూద్, హుస్సేన్, అడ్డ యూనియన్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యదర్శులు డ్రైవర్లు ఓనర్లు తదితరులు పాల్గొన్నారు.

రెడ్యాకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం...

నవతెలంగాణ-చిన్నగూడూరు

మండలంలోని విస్సంపల్లి గ్రామానికి చెందిన దళిత కుటుంబాలు ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే రెడ్యానాయక్ కే పూర్తి మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం మంగళవారం ఉగ్గంపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో కలిసి ఈ తీర్మానం విషయంపై ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి వివరించగా ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాంసింగ్, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ మంగపతి, వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీను, హుస్సేన్ నాయక్ తదితరులు ఉన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు...

బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం నరసింహులపేట మండలం పడమటి గూడెం గ్రామానికి కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు ఎస్‌కే మై పాషా, రమేష్ వెంకన్న, తేజ తదితరులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. బీఆర్ఎస్ శ్రేణులు అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి ఒక్కరు సైనికులు లాగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాదలక్ష్మి, ఎంపీటీసీ మధు రెడ్డి, మరిపెడ మాజీ కోఆప్షన్ సభ్యులు అయుబ్ పాషా, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

భవిష్యత్ భద్రత కాంగ్రెస్‌తోనే సాధ్యం

- కాంగ్రెస్ నాయకురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి
- పెద్దవంగర, పోచంపల్లిలో బీఆర్ఎస్‌కు భారీ షాక్

నవతెలంగాణ-పెద్దవంగర

పాలకుర్తి ప్రజల భవిష్యత్ భద్రతగా ఉండాలంటే కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని నియోజకవర్గ నాయకులు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం పెద్దవంగర రెడ్డి సంఘం నాయకులు, వార్డు సభ్యులు, పోచంపల్లి ఉపసర్పంచ్ బానోత్ చంద్రశేఖర్, మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఆమె పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలారా కదిలి రండి కాంగ్రెస్ పిలుస్తుందన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కమీషన్ల పేరుతో ప్రజల సొమ్మును దోపిడి చేస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు ప్రజలే తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి హనుమండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, మండల ఇంచార్జీ విజయ్ పాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పూర్ణచందర్, మండల ఉపాధ్యక్షుడు రంగు మురళి, యూత్ మండల అధ్యక్షుడు బీసు హరికృష్ణ, పట్టణ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గద్దల ఉప్పలయ్య, ఎడ్ల సతీష్ రెడ్డి, ఎడ్ల వెంకట్ రెడ్డి, సంకేపల్లి వెంకట్ రెడ్డి, హనుమండ్ల మల్లారెడ్డి, చిలుక సంపత్, రాం దయాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లచ్చిరెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కష్టసుఖాల్లో తోడుంటాం: ఝాన్సీ రెడ్డి

పాలకుర్తి నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో తోడుంటామని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. గంట్లకుంట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు బందు వెంకన్న తండ్రి మల్లయ్య (70) ఇటీవల వృద్ధాప్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఆమె వెంకన్న కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆమె వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండీ ముక్తార్ పాషా, మండల యూత్ అధ్యక్షుడు బీసు హరికృష్ణ, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎరుకల సమ్మయ్య గౌడ్, చెరుకు సత్యం, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు తాటిపాముల సంపత్, యూత్ ప్రధాన కార్యదర్శి కొండ్రాతి శ్రీనాథ్, గ్రామ అధ్యక్షుడు ముత్తినేని సోమన్న, మునగాల సోమ నర్సయ్య, కొండ్రాతి కొమరమల్లు, కన్నే శ్రీను, నాగన్న, ఎరుకలి రాజు, కొండ యాకయ్య, ఈరెంటి సమ్మయ్య ఉన్నారు.



9న యశస్విని రెడ్డి నామినేషన్

తొర్రూరు : పాలకుర్తి గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా మన ముందుకు వస్తున్న యశస్విని రెడ్డి ఈనెల 9 గురువారం రోజున నామినేషన్ వేస్తున్నారని కార్యకర్తలు, అభిమానులు, నాయకులు భారీగా తరలిరావాలని అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి కోరారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో కార్యకర్తలను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. తొలుత గురువారం ఉదయం 9 గంటలకు పాలకుర్తి సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించబడుతుందని కావున కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్, ఓబీసీ సెల్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్ నాయకులు, సేవాదళ్, ఎన్ఎస్‌యుఐ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ కార్యకర్తలు అందరు అధిక సంఖ్యలో పాల్గొని విజయంతం చేయాలని కోరారు.

యశస్విని రెడ్డిని ఆశీర్వదించండి

పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉన్న యశస్విని రెడ్డిని పాలకుర్తి ప్రజలు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని పాలకుర్తి కాంగ్రెస్ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్రెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 14వ వార్డుకు చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో వెంకన్న, వినయ్, శోభన్, ఉపేందర్, కార్తీక్, వెంకన్న, సతీష్ మరి కొంతమంది ఉన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలకుర్తి సమగ్ర అభివృద్ధి, బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అన్నారు. టిఆర్ఎస్ పార్టీ మోసపూరిత మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. అందుకే ప్రజలు కాంగ్రెస్‌కు అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాకిరాల హరిప్రసాదరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు సోమ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పరపల్లిలో ఉద్యమకారులు రాజీనామా

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఉద్యమకారులు టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు.(ప్రత్యేక రాష్ట్ర సాధనకై కేసీఆర్ పిలుపు మేరకు ఉద్యమంలో పాల్గొని అనేక కేసులపాలై ఆర్థికంగా నష్టపోయి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తదుపరి స్థానిక శాసనసభ ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపిస్తే, నేడు పార్టీలో మాకు సముచిత స్థానం కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. తొమ్మిది సంవత్సరాల పరిపాలన కాలంలో శాసనసభ్యులు ఏరోజు కూడా స్థానం కల్పించలేదని వారు ఆరోపించారు. రాజీనామా చేసిన వారిలో ఉప్పరపల్లి (గ్రామ శాఖ) మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు శాగంటి రాములు, మాజీ వార్డు సభ్యులు ఆవుల లింగయ్య, మండల రైతు బందు సమితి సభ్యులు ఏర్పుల వెంకన్న, అల్లి రమేష్, ఏర్పుల మహేందర్, మండల సాంబయ్య, తమ్మిడైన రాజు, జనిగల చంద్రయ్య, గుండబోయిన మల్లయ్య, బోనగిరి వెంకన్న, బోనగిరి రాజు, తండ ప్రసాద్, అంకిరెడ్డి రాంబాబు, ఓర్సు రాజు, ఆవుల నవీన్, ముదురుకోళ్ల ముఖేష్ తదితరులు రాజీనామాలు చేశారు.

మురళి నాయక్ గెలుపు కోసం విస్తృత ప్రచారం

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం మండలంలోని కల్వల, అమీనాపురం గ్రామాలలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు సామ సుధాకర్ రెడ్డి,గండి శీను, జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాల నేతాజీ, జన్ను కట్టయ్య, యారా సాగర్, షేకిడి వెంకన్న, అల్లరి ఎల్లయ్య, వంతడుపుల సమ్మయ్య, ఇనుముల కర్ణాకర్, జన్ను శ్రీను, కుక్కమూడి సురేష్, ఎర్రంశెట్టి కృష్ణ, జన్ను కృష్ణ, అమ్మరాజు రాజు, కొనకటి మహేందర్, కొనకటి మధు, కాసు సతీష్, కడారి అజయ్, కొడారి సాయికిరణ్, శివ పాల్గొన్నారు.

ఇందిరకు మద్దతుగా తరలిన నెల్లుట్ల కాంగ్రెస్

నవతెలంగాణ లింగాలఘనపురం

మండలంలోని గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సింగపురం ఇందిరా ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న సందర్భంగా మద్దతుగా నెల్లుట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తిని అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే అభ్యర్థి ఇందిరాను బలపరచడానికి నెల్లుట్ల గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రమేష్, నాగరాజు, రామలింగం, వార్డు సభ్యులు ధీకోండ రాజు, భాస్కర్, యాదగిరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థిగా కనకయ్య ప్రకటనపై సంబరాలు

నవతెలంగాణ-బయ్యారం

ఇల్లందు కాంగ్రెస్ అభ్యర్థిగా కోరం కనకయ్యను ప్రకటించడంతో మంగళవారం మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మండలంలో సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బాణాసంచా కాలుస్తూ, డప్పుల మోతలతో జై కాంగ్రెస్ అనే నినాదాలు చేశారు.

బీసీ సునామీ పార్టీ అభ్యర్థిని గెలిపించాలి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

పాలకుర్తి బీసీ సునామీ పార్టీ అభ్యర్థిగా చీకటి భూపాల్ గౌడును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అఖిలభారత వెనుకబడిన ప్రజల సునామి పార్టీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు పంజాల యాకేందర్ గౌడ్ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓబీసీల ఐక్యతతో రాజ్యాధికారం చేపట్టే దిశగా బీసీల కోసం భూపాల గౌడ్ పార్టీని స్థాపించి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడ్డారని గురువారం రోజు పాలకుర్తిలో నామినేషన్ వేయడానికి వస్తున్నారని ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నక్క శ్రీనివాస్, బొమ్మెర ఎల్లా గౌడ్, చిర్ర ఎల్లయ్య, పంజాల సాయి, కోలా యాకయ్య, పంజాల లక్ష్మీనారాయణ, మహేందర్, నంద నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వార్డు మెంబర్లతో సహా కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని బడి తండా గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోతు నరేష్, వార్డు సభ్యులతో సహా కాంగ్రెస్‌లో చేరినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం పార్టీలో చేరిన వారికి కండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి ఏమి లేదని ప్రజలను మోసం చేస్తూ మోసపూరిత వాగ్దానాలు చేస్తూ కాలయాపన చేసింది అని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గులోత్ నరేష్, వార్డు సభ్యులు ధరావత్ మోతిలాల్, గుగులోతూ ప్రమీల, గుగులోతు రాజమ్మ, భూక్య మోహన్, వాంకుడోత్ రాజేందర్, గుగులోత్ కౌన్సిల్యలు కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. మండలంలోని సౌలతండ గ్రామపంచాయతీకి చెందిన కొంతమంది కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బడితండా గ్రామ శాఖ అధ్యక్షుడు బిలావత్ రాజేందర్, ఉపాధ్యక్షుడు భూక్య రమేష్, అధ్యక్షుడు అన్నయ్య, యూత్ ఉపాధ్యక్షులు వెంకన్న, డీజే లాలు నాయక్, వెంకటేష్ నాయక్, నితిన్ నాయక్ సుధాకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరనున్న పిఎసిఎస్ చైర్మన్ లింగారెడ్డి..?

నవతెలంగాణ-గూడూరు

బీఆర్ఎస్‌కి రాజీనామా చేసిన గూడూరు పిఎసిఎస్ చైర్మన్ సీనియర్ నాయకులు చల్ల లింగారెడ్డి కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. రేవంత్ రెడ్డి సమక్షంలో హైదరాబాదులో చేరేందుకు సిద్ధమయ్యారు. లింగారెడ్డితో పాటు మండలంలోని పలు గ్రామాల నుండి ముఖ్య నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరేందుకు సన్నాహాలు చేసుకున్నారు. మండలం నుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ప్రజలను తరలించేందుకు హైదరాబాదుకు పలు ప్రవేటు వాహనాలు బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిసింది. ఆయా గ్రామాలలో పలు పార్టీలకు చెందిన నాయకులతో చేరికలపై సంప్రదింపులు జరిపినట్లు తెలుస్తుంది. మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మధ్య సరైన సయోధ్య లేకపోవడంతో గత కొంతకాలంగా మౌనంగా ఉన్న లింగారెడ్డి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఒకటి రెండు రోజుల్లో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. మండలంలోని బొల్లపల్లి, రాజన్న పల్లి, గుండెంగా, మట్టెవాడ, భూపతి పేట, పొనుగోడు, నాయకపల్లి, గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరనున్నట్లు తెలుస్తుంది.

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం

- పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్

నవతెలంగాణ-బచ్చన్నపేట

నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే సేవకుడిగా ముఖ్యమంత్రి వెన్నంటే ఉండే వ్యక్తి మన నియోజకవర్గ జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని గెలిపించుకుందామని బచ్చన్నపేట పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు బాలరాజు, మైనార్టీ అధ్యక్షులు అజీమ్, వార్డ్ మెంబర్ పవన్ కరుణాకర్ రెడ్డి, నాయకులు రాజిరెడ్డి, చిమ్ముల సుధాకర్ రెడ్డి,బొమ్మన అంజనేయులు గౌడ్, పడిగల కర్ణాకర్ రెడ్డి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆదరించండి..అభివృద్ధి చేసుకుందాం : కాంగ్రెస్

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలం కేంద్రం లోని పలు వార్డ్ ల్లో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు మహిళలకు, వృద్ధులకు మరియు యువత యువకులకు వివరిస్తూ మన జనగామ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న కొమ్మూరి ప్రతాపరెడ్డి చేతి గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న బచ్చన్నపేట టౌన్ మరియు మండల నాయకులు సీనియర్ నాయకులు మాట్లాడుతూ బచ్చన్నపేట ప్రాంతాన్ని కొమ్మూరి ప్రతాపరెడ్డి ద్వారానే అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.వడగండ్ల వానకు నష్టపోయిన వడగండ్ల రైతు బాధితులకు ఇంతవరకు ఒక పైసా కూడా ఇవ్వలేదని, రుణమాఫీ చేస్తామని, చేయలేదని పేర్కొన్నారు.కాంగ్రెస్ ద్వారానే రైతులకు లాభం చేకూరుతుందని కాంగ్రెస్ అభ్యర్థిని బలపరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లగోని పుష్ప బాలకిషన్ గౌడ్, టౌన్ ప్రెసిడెంట్ కోడూరు మహాత్మ చారి, వేణు వందన, సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-గూడూరు



గూడూరు మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వేం వెంకటకృష్టారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండల స్థాయి భూత్ కమిటీల సమావేశంలో వేడుకలు జరిపారు. రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్, జెడ్పీ చైర్మన్ కుమారి బిందు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నుకల నరేష్ రెడ్డి, రాష్ట్ర నాయకులు బిరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, జడ్పీ కోఆప్షన్ ఎండి ఖాసీం, మండల అధ్యక్ష కార్యదర్శులు వెంకట కృష్ణ రెడ్డి, నుకల సురేందర్, వైస్ ఎంపీపీ అరే వీరన్న, మహిళ నాయకురాలు సమ్మక్క, సర్పంచ్ ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు ముక్క లక్ష్మణ్ రావు, బొడా కిషన్, సంపత్ రావు, నరసింహ నాయక్, వేణుగోపాల్ రెడ్డి, సోము నాయక్, శివ, రవి, ఎల్లయ్య వివిధ గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ అధ్యక్ష కార్యదర్శులు, వివిధ గ్రామ బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కొండ మురళిని కలిసిన యాకయ్య గౌడ్

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర కోఆర్డినేటర్ తెలంగాణ ఉద్యమ నాయకుడు మొలుగూరి యాకయ్య గౌడ్ మంగళవారం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిని కలిశారు. ఈ సందర్భంగా యాకయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తుందని తెలిపారు. విద్యా, వైద్య రంగాలను పట్టించుకోవడం లేదన్నారు. నిరుద్యోగ సమస్యను ప్రభుత్వం పెంచి పోషిస్తుందని, రైతాంగ సమస్యలపై కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం రాజకీయాలపై పాలకుర్తి, చెన్నూరు, రిజర్వాయర్ల నిర్మాణంలో నిర్లక్ష్యం గురించి చర్చించడం జరిగిందన్నారు.

కొమ్మూరి గెలుపుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ శాసన సభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని మంగళవారం గాయత్రి గార్డెన్స్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో నిర్ణయించారు. పిసిసి సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ప్రతాప్‌రెడ్డి గెలుపు కోసం గడప గడపకు తిరుగుతూ ఆరు గ్యారెంటీ పథకాలను వివరించాలని కోరారు. ప్రతాప్‌రెడ్డికి భారీ మెజార్టీ వచ్చేలా కృషి చేయాన్నారు. ఈ మేరకు నాయకులు, కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్‌లు వేమళ్ళ సత్యనారాయణరెడ్డి, ఎర్రమల్ల సుధాకర్, మాజీ వైస్ చైర్మెన్ కంచె రాములు, మాజీ కౌన్సిలర్లు మేడె శ్రీనివాస్, అన్వర్, లీగల్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలేటి సిద్ది రాములు, జమాల్ షరీఫ్, యూత్ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రెడ్యా నాయక్ అరాచకాలను ప్రజలు తిప్పి కొట్టాలి

- **డోర్నకల్ కాంగ్రెస్ అభ్యర్థి రామచంద్రనాయక్**

నవతెలంగాణ-కురవి

డోర్నకల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ అరాచక పాలన కొనసాగిస్తూ తన అనుచరులతో ప్రజలను భయా బ్రాంతులకు గురి చేస్తూన్నారని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా రెడ్యానాయక్ అరాచకాలను తిప్పి కొట్టాలని డోర్నకల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జాటోత్ రామచంద్రనాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వీరభద్ర స్వామి ఆలయానికి పెద్ద ఎత్తున కార్యకర్తలతో చేరుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వం బీఫామ్‌తో వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యకర్తల



ర్యాలీలో పాల్గొని మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం ఉత్కంఠ భరితంగా ముగ్గురు నేతల మధ్య తీవ్ర పోటిపడ్డ నేపద్యంలో కాంగ్రెస్ కార్యకర్తల ఆశీర్వాదంతో ఆయనకే కాంగ్రెస్ పార్టీ టికెట్ దక్కిందని అన్నారు. ఈ ఎన్నికల్లో రెడ్యా నాయక్ రాక్షస పాలన అంత మొందించడమే లక్ష్యం గా కార్యకర్తలు మండలాల అధ్యక్షుల దిశా నిర్దేశంతో గ్రామాల్లో పనిచేయాలని సూచించారు. ఎమ్మెల్యే రెడ్యానాయక్ తనకు టికెట్ రావద్దని ఎన్నో ప్రయత్నాలు చేశారని, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి రెడ్యా నాయక్ అరాచకాలను గ్రామాలలోకి తీసుకెల్లి రెడ్యానాయక్ నిజ స్వరూపం ప్రజలకు తెలిసేలా వివరించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించి బంగపడ్డ కాంగ్రెస్ నేత నెహ్రూ నాయక్ తనతో కలిసి వచ్చి ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పని చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భారత్ చందర్ రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షుడు అయ్యప్ప రెడ్డి, బండి శ్రీనివాస్ గౌడ్, అంబటి వీరభద్రం, ఆవిరే మోహన్రావు, టౌన్ ప్రెసిడెంట్ రాజేందర్, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉద్యమకారులకు సముచిత స్థానం

నవతెలంగాణ-గార్ల

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించేందుకు కృషి చేస్తామని సొసైటీ చైర్మన్ దుర్గా ప్రసాద్ అన్నారు. స్థానిక వర్తక సంఘంలో మంగళవారం జరిగిన మండల ఉద్యమకారుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించడం జరిగిందని ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వారికి సముచిత స్థానం కల్పించేందుకు 25 వేల రూపాయల పెన్షన్, ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు మేనిఫెస్టోలో హామిలు ఇచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్‌ని అధికారంలోకి తీసుకురావడానికి, ఇల్లందు ఎమ్మెల్యే అభ్యర్థి కోరం కనకయ్యను కష్టపడి గెలిపించడానికి అహర్నిశలు కృషి చేస్తామని ఉద్యమకారులు హామి ఇచ్చారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు శీలంశెట్టి ప్రవీణ్ కుమార్, టిఆర్ఎస్వి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోడేటి శీను గౌడ్, టిఆర్ఎస్



వి ఇల్లందు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కోమరాజ జగదీష్, మండల ఉద్యమకారులు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిక

- **మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి**

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లో చేరుతామని పలు గ్రామాల నుంచి కార్యకర్తలు ఫోన్లు వస్తున్నాయంటూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి అన్నారు. మంగళవారం ఎల్లంపేట, తానంచర్ల వాల్యా తండా చెందిన వారు కాంగ్రెస్ పార్టీలో చేరారని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఎల్లంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గండి వీరభద్రం ద్వారా పలువురు బిఆర్ఎస్ చెందిన పలువురు నాయకులు అజ్మీరా ఉపేందర్, మూడు మధు రాజేష్ అరకావత్ నరేష్ గుగులోత్ వీరన్న, మూడ్ భవుసింగ్, ప్రకాష్, మంగయ్య అజ్మీర్ తరుణ్, మూడు వెంకన్న, మూడు నరేష్, గూగులోత్ బిచ్చు, సురేష్, మూడు సైదులు, మూడు నరేష్, సాయి, సాయి, వెంకన్న, గుగులోతు లింగన్న, గండమల్ల సురేష్, గోరెంట్ల మహేష్, కిరణ్‌లు, సుమారు 100 మంది మా పార్టీ కార్యాలయానికి వచ్చి కాంగ్రెస్ కండువలు కప్పుకుంటున్నారని వారిని మేము సాధారణంగా ఆహ్వానిస్తూ స్వాగతం



పలుకుతున్నట్లు తెలిపారు. అట్లాగే తానంచర్ల రెవెన్యూ పరిధిలోని వాల్యా తండా గ్రామపంచాయతీకి చెందిన నాయకులు తేజావత్ సురేష్, తేజావత్ శంకర్, తేజావత్ లింగన్న, భూక్యా భీమ, పలువురు నాయకులు బిఆర్‌యస్ పార్టీని వీడి, కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సమావేశంలో సోమ్లతండా గ్రామ సర్పంచ్ భూక్య కృష్ణ నాయక్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐలుమల్లు,మండల నాయకులు ఉప్పలయ్య,మళ్ళికంటి రాజు, అజ్మీరా శ్రీను, శరత్, మనోజ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

అమరుల ఆశయ సాధనకై పోరాడాలి

నవతెలంగాణ-కురవి

భూమికోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం సాగుతున్న విప్లవోద్యమంలో అసువులు బాసిన అమరవీరుల ఆశయాల సాధనకై పోరాడాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మండల వెంకన్న పిలుపునిచ్చారు. అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండలంలోని బంచరాయితండ గ్రామంలోని కామ్రేడ్ హచ్చన్న, లింగన్న స్తూపం పైన న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎస్‌కే బాబన్న జెండా ఎగురేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విప్లవోద్యమంలో నవంబర్ మాసంలోనే అనేకమంది వీరులు అమరులయ్యారు కనుక ప్రతి సంవత్సరం ఒకటి నుండి తొమ్మిది వరకు సంస్మరణ సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.దున్నే వాడికి భూమి కావాలి, పీడిత రాజ్యం రావాలంటే నూతన ప్రజాస్వామిక విప్లవం ద్వారానే సాధ్యమవుతుందని వారు అన్నారు. వారి ఆశయం కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి హలవత్ లింగన్న, పిడిఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్, అరుణోదయ జిల్లా అధ్యక్షులు యాకన్న, ఐఎఫ్టియు జిల్లా నాయకులు లచ్చిరాం, గ్రామ కార్యదర్శి రూప్ల పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-గంగారం



మహబూబాబాద్ గంగారం మండలం జంగాలపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు ఇంటింటా వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఈ పథకాలను వంద రోజులలో ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గంగార మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు, గంగారం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెనక పురుషోత్తం, జెడ్పిటిసి ఈసం రామ సురేష్, ఎంపీపీ సువర్ణ పాక సరోజన జగ్గారావు, వైస్ ఎంపీపీ ముడిగా వీరభద్ర పోతయ్య, కిసాన్ సెల్ అధ్యక్షులు దాన సరి సారయ్య, ఎస్టీసెల్ అధ్యక్షులు భూక్యబాలు, చైర్మన్ రవి, గంగారం మండల యూత్ అధ్యక్షులు మూడిగ విజయ్, ఉపాధ్యక్షులు ఈసం అశోక్, గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఓబీసీ ఆత్మగౌరవ సభకు తరలిన బీజేపీ నాయకులు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరుగుతున్న ఓబీసీ ఆత్మగౌరవ సభకు మంగళవారం ఓబీసీలు బిజెపి కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. మండల అధ్యక్షులు. గొరిగే సంపత్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు కేమిడి వీరస్వామి, మండల ఉపాధ్యక్షులు నాగరాజు, కె.పరశురాములు, మేడే శ్రీనివాస్, నాగరాజ్, కార్తీక్ పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం మొదలు పెట్టాలి

- **బీఆర్ఎస్ మండలాఅధ్యక్షుడు తీగల దయాకర్**

నవతెలంగాణ-దేవరుప్పుల



ఇంటింటా ప్రచారం నిర్వహించి దయన్న భారీ మెజార్టీతో గెలుపుకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ పిలుపునిచ్చారు. మండలంలోని కామారెడ్డిగూడెం, కడవెండి గ్రామాల్లో మంగళవారం గ్రామ బూత్ స్థాయి కమిటీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన హాజరై మాట్లాడుతు నేటి నుండి మండలంలోని అన్ని గ్రామాల్లో ఉదయాన్నే ఇంటి ఇంటి ప్రచారం మొదలు పెట్టాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు,ప్రతీ ఇంటికి తెలియజేస్తూ పాలకుర్తి నియోజకవర్గంలో మంత్రి చేసిన అభివృద్ధిని,మన గ్రామాల్లో ప్రజలకు వ్యక్తిగతంగా,కుటుంబాలకు ప్రత్యక్షంగా పరోక్షంగా చేసిన పనులు పార్టీలకు అతీతంగా చేసిన పనులను ఈ ఎన్నికల సందర్భంగా విధిగా గుర్తుచేసి, కార్యకర్తలు మంచి సమన్వయంతో కలిసి ప్రతిపక్షాలకు ముచ్చెమటలు పాటించాలి కేసీఆర్ గత ఎన్నికల్లో మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను తుచటప్పకుండా అమలు పరుస్తు మేనిఫెస్టోలో లేని ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి బంగారు తెలంగాణ వైపు అగుడులు వేస్తు బంగారు తెలంగాణ కోసం, ప్రస్తుతం జరుగనున్న ఎన్నికల్లో కేసీఆర్ పెట్టిన మ్యానిఫెస్టోలోని అంశంపై కేసీఆర్ భరోసా పేరుతో అవగాహన కలిపించాలని కారు గుర్తుకు ఓటు వేసి ఎర్రబెల్లి దయన్న భారీ మెజారిటే లక్ష్యం ప్రతి ఒక్క కార్యకర్త తన బాధ్యతగా తీసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ బోయినిపల్లి మనోహర్ రావు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బస్వ మల్లేశం, రైతు బంధు మండల అధ్యక్షుడు ఇదునూరి నర్సింహారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, మండల అధికార ప్రతినిధి సుడిగేల హనుమంతు, సీనియర్ నాయకులు మొలుగురి రమేష్,జెర్రిపోతుల సాయిలు, కారుపోతుల భిక్ష పతి,వివిధ గ్రామాల అధ్యక్షప్రధాన కార్యదర్శిలు సర్పంచ్, ఎంపీటీసీలు, యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యశ్వంతాపూర్‌లో సీనియర్ నాయకుల సమావేశం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ మండలం యశ్వంతాపూర్ గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులంతా సమావేశమయ్యారు. గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి కృష్ణ, యూత్ అధ్యక్షులు దూడల నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో బూతు కమిటీలను వేశారు. బుధవారం కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి గ్రామంలో ఇంటింటి ప్రచారం చేయనున్న దృష్ట్యా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మెరుగు బాలరాజు గౌడ్, సీనియర్ నాయకులు కట్ట కృష్ణ, కాముని శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, బడికె కృష్ణ స్వామి తదతరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగంపై అవగాహన

నవతెలంగాణ-గూడూరు

కొత్తగా ఓటు హక్కు పొందిన విద్యార్థులకు ఉద్యోగులకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు తాసిల్దార్ ఎమ్ అశోక్ కుమార్ మంగళవారం గూడూరు మండలంలో యంగ్ ఓటర్స్, ఎంప్లాయిస్ మీటింగ్‌లో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఓటు హక్కు వినియోగం మరియు సి- విజిల్ ప్రాముఖ్యత గురించి కొత్తగా ఓటు హక్కు పొందిన విద్యార్థులకు ఉద్యోగులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సమావేశ కార్యక్రమంలో ఎంపీడీవో రోజా రాణి, ఐకెపి ఎపిఎం, సీసీలు, కళాశాల ప్రిన్సిపాల్ సుమన్, లెక్చరర్లు, ఐకెపి సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

దాడులను సహించేది లేదు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

దాడులను సహించేది లేద ని బీఆర్ఎస్ జిల్లా నాయకులు, రైతు సమన్వయ సమితి అధ్యక్షు డు తోట వెంకన్న హెచ్చరించా రు. ఆయన మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో తమ పార్టీ నాయకునిపై దాడి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఒంటరిగా ఉన్న తనపై దాడి చేశారని పిట్టల నరేందర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. రాజకీయాలకతీతంగా కలిసి కట్టుగా ఉండాలే గానీ, దాడులకు పాల్పడితే ప్రతి దాడులు జరుగుతాయని అన్నారు. దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎన్నకూస రాంనర్సయ్య, లింగనబోయిన శ్రీనివాస్, గొడిశాల యాదగిరి, ఎర్రయ్య, లెనిన్, యార కొంరెల్లి, పిట్టల నాగరాజు, శోభన్ బాబు, షాబోద్దీన్, గొడుగు రాజు, పిట్టల గట్టయ్య పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
బుధవారం | నవంబర్ 08, 2023 | www.navatelangana.com

ముమ్మరంగా వాహనాల తనిఖీలు



నవతెలంగాణ-నల్లబెల్లి

ఎన్నికల సమయం దగ్గర పడుతున్న సమయంలో వాహనాల తనిఖీలను ముమ్మరం చేస్తున్నామని నల్లబెల్లి ఎస్ఐ నగేష్, బిఎస్ఎఫ్ సిబ్బంది అన్నారు. మండలంలోని బోల్లోనిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఎస్ ఎస్ టి చెక్ పోస్ట్ వద్ద మంగళవారం వాహనాల తనిఖీలను ముమ్మరం చేసి ఎవరి వాహనాలను వదలకుండా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ ఒడ్డి వాహనాన్ని తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో నల్లబెల్లి పోలీస్ సిబ్బంది, బిఎస్ఎఫ్ సిబ్బంది, ఇరిగేషన్ ఏఈ సారా ఫ్లోరెన్స్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పెద్దికే పట్టం కట్టాలి



నవతెలంగాణ-చెన్నారావుపేట

ఎమ్మెల్యే పెద్దికే దళితులు పట్టం కట్టాలని బీఆర్ఎస్ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు కల్లేపెల్లి సురేష్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పార్టీ కార్యాలయంలో నమిండ్ల సురేష్ అధ్యక్షతన నిర్వహించిన దళిత ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన ముఖ్య పాల్గొని మాట్లాడారు. దళిత బంధు ఏ రాష్ట్రంలో లేదని దళితులకి ఇంత గొప్ప అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్ కి ఎల్లప్పుడూ తెలంగాణ దళితులు రుణపడి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కోట దేవిడ్, అరేపల్లి బాబు, మైసి శోభన్, సాదు నర్సింగరావు, మాదాసి కుమారస్వామి,ఎదునూరి రమేష్, గోరకటి రాజ్ కుమార్, టేకుల స్వామి, కాడగండ్ల యాకయ్య, నర్మెట సాంబయ్య, పసునూరి యాకుబ్, కొమ్ముల బాలజోజి తదితరులు పాల్గొన్నారు.

గండ్రకు రెడ్డి సంఘం సంపూర్ణ మద్దతు



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని రెడ్డి కుల సంఘం సభ్యులు మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డిని భూపాలపల్లి పార్టీ కార్యాలయంలో కలిసి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. 210 మంది కుటుంబ సభ్యుల మద్దతు ఉంటుందన్నారు. నవంబర్ 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి రెడ్డి కుల సంఘం నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్, సోషల్ మీడియా కన్వీనర్ మామిడి అశోక్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గండ్ర గెలుపుకై ఇంటింటా ప్రచారం

సార్వత్రిక ఎన్నికల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి గెలుపు కోరుతూ బిఆర్ఎస్నాయకులు మంగళవారం ఇంటింటి ప్రచారం చేశారు. మండలంలోని మైలారం, పత్తిపాక, శాయంపేట గ్రా మాల్లో బీఆర్ఎస్ నాయకులు గడపగడపకు వెళ్లి తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. నవంబర్ 30న జరగనున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే గండ్రను భారీ మె జార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి నందం, పిఎసిఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, సర్పంచ్ లు చిట్టిరెడ్డి రాజిరెడ్డి, అరికిళ్ల ప్రసాద్, ఎంపిటిసి గడిపే విజయ విజయ్ కుమార్, చంద్రమౌళి, మాజీ ఎంపీపీ దైనంపల్లి స్వరూప బాబు, చింతల భాస్కర్, దాసరి సమ్మయ్య, నాయకులు శంకరాచారి, రాజేందర్, సాగర్, మచ్చయ్య, ప్రవీణ్, మోహన్ రెడ్డి, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలి




నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన నిరుద్యోగ యువతకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా అన్యాయం చేసిందని, నవంబర్ 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రభుత్వానికి తగినబుద్ధి చెప్పాలని కాకతీయ యూనివర్సిటీ జేఏసీ నాయకుడు దార సురేష్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో మంగళవారం ఏబిఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ నాగుల పవన్ కళ్యాణ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ రెండుసార్లు అధికారం చేపట్టినప్పటికీ నిరుద్యోగ యువత సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసి, ఇప్పటివరకు పరీక్షలు నిర్వహించకపోవడంతో కోచింగ్ తీసుకున్న యువకులు ఆత్మహత్యలు చేసుకోవడం జరుగుతుందని అన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామని మోసం చేశారని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మరోసారి ప్రజలను మోసం చేయడం కోసం ఓట్లు అడగడానికి వస్తున్నారని గ్రామాల్లో ఉన్న ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగ యువకులు అధికార పార్టీ నాయకుల మాటలు నమ్మవద్దని అన్నారు.

నిరుద్యోగ యువతకు మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీని ఓడించాలని కోరారు. దీనిపై అతిత్వరలో బస్సు యాత్ర చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కేయూ జేఏసీ నాయకులు మచ్చ పవన్ కళ్యాణ్, దూడపాక అశోక్, నవీన్, సల్మాన్, రజిని యాదవ్ పాల్గొన్నారు.

మండల స్థాయి కళా ఉత్సవ్ పోటీలు



నవతెలంగాణ-వేలేరు

సమగ్ర శిక్ష విద్యాశాఖ ఆదేశం మేరకు 9 ,10 ,11 ,12 తరగతి పాఠశాల విద్యార్థులకు మండల కేంద్రం వేలేరులోని జెడ్ పి హెచ్ ఎస్ వేలేరులో 2023 మండల స్థాయి కళా ఉత్సవ్ పోటీలు మండల విద్యాశాఖ అధికారి ఏ.వెంకటేశ్వర్లు, జడ్పిహెచ్ఎస్ వేలేరు హెచ్ఎం జి రాజన్నల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ విద్యార్థులలో నెలకొని ఉన్న కళా నైపుణ్యాలను ప్రోత్సహించడానికి పోటీలు నిర్వహిస్తున్నట్లు, మండల స్థాయి విజేతలను జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ పోటీలలో మండలంలోని ఉన్నత పాఠశాలలు జడ్పీహెచ్ఎస్ వేలేరు, ఎర్రబెల్లి, పీచర, టిఎస్ఆర్ఈఐఎస్ వేలేరు, కేజీబీవీ వేలేరు, సెంట్ ఫ్రాన్సిస్ తదితర పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ వేలేరు తెలుగు ఉపాధ్యాయులు పోతుల ఉమాదేవి, బొల్లం కుమారస్వామి, జెడ్పిహెచ్ఎస్ ఎర్రబెల్లి తెలుగు ఉపాధ్యాయులు కోటేశ్వర్, కేజీబీవీ ఉపాధ్యాయులు జశోదా, టిఎస్ ఆర్ఈఐఎస్ మ్యూజిక్ అండ్ ఆర్ట్ టీచర్ మానస, సెంట్ ఫ్రాన్సిస్ ఉపాధ్యాయులు సుజాత, సీఆర్పీ మొగిలిచర్ల శ్రీనివాస్ వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తూర్పులో స్వతంత్ర అభ్యర్థి సండ్ర జాన్సన్ నామినేషన్

నవతెలంగాణ-వరంగల్

జీడబ్ల్యుఎంసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో మంగళవారం తూర్పులో శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థిగా సండ్ర జాన్సన్ మంగళవారం ఆర్వో షేక్ రిజ్వాన్‌బాషాకు నామినేషన్ దాఖలు అందజేశారు.

బెల్టుషాపుల్లో పోలీసుల తనిఖీలు

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండ మండలం వెంకటా పురం గ్రామంలో అక్రమంగా మద్యం బెల్టుషాపు నిర్వహిస్తున్న షాపులో పోలీసులు తనిఖీలు చేపట్టి మద్యంను పట్టుకున్నట్లు నెక్కొండ సీఐ హతిరామ్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం వెంకటాపురం గ్రామానికి చెందిన కొండపల్లి వెంకటయ్య తన దుకాణంలో అక్రమంలో మద్యం నిల్వచేసి విక్రయిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు ఎస్సై జానీపాష తనిఖీలు చేపట్టినట్లు చెప్పారు. ఈ తనిఖీలో రూ.10వేల మద్యం పట్టుకున్నట్లు చెప్పారు. మద్యం స్వాధీనం చేసుకో వడంతోపాటు నిందితుడిపై కేసు నమోదు చేసామన్నారు.

దోచుకోవడానికి రాలేదు.. సేవ చేసేందుకు వచ్చా



నవతెలంగాణ-ఆత్మకూర్

సిట్టింగ్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి లాగా గుట్టలను, చెరువులను, సహజ వనరులను దోచుకోవడానికి రాలేదని.. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో నియోజకవర్గ ప్రజలను అభివద్ధి చేస్తూ స్వచ్ఛందంగా సేవ చేయడానికి వచ్చానని బిజెపి అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ అన్నారు.మంగళవారం నామినేషన్ వేసిన అనంతరం మొదటిసారి ఆత్మకూర్ మండలం కటాక్షపూర్ గ్రామానికి వచ్చి లాంఛనంగా ప్రచారాన్ని ప్రారంభించారు.డాక్టర్ కాళీ ప్రసాద్ మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ వర్గాలపై ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేపిస్తున్న దాడులు దౌర్జన్యాలను చూసి మనసు చెలించి నిరుపేదలకు అండగా నిలవాలని బిజెపి అభ్యర్థిగా బరిలో నిలిచానన్నారు. నియోజకవర్గంలో 10 ఏళ్లు గడిచిన కూడా డబుల్ బెడ్రూమ్ ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి,దళిత బంధు,బీసీలకు బీసీ బంధు ఇవ్వకుండా మోసం చేసిన నీచుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని మండిపడ్డారు.ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న మరో దౌర్భాగ్యుడు చల్లా ధర్మారెడ్డి నియోజకవర్గాన్ని అభివద్ధి చేయడం మరచి తన స్వార్థం కోసం కాంట్రాక్టులు చేసి బినామీల పేర్లతో నాసిరకం పనులు చేసి కోట్లాది రూపాయల దోచుకున్నారని అన్నారు. అహంకారంతో ఎంపీపీ, జడ్పి టిసి, ఎంపిటిసి లను, సర్పంచులను, స్థానిక ప్రజాప్రతినిధులను అవమానపరుస్తుండడంతోనే భరించలేక పదవులకు రాజీనామాలు చేసి చల్లా ధర్మారెడ్డికి బుద్ధి చెప్పాలని ఇతర పార్టీలలో చేరుతున్నారని అన్నారు.ఓట్లు కొనేందుకు నోట్లు ఇస్తారు అవి తీసుకుని బిజెపికి ఓట్లు వేయాలన్నారు. నేను మీ కుటుంబ సభ్యునిగా సేవ చేసి మీ రుణం తీర్చుకుంటానని డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ అన్నారు.

ప్రముఖ న్యాయవాది ఆత్మకూర్ మాజీ జెడ్పిటిసి తింగిలికారి సత్యనారాయణ బీజేపీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరగా ఆయనకు పార్టీ కండువా కప్పి డాక్టర్ కాళీ ప్రసాద్ స్వాగతించారు. ఈ ప్ర చార కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పి జయంత్ లాల్, ఆర్టిఐ జిల్లా కన్వీనర్ ఎదులాపురం శ్రవణ్ కుమార్, ఎంపీటీసీ బయ్య రమా-రాజు,మండల ప్రధాన కార్యదర్శులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి,బలవంతుల రాజు, బీజేవైఎం మండల అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, వంగాల బుచ్చిరెడ్డి,మాడిశెట్టి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

బలహీన వర్గాలకు బీజేపీ పెద్దపీట

దామెర : మంగళవారము బడుగు బలహీన వర్గాలకు మహిళలకు పెద్దపీట వేస్తున్న ది బిజెపి ప్రభుత్వమేనని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెసరు విజయచందర్ రెడ్డి అన్నారు. దామెర మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ పరకాల ని యోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లిన బిజెపికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నా రని ఈ ఎన్నికలలో బిజెపిని ప్రజలు గెలిపిస్తారని ఆయన అన్నారు. తదనంతరం వీరందరూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ వస్తున్న బీసీల ఆత్మగౌరవ సభకు తరలివెళ్లారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు కొండి జితేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు జంగిలి నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజకుమార్' గన్ను సతీష్ 'పిఎసిఎస్ డైరెక్టర్ రతన్ 'ఈసం రమణారెడ్డి పాల్గొన్నారు.

వందరోజుల్లో గ్యారెంటీ పథకాలు అమలు : జీఎస్ఆర్



నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోలో 6 గ్యారంటీ పథకాలను అధికారం చేపట్టిన 100 రోజుల్లో అమలు చేస్తామని టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని అప్పయ్యపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు బొంతల కుమారస్వామి, మడతలపాటి వీరన్న, నాయకులు బొంతల శ్రీనివాస్, కమలాపురం రామారావు తో పాటు మరికొంతమంది మంగళవారం జిఎస్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిఎస్ఆర్ మాట్లాడుతూ 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలోనే నిరుపేదలకు న్యాయం జరిగిందన్నారు. తెలంగాణ సీఎం కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. ప్రజలను ప్రలోభ పెట్టి ఓట్లు దండుకోవడానికి అధికారపార్టీ నాయకులు గ్రామాల్లోకి వస్తున్నారని వారిని ప్రజలే ప్రశ్నించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, నాయకులు చిందం రవి, మారపల్లి రవీందర్, కట్టయ్య, రాజు, రాజేందర్, చింతల రవిపాల్, బాసాని శంకర్, డిటి రెడ్డి, నిమ్మల రమేష్, దుబాసి కష్ణమూర్తి, వడ్డేపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

తండ్రి గెలుపు కోరుతూ... కూతురు ప్రచారం

ఈనెల 30న జరగానున్న సార్వత్రిక ఎన్నికల్లో భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు గెలుపు కోరుతూ ఆయన కూతురు గండ్ర అనూష ఇంటింటి ప్రచారం నిర్వహించింది. మండలంలోని కొప్పుల గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత రెండు పర్యాయాలు ఎన్నికలలో తన తండ్రి ఓటమిపాలైనప్పటికీ నిరుత్సాహ పడకుండా, పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కషి చేశారని, ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలపై ధర్నా కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు.

ముళ్ల పొదల తొలగింపు



నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని మనుగొండ నుం డి గంగాదేవి పల్లి గ్రామానికి పోయే దారికి చుట్టూ ముళ్లపోదలు ఉండడంతో రైతులు ప్రయాణికులు పోవడానికి ఇబ్బంది పడుతూ మనుగొండ ఎంపీటీసీ రడం శ్రావ్య-భరత్ దృష్టికి తీసుకుపోగా వారు స్పందిస్తూ తమ సొంత ఖర్చులతో డోజర్ సహా యంతో ముండ్లపోదలను తొలగించారు, గ్రామస్తులు ఎంపీటీసీ శ్రావ్య-భరత్ కృతజ్ఞతలు తెలిపారు.

చదువు, కళారంగంలో రాణించాలి



నవతెలంగాణ-చెన్నారావుపేట

విద్యార్థులు చదువుతోపాటు కళాత్మక రంగంలో రాణించాలని మండల కళా ఉత్సవం కమిటీ ఇంచార్జి మానుపాటి పాపమ్మ సూచించారు. మండల పరిధిలోని కేజీబీవీ పాఠశాలలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ జ్యోతి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మండల స్థాయి కళా ఉత్సవం పోటీలను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మానుపాటి పాపమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మండలంలోని అన్ని యాజమాన్య పాఠశాలలో చదువుతున్న 9,10,11,12 తరగతుల విద్యార్థులు పోటీలకు పాల్గొని కళా ఉత్సవంలో 10 అంశాల పై పోటీలను నిర్వహించామన్నారు. గాత్రసంగీతం, జానపదం,వాయిద్య సంగీతం నత్యాలు,విజువల్ ఆర్ట్స్, శాస్త్రీయ నత్యాలు, ఇండిజీనస్ గేమ్స్,డ్రాయింగ్ ,నాటికలు మొదలైన అంశాల నుండి ఒక్కొక్క విభాగం నుండి ఒక్కొక్కరు పాల్గొనాలని తెలిపారు. మండల స్థాయిలో గెలుపొందిన కళాకారులు జిల్లా స్థాయిలో 9,10 తేదీల లో కళా ఉత్సవం పోటీల నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాపయ్యపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రభాకరరావు , ఉపాధ్యాయులు పోలేపల్లి రవి,సంతోష్ కుమార్,ఎర రవీందర్, సరితా, శైలజ, తేజస్విని, మాధవి, వెంకటేశ్వర్లు, సజన, దేవిక, ఇందిర, ఎంఆర్సి సిబ్బంది అశోక్, స్వప్న, సిఆర్పీ లు సంపత్, స్వామి, బాలు, శిల్ప, హేమాలత తదితరులు పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభను విజయవంతం చేయండి

- ప్రొఫెసర్ తాళ్లపల్లి మనోహర్ మాదిగ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నవంబర్ 11న హైదరాబాద్ లో జరగబోయే మాదిగల విశ్వరూప మహాసభకు ప్రొఫెసర్లు, మేధావులు మాదిగ ఉద్యోగస్తులు, విద్యార్థులు ఉపకులాల విద్యార్థులు సమాజంలో ఎస్సీ వర్గీకరణకు న్యాయబద్ధమైన పోరాటానికి సంఘీభావం ప్రకటిస్తున్న ప్రతి ఒక్కరు హాజరై సభను విజయవంతం చేయాలని ప్రొఫెసర్ తాళ్లపెల్లి మనోహర్‌మాదిగ పిలుపునిచ్చారు. కాకతీయ యూనివర్సిటీలో మానవీయ శాస్త్ర భవనం సెమినార్ హాల్లో మాదిగ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ సంకినేని వెంకట్ మాదిగ అధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ తాళ్లపల్లి మనోహర్ మాట్లాడుతూ మాదిగ ఎస్సీ వర్గీకరణ లేకపోవడం వలన మాదిగ, మాదిగ ఉపకులాలకు అన్యాయం జరుగుతుందన్నారు. సాంఘిక, సంక్షేమ, విద్య, వైద్య, ఆర్థిక రంగాల్లో మాదిగ, మాదిగఉపకులాలకు అన్యాయం జరుగుతుదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీల వర్గీకరణ బిల్లు ఆమలు చేయాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగ జాతి భవిష్యత్తు కోసం ప్రతీ యూనివర్సిటీ నుండి పెద్దఎత్తున తరలిరావాలని కోరారు.

ఈ సమావేశంలో ప్రొఫెసర్ కనకరత్నం మాదిగ, ప్రొఫెసర్ రాజుకుమర్ మాదిగ, ప్రొఫెసర్ శ్రీనివాస్ మాదిగ, ఒంటేరు రవిందర్ మాదిగ, రమేష్ మాదిగ, డాక్టర్ బిక్షపతి మాదిగ, డాక్టర్ లింగయ్య మాదిగ, డాక్టర్ సంజీవ్ మాదిగ, డాక్టర్ మోహన్ మాదిగ, డాక్టర్ చంద్రమౌళి మాదిగ, డాక్టర్ నాగేశ్వర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : ఈనెల 11న హైదరాబాదులోని పెరేడ్ గ్రౌండ్లో నిర్వహిస్తున్న మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఎంఎస్పి తూర్పు ఇంచార్జ్ ఈర్ల కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను మధుకర్ లు పిలు పునిచ్చారు. మంగళవారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ వద్ద హమాలీ కార్మికులచే,గిర్మాజిపేటలో పారిశుద్ధ్య కార్మికులచే విశ్వరూప మహాసభ కరప త్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈర్ల కుమార్, జన్ను మధుకర్ లు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ద్వారానే మాదిగ, మాదిగ ఉపకులాలకు న్యాయం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు కల కోట గిరి, గంగారపు మల్లన్న, కన్నూరు శేఖర్, మాసాని భాస్కర్, జన్ను ప్రవీణ్, సుజాత, బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగం పై అవగాహన

నవతెలంగాణ-పర్వతగిరి

ఎన్నికల నియమావళి, ఓటు హక్కు వినియోగంపై మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సహకారంతో మహిళా సంఘాల ప్రతినిదులకు, గ్రామా సంఘాల కార్యకర్తలకు, ప్రాజెక్టు సిబ్బందికి, దివ్యాంగులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా జిల్లా నోడేల్ ఆఫీసర్ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గొట్టే శ్రీనివాస్, వర్ధన్నపేట నియోజకవర్గం నోడేల్ ఆఫీసర్ శ్రీదేవి, అడిషనల్ నోడల్ ఆఫీసర్ రంగయ్య, ఎంఈవో సిహెచ్.సత్యనారా యణరావులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ ఆఫీసర్ గొట్టే శ్రీనివాస్ మాట్లాడుతూ నవంబర్ 30 వ తేదిన జరిగే ఎన్నికలో పోలింగ్ 100 శాతం నమోదు అయ్యే విధంగా ప్రతి ఒక్కరు సామజిక బాధ్యత గా తీసుకోని కషి చేయాలని తెలిపాటు. ఈ సారి జరిగే ఎన్నికలో దివ్యాంగులు, వద్దులు, దీర్ఘకాళిక వ్యాది బారినపడిన వారు వారి ఓటు హక్కును మరింత సులబంగా వినియోగించుకోవడానికి జాతీయ ఎన్నికల కమిషన్ చాలా సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు. నిస్సహాయక వర్గానికి సంబంధించి ఏ ఒక్కరు కూడా ఎవరి మీద ఆదరపడకుండా, ప్రభుత్వం కల్పిస్తున్న వసతులతో స్వేచ్ఛ గా ఓటు హక్కు ను వినియోగించుకోవాలని చెప్పారు. ఎలక్షన్ కమిషన్ ద్వారా నిస్సహాయక వర్గానికి, నడవలేని వారికి, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఉచిత రవాణా పొందడానికి, ప్లే స్టోర్ ద్వారా సాక్ష్యం ఈసిఐ యాప్‌ని డౌన్లోడ్ చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.

అలాగే ప్రాజెక్టు సిబ్బంది, ప్రభుత్వ సేవకులు గా ఉన్న వారందరూ ఎలక్షన్ కోడ్ నియమావళి ని పాటించ వలసిందిగా ప్రతి ఒక్కరు సమన్వయంగా పని చేస్తూ ఇక్కడ తెలుసుకున్న విషయాలను ప్రజలకు తెలియజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో మండల సమాఖ్య ఏపీఎం తోటకూరి కష్ణమూర్తి, మండల సమాఖ్య అధ్యక్షురాలు నాగమణి, ఎంఎస్ఓబి, వివిధ గ్రామాల ఈసి సభ్యులు సీసీలు కాంతయ్య, రమాదేవి సుధాకర్, వీఓఏలు మండల సమాఖ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



స్వార్థపరుడు చల్లా అధర్మారెడ్డి : కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి



నవతెలంగాణ-ఆత్మకూర్

పరకాల నియోజకవర్గంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఓట్లతో అందలమెక్కి తన స్వార్థం కోసం ఓట్లు వేసిన నిరుపేదలపై దాడులు, దౌర్జన్యాలు చేస్తున్న అధర్మారెడ్డి అహంకారాన్ని భరించలేకనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎంపీపీ, జడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.మంగళవారం ఆత్మకూర్ మండలం గూడెప్పాడ్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ బీరం సునంద సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ మాజీ వైస్ ఎంపీపీ జనగం శ్రీలత రాజు గౌడ్ తొ పాటు టిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నేతలు, కార్యకర్తలు పరకాల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో హన్మకొండ లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. మాజీ వైస్ ఎంపీపీ జనగం శ్రీలత రాజు గౌడ్ మాట్లాడుతూ సిట్టింగ్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అరాచకాలు, దాడులు, దౌర్జన్యాలు, అవినీతి, అక్రమాలను లేకుండా చేయాలని రేవూరి ప్రకాశ్ రెడ్డి ని కోరారు. ఈ సందర్భంగా పార్టీల చేరిన వారందరితో ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గ ప్రజలందరినీ గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటానని దాడులు దౌర్జన్యాలు చేస్తున్న ధర్మారెడ్డి అడ్రస్ లేకుండా చేస్తానని ప్రజలకు భరోసనిచ్చారు. మీ కుటుంబ సభ్యునిగా ఉంటూ సేవ చేస్తానన్నారు. ధర్మారెడ్డి దోపిడి, కబ్జా చేసిన ప్రభుత్వ భూములను నిరుపేదలకు పంచుతానని భరోసానిచ్చారు.

నీరుకుళ్ళ బీఆర్ఎస్ నుంచి భారీ చేరికలు

బిఆర్ఎస్ పార్టీ నుంచి నీరుకుళ్ళ గ్రామానికి చెందిన పలువురు నాయకులు, గౌడ సంఘం కుల పెద్ద మనుషులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి గెలుపు కోసం పనిచేస్తామని. మా గౌడ సంఘం సంపూర్ణ మద్దతు కాంగ్రెస్ పార్టీకే ఉంటుందని మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు అర్షం వరుణ్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ ప్రకాష్ రెడ్డి పార్టీ కండువా కప్పి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో గూడెప్పాడ్ ఎంపిటిసి బీరం రజనీకర్ రెడ్డి, ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ గౌడ్, జెడ్పిటిసి కక్కేర్ల రాధిక రాజు గౌడ్, పాక్స్ వైస్ చైర్మన్ జనగం ప్రభాకర్ గౌడ్, అర్షం కుమార్, వార్డు సభ్యులు ఓరుగంటి కర్ణాకర్ రెడ్డి, జిల్లా నాయకులు అర్షం రాజుకుమార్, చిదిరాల శ్రీనివాస్ రెడ్డి, జనగాం కష్ణమూర్తి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి జోరుగా చేరికలు

నెక్కొండ : మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీలో జోరుగా చేరికలు సాగాయి. నెక్కొండ పట్టణంలో యాదవ, గౌడ, మున్నూరుకాపు సంఘాల నాయకులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మంగళవారం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా దొంతి పార్టీలో చేరినవారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో రాజాలు, బుచ్చిరాములు, బిక్షపతి, సుధాకర్, రమేష్, మల్లయ్య, కు మారస్వామి, అయిలయ్య, వీరయ్య, రాజు, కార్తీక్ తదితరులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల, పట్టణ అధ్య క్షులు బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్, నాయకులు హరీష్‌రెడ్డి, రఘు, సాయి క్రిష్ణ, చల్లా శ్రీపాల్‌రెడ్డి, చెన్నకేశవులు, సుబ్బారెడ్డి, శివకుమార్, సుధాకర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, ప్రశాంత్, రాము, దిలీప్, భానుప్రకాష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీకేఎంయు జాతీయ కార్యవర్గ సభ్యులుగా వెంకట్రాములు



నవతెలంగాణ-హన్మకొండ

బీహార్ రాష్ట్రం పాట్నా లో ఈనెల 2 నుండి 5 వరకు జరిగిన భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ 15వ మహాసభలో తాటిపాముల వెంకట్రాములు జాతీయ కార్యవర్గ సభ్యులుగా నాలుగవసారి ఎన్నికైనారు. వీరిఎన్నికపట్లపలువురు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలి య చేశారు. విద్యార్థి, యువజన రంగాలలో వివిధ బాధ్యతలను నిర్వహించిన వెంకట్రాములు సిపిఐ వరంగల్ ఉమ్మడి జిల్లాకార్యదర్శిగా,రాష్ట్రకార్యవర్గసభ్యులుగా ,వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలను ఎంతో సమర్థవంతంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా వెంకట్రాములు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను మహాసభలో చర్చించి వాటి సాధనకు పోరాటకార్యక్రమాన్నిరూపొందించడం జరిగిందన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
బుధవారం | నవంబర్ 08, 2023 | www.navatelangana.com

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-నడికూడ



మండలంలోని వెంకటేశులపల్లి, నార్లపూర్ గ్రామాలలో మహిళా సమాఖ్య సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏవో శ్రీనివాస్, ఏపీఎం రమాదేవిలు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు అహర్నిశలు కష్టపడి పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. మొదటి రకం వరి ధాన్యానికి రూ.2203, రెండవ రకానికి రూ.2183 చొప్పున ప్రభుత్వమే నేరుగా రైతుల ఖాతాలో వేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సి సి రేణుక, ఏఈఓ కళ్యాణి, వివో చైతన్య, వెంకటేశ్వర్ల పల్లి పద్మ, వంగ సుమలత, ఎండి.సఫియా బేగం, వివో శివాజీ, నార్లాపూర్ బత్తిని రాధిక, బైరగోని మాలతి, నాగపురి సరిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుని కుటుంబానికి ఆర్థిక చేయూత



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధి 45వ డివిజన్లో పారిశుద్ధ కార్మికుడుగా విధులు నిర్వర్తిస్తున్న కొలిపాక శివరాజు మృతి చెందిన విషయం తెలుసుకుని తెలంగాణ బహుజన మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మతుడి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈ సంఘం జిల్లా అధ్యక్షుడు వక్కల రామసాగర్ మాట్లాడుతూ ఇటీవల 452 నియమించిన పారిశుద్ధ్య కార్మికుల ఉద్యోగాలలో పారిశుధ్య కార్మికుడిగా నియమించ బడ్డాడని. ఉద్యోగం వచ్చిన ఆనందం తీరకముందే శివరాజుకు అకాల మరణం సంభవించడం వలన ఆ కుటుంబానికి తీరని శోకం ఎదురైందని అన్నారు. మృతి చెందిన కుటుంబానికి అండగా సంఘం ఎప్పుడు తోడు ఉంటదని అన్నారు.మతుడి కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ సూపర్ వైజర్ భాస్కర్ , సానిటరీ ఇన్స్పెక్టర్ యాదయ్య, యూనియన్ నాయకులు వక్కల యాజీన్, లింగాల ప్రియాంక, అవినాష్, స్వర్ణలత, ప్రశాంత్, సందీప్, నవీన్, కార్తిక్, జవాన్ యాదగిరి,శివ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చిత్రలేఖన జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

నవతెలంగాణ-కాశిబుగ్గ



కాశిబుగ్గకు చెందిన శ్రీ సాయి విజ్ఞాన భారతి పాఠశాలకు చెందిన కందగట్ల వర్ధన్ చిత్రలేఖన జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్ రెడ్డి మాట్లాడుతూ బాలల దినోత్సవం సందర్భంగా మంగళవారంవిద్యాశాఖ నిర్వహిస్తున్న సాంస్కృతిక కళా నైపుణ్యాలలో భాగంగా ఖిలావరంగల్ మండలం శంభునిపేట ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి చిత్రలేఖన పోటీలలో తమపాఠశాలకు చెందిన విద్యార్థి కందగట్ల వర్ధన్ మొదటి బహుమతి సాధించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా వర్ధన్ ను పాఠశాల కరస్పాండెంట్ శశిధర్‌రెడ్డితో పాటు డైరెక్టర్లు రోజా రెడ్డి, సంధ్యారాణి, ఉపాధ్యాయులు అభినందించారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ పరిధిలోని మొగిలిచర్ల గ్రామానికి చెందిన చింతం కోటేశ్వర్ మంగళవారం మరణించారు. కాంగ్రెస్ పార్టీ పరకాల అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు డివిజన్ అధ్యక్షుడు ఎలగొండ ప్రవీణ్ చింతం కోటేశ్వర్ మతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బెజ్జల కుమారస్వామి, పత్తిపాక తిరుపతి, వనపర్తి కట్ట స్వామి, కిషన్, కుమారస్వామి, కనకయ్య, కొమురయ్య, సూరయ్య, రమేష్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-మట్టెవాడ

11న పరేడ్ గ్రౌండ్ లో లక్షలాది మందితో మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు పల్లె ఉదయ్ మాదిగ కోరారు. మంగళవారం ఎంజీఎం హాస్పిటల్ వరంగల్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ విభాగం మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జాతిఉన్నతి కోసం నవంబర్ 11న హైదరాబాదులో జరగబోయే విశ్వరూప మహాసభ ఎంతో కీలకమైనదని అందుకు ప్రతి ఒక్క ఎంప్లాయ్ తమ కుటుంబం తో విచ్చేసి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జన్ను ఆనంద్ మాదిగ, నక్క రాజు మాదిగ, రేణుకుంట్ల నెల్సన్‌మాదిగ, మంద సుమలత మాదిగ, నమిండ్ల సంపత్‌మాదిగ, కుమ్మరి రాధామాదిగ, ధూపాకిఅశోక్ మాదిగ, అక్కినపల్లి సుమన్‌రాజ్ మాదిగ, రితిక ప్రేమలత మాదిగ, అంబాల చంద్రకళ మాదిగ, రాజేష్ మాదిగ, బాబు మాదిగ , వినోద మాదిగ తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ వేసిన పగడాల కాళీ ప్రసాదరావు

నవతెలంగాణ-పరకాల



పరకాల బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ కాళి ప్రసాద్ రావు నామినేషన్ వేశారు. మంగళవారం వరంగల్ భద్రకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పరకాల ఆర్డీఓ కార్యాలయంలో మొదటిసెట్ నామినేషన్ సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎ పుట్టి పెరిగిన బిడ్డగా మీ అందరికీ ముం దుకు వస్తున్నానని, ఒక బీసీ బిడ్డగా బిజెపి నుండి పోటీ చేస్తున్నానని, ఇద్దరు బడా కాంట్రాక్టర్లను ఢీకొనాలంటే మీ అందరి ఆశీస్సులు ఉండాలని కోరారు. పరకాలకు సేవ చేసే లక్ష్యంతో ముందుకు వస్తున్నాను. ప్రతిఒక్క రు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంత్ లాల్, సీనియర్ నాయకులు దుబాసి వెంకటస్వామి, జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న, పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శులు గాజుల నిరంజన్, కుక్కల విజయకుమార్, కిసాన్ మోర్చా అధ్యక్షులు ఆకుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలు అభివృద్ధి చేసి హక్కుతో ఓట్లడుగుతున్నా : ఎమ్మెల్యే పెద్ది

నవతెలంగాణ-నెక్కొండ

సీఎం కేసిఆర్ నేతృత్వంలో నర్సంపేట నియోజకవర్గంకు అన్నిరంగాల్లో ఐదేళ్లలో చేపట్టిన అభివృద్ధి ప్రజలకు చూపుతూ ఓట్లడిగేందుకు మరోసారి మీముందుకు వచ్చానంటూ ప్రచారం నిర్వహించారు. నర్సంపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి. నెక్కొండ మండలంలోని రామన్నకుంటతండా, టేకులకుంటతండా, అమీన్‌పేట, ఫణికర, దీక్షకుంట, దేవునితండా, సీతారాంపురం, హరిచంద్రుతండా, ముదిగొండ, వాగ్యానాయక్‌తండా, బంజరుపల్లి, గొల్లపల్లి, చంద్రుగొండ గ్రామాల్లో పెద్ది సుదర్శన్‌రెడ్డి మంగళవారం ఊరురా ఎన్నికల ప్రచారంలో భాగంగా కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలంటూ ప్రచారం నిర్వహించారు.ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలోని ఏ నియోజకవర్గంలో చేపట్టని అభివృద్ధి ప్రజలకు అందజేసి, ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతి ఇంటికి చేర్చడంలో సఫలీకృతమయ్యానన్నారు. రాష్ట్రంలో కాళేశ్వరంతో కేసిఆర్ ప్రతి గ్రామ రైతు పంటలకు నీరందించే బృహత్కర పథకానికి శ్రీకారం చుడితే పాకాల-జూరాలతో రైతన్న కాలుకడిగానన్నారు. మునుపెన్నడూ చరిత్రలోని విధంగా పథకాలను అమలు చేస్తూనే సీఎం కేసిఆర్ నేతృత్వంలో తండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తించి ఆ గ్రామాల సమగ్రాభివృద్ధి దిశగా పక్కా



ప్రణాళికలతో ప్రభుత్వం పాటుపడుతుందన్నారు.

గ్రామాల ను నియోజకవర్గంలో ఏ ఊర్లో, ఏ ఇంటింటలో వ్యక్తికి ఏం కావాల్లో తెలిసిన వ్యక్తిగా, కరోనా మహమ్మారి సమయంలో దగ్గరుండి నియోజకవర్గంతోపాటు సమీప మండలాలకు ప్రజలకు సేవలందించిన విషయాన్ని గుర్తు చేశారు. కరోనా కాలంలో పారిపోయిన పోటీదారులు నేడు మాయమాటలతో ఎన్నికల్లోకి వస్తున్నారన్నారు. ఇరిగేషన్ సర్క్యూట్ మీద కనీస అవగాహన లేని నాయకులు వ్యవసాయంపై మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థులకే గ్యారంటీలేదని ఆ పార్టీ పథకాలకు మరేనుండి గ్యారంటీ చేకూరుతుందన్నారు. మరోవ్యక్తి ఎన్నికలొస్తేనే నియోజకవర్గంలో కానవస్తాడని, నేడు నర్సంపేటనుండి మరోచోటికి పారీపోవడం జరిగిందన్నారు. ఈ ప్రాంత రైతన్నల, ప్రజాఅభివృద్ధికై అహర్నిశలు శ్రమిస్తున్న తనకు మరోసారి అవకాశామిచ్చి కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో రైతులు తుపాను సమయాల్లో నష్టపోతే నష్టానికన్నా ఎక్కువ మొత్తంలో పరిహారాలందించి ఆదుకుని,రూ.75 కోట్లతో వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను రైతులకు 50 శాతం సబ్సిడితో అందించామన్నారు. ఈ నియోజకవర్గంలో మరెన్నో చేయాల్సిన పనులున్నాయని, ఆ పనులు సీఎం కేసిఆర్ హయాంలో పూర్తిచేస్తామన్నారు.

కార్యక్రమాల్లో జెడ్పిటిసి సరోజనహరికిషన్, ఎంపీపీ జాటోత్ రమేష్,మండల పార్టీ అధ్యక్షులు సూరయ్య, సొసైటీ ఛైర్మన్లు మారం రాము, జలగం సంపత్‌రావు, గంట దామోదర్‌రెడ్డి, సర్పంచ్‌లు రవీందర్, విజయప్రతాప్, విజయమోహన్‌రెడ్డి, సురేందర్, చంద్రమౌళి, వీరునాయక్, శైలజప్రభాకర్, హరికిషన్, స్వరూపరవి, విజయవెంకన్న, రాజమ్మ, నాయకులు రమేష్‌యాదవ్, రవీందర్‌రెడ్డి, సోమయ్య, చెన్నకేశవరెడ్డి, ఉపసర్పంచ్ వీరభద్రయ్య, యాసం బాలక్రిష్ణ, శివకుమార్, రవీందర్, నరేందర్‌రెడ్డి, కుమారస్వామి, శ్రావణ్, రాజు, పార్టీ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌కు దూరంగా ఉండాలి : డీఎంహెచ్‌వో

నవతెలంగాణ-మట్టెవాడ

మారుతున్న జీవనశైలి, ఒత్తిడి,వ్యాయామ లోపం, చెడు అలవాట్ల కారణంగా క్యాన్సర్ కేసులు ఎక్కువ నమోదు అవుతున్నాయని హనుమకొండ డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు అన్నారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం స్వీప్ ఓటర్ల అవగాహన కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ, లయన్స్ క్లబ్ ఆఫ్ భీమారం భాగస్వామ్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి పరీక్షలు, పండ్ల పంపిణీ, క్యాన్సర్ అవగాహన, ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు.డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ఎండి.యాకూబ్‌పాషా వివిధ రకాల క్యాన్సర్ల గురించి వివరించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి డిఎంఅండ్‌హెచ్ఓ మాట్లాడుతూ ప్రజలు జీవన శైలి మారడంతో పాటు శారీరక శ్రమ తగ్గించుకొని ధూమపానం,గుట్కా,పాన్ పరాకులు, దురలవాట్లకులోను అవడం వల్ల క్యాన్సర్ బారిని ప డుతున్నారన్నారు. క్యాన్సర్ నిర్ధారణ కోసం అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహి స్తున్నామని, ప్రజలు తమ ఆరోగ్యం పట్ల తగు జాగ్ర త్తలు తీసుకోవాలన్నారు. నడక తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించు కోవాలన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ భీమారం నుండి ఆ రుట్ల వేణుగోపాల్ ఓటు ప్రాధా న్యతను వివరించి ఓటుహక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఓటు హక్కును నియోగించుకోవాలని ఓటు వజ్ర ఆయుధం అని ప్రజాస్వామ్యానికి బలమైన పునాదిని ఇస్తునందన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌ జన్య, సుధాకర్ జిల్లా మాస్ మీడియా అధికారి వి.అశోక్‌రెడ్డి, ఆప్తాలమిక్ అధికారి మల్లారెడ్డి, సిహెచ్ఓ టి.మాధవరెడ్డి, హెల్త్ సూపర్వైజర్ బాబు, హెల్త్ అ సిస్టెంట్ లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా యువత ముందుకు రావాలి

- వర్ధన్నపేట కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్.నాగరాజు





నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మండలం ల్యాబర్తిలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్.నాగరాజు మంగళవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు గ్రామంలో అడుగు పెట్టారు. పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గ్రామంలో అడుగుపెట్టగానే పార్టీ శ్రేణుల్లో రెట్టింపు ఉత్సాహంతో ముందుకు సాగారు. దశాబ్దకాలంగా నియోజకవర్గంలో అధికార పార్టీకి సరైన ఎమ్మెల్యే అభ్యర్థి లేరన్న నిరాశనిస్పృహలతో ఉన్న కార్యకర్తల్లో గెలుపు ఆశలు చిగురించాయి. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన రోడ్ షోలో ఎమ్మెల్యే అభ్యర్థి నాగరాజు కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొని కార్యకర్తల్లో సంతోషాన్ని నింపారు. గ్రామంలోకి వచ్చిన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నాగరాజుకు యువనాయకులు, పార్టీ శ్రేణులు పూలమాల వేసి పూలవర్షంతోనే స్వాగతం పలికారు. ముందుగా గ్రామంలో సీనియర్ నాయకుడు డాక్టర్ పెరుమాండ్ల రామక్రిష్ణతో కలిసి డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం గ్రామంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులనుద్దేశించి నాగరాజు మాట్లాడుతూ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రజలందరు ధీమాతో ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే ఓటు వేసేందుకు ఉత్సాహంతో ఉన్నారన్నారు. ప్రజా దీవెనలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కాంగ్రెస్ అధినేత్రి ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీములను ప్రజలకు అందించేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. ల్యాబర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు భాస్కర్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి స్వాగతించారు.

ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజిరె డ్డి, సీనియర్ నాయకులు నారుకుడు వెంకటయ్య, జక్కీ శ్రీకాంత్, చిలుముల భా స్కర్, చేరాలు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, ప్రజాప్రతి నిధులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సెల్ అధ్యక్షులు, నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు....

మండలంలోని చెన్నారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి పెద్ద ఎత్తున పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన 73మంది నాయకులకు, కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి నాగరాజు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలు భవిష్యత్తులో మంచి గుర్తింపు ఉంటుందని, అంతేకాకుండా వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను గడపగడపకు ప్రచారం చేసి ఓటర్లను చైతన్యపర్చాలన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిలో దొమ్మటి సరోజన, జనగాం లక్ష్మి, జనగాం కవిత, కత్తుల దూడమ్మా, కత్తుల రాజయ్యతో పాటు పలువురు చేరగా ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల కాంగ్రెస్‌పార్టీ యూత్ అధ్యక్షులు బర్ల సతీష్, వర్ధన్నపేట మండల ప్రధాన కార్యదర్శి బర్ల సహదేవ్ (అడ్వకేట్) గ్రామ పార్టీ అధ్యక్షులు కల్లెపు రాజు, గ్రామ మాజీ సర్పంచ్, ఎంపీటీసీ బర్ల బాబు, పెండ్యాల బిక్షపతి, జనగాం చిన్న మల్లయ్య, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కేఆర్.నాగరాజు గెలుపుకు కృషి చేయాలి

పర్వతగిరి : వర్ధన్నపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్.నాగరాజు గెలుపు కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరుతూ మండలంలోని ఏనుగల్లు గ్రామ పార్టీ అధ్యక్షులు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి వర్ధన్నపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ కుందూరు వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఏనుగల్ గ్రామం నుండి భారీ మెజార్టీ ఇవ్వాల్సిందిగా ఆయన కోరారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమిష్టి కృషిచేసి పార్టీ గెలిచే విధంగా అందరూ కలిసి పనిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, మండల పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్‌లు మాట్లాడుతూ ఎన్నికల గ్రామం కాంగ్రెస్ పార్టీ కంచుకోట అనే విధంగా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని వర్ధన్నపేటలో ఈసారి కాంగ్రెస్ సత్తా చాటాలన్నారు. సోనియా గాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు మాసాని సువార్త, సీనియర్ నాయకులు తొర్రి పద్మ, బిక్షపతి, భాస్కర్, ధోని సంపత్, యూత్ నాయకులు నాగరాజ్, చందు పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడిపై అక్రమకేసులు ఎత్తివేయాలి : టీడీపీ

నవతెలంగాణ-కాజీపేట

ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు పై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని తెలుగుదేశం పార్టీ వరంగల్ పార్లమెంట్ సభ్యులు అర్షణపల్లి విద్యాసాగర్ రావు అన్నారు.కాజీపేట బాపూజీ నగర్ రైల్వే క్వార్టర్స్ లో కాలమాల మహేందర్ ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు పైన అక్రమంగా పెట్టిన కేసులు ఎత్తివేయాలనిన్నారు. ఈ కార్యక్రమంలో కాలమాల సరస్వతి, బర్ల యాకూబ్, హరి దాస్యం, సురేష్, శేషాద్రి,మహేష్, అంకిత,రాజ, సరోజ,తదితరులు పాల్గొన్నారు.



లక్ష ఓట్ల మెజార్టీయే లక్ష్యంగా పనిచేయాలి



నవతెలంగాణ-పర్వతగిరి

ఈనెల 30 న జరిగే అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ కు లక్ష ఓట్ల మెజారిటీ లక్ష్యం గా కార్యకర్తలు పనిచేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, నియోజక వర్గం పరిశీలకులు కరిమిల్ల బాబురావు కోరారు. మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలలో జరిగే ఎన్నికల ప్రచార కార్యక్రమానికి సంబంధించి మండల సమన్వయ కమిటీ,బి ఆర్ ఎస్ ప్రజా ప్రతినిధులు,పార్టీ కార్యకర్తలు, ఉద్యమ కారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు మండలంలోని వడ్లకొండ,రోళ్ళకల్,నారాయణపురం, తురకల సోమారం, జమాలపూరం, గోరు గుట్ట తండా, చౌటపల్లి, హట్య తండా, దౌలత్‌నగర్, చెరువు కొమ్ము తండా ఇస్లావత్ తండా,గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారని పార్టీ శ్రేణులు,కార్యకర్తలు, ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల సభ్యులు,పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీపీ కమల, జెడ్పిటీసీ సింగ్ లాల్,మాజీ జెడ్పిటిసీ లు మెడిశెట్టి రాములు, పంతులు నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు రంగు కుమార్,వైస్ ఏపీపీ రాజేశ్వరరావు, జెడ్పీ కో-ఆప్షన్ సర్వర్, మాజీ ఏ ఎం సి డైరెక్టర్‌లు యుగేందర్ రావు,ఏకాంతం, మాజీ ఎంపీపీ రంగు రజిత, రైతు బంధుమండల కో-ఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్, చౌటపల్లి ఎంపిటిసి లావణ్య, బరిగెల విజయ,రాజు,భాస్కర్, సర్పంచ్ లు మహేష్, దేవేందర్, రమేష్, వెంకన్న, ఆయా గ్రామాల ఇంచార్జి లు,మండల సమన్వయ సభ్యులు, కార్యకర్తలు, ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

వాహనం నుండి పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-నల్లబెల్లి



రోజు పనికి వెళ్లే వాహనం నుండి ప్రమాదవశాస్తూ జారిపడి దుగ్గొండి మండలం, మహమ్మదాపురం గ్రామానికి చెందిన బరిగెల రామచంద్రు(52) మృతి చెందిన సంఘటన నల్లబెల్లి మండల కేంద్రంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. దాదాపు 15 సంవత్సరాలుగా కాంక్రీట్‌మిల్లర్ పనికి వెళ్తూ జీవనాన్ని గడిపే రామచంద్రు సోమవారం సాయంత్రం మండలంలోని శనిగరం గ్రామంలో స్లాబ్ పోసి తిరిగి వచ్చి మిల్లర్ ఓనర్ ఇంటివద్దకు వచ్చి తిరిగి తన ఇంటికి వెళ్తున్న సమయంలో ప్రమాదవశాస్తూ బొలెరో వాహనం ముందు డోరు సరిగా వేసుకోకపోవడంతో ఒకేసారి డ్రైవర్ బ్రేక్ వేయగా డోరు ఊడిపోయి క్రింద పడగా తలకు తీవ్ర గాయమై రక్తస్రావం జరగగా కొత్తగట్టు గణేష్, కాకి నరేష్, మామిడి రాజు చూసి వెంటనే నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు మృతుడి భార్య వనమ్మ స్థానిక పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసింది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తుస చేస్తున్నట్లు ఎస్ఐ నగేష్ తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరిన ఆటో డ్రైవర్ల సంఘం



నవతెలంగాణ-మట్టెవాడ

రామ సురేందర్ ఆటో యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో 70 మంది ఆటో డ్రైవర్లు రామ సందీప్ ఆధ్వర్యంలో మంగళవారం శివనగర్ లోని తూర్పు ఎమ్మెల్యే, బారాస ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో భారతీయ రాష్ట్ర సమితిలో చేరారు .ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్ ఎంతో అభివద్ధి చేసామని,గతంలో 42 గుడిసెకాలనీఎలా ఉండేదని, ఇప్పుడు ఎలా ఉందని ఆలోచించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతిపక్ష పార్టీలను నిలదీయాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో మీకు అండగా ఉంటానని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ యిచ్చారు. తన మీద నమ్మకంతో పార్టీలో చేరిన ఆటో యూనియన్ నాయకులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ సురేందర్ ఆటో యూనియన్ అధ్యక్షులు కోట విజయ్ కుమార్, కార్యదర్శి సింగారపు సదానందం, కోశాధికారి మిట్టపల్లి, రమేష్, ఉపాధ్యక్షులు చిదిరాల ముకేశ్, పూల రాకేష్, సహాయ కార్యదర్శులు దర్శనాల కుమారస్వామి, గుల్లపెల్లి సతీష్, ఆర్గనైజేషన్ ఎండీ పాషా, సలహాదారులు శాగంటి ప్రభాకర్, కొమ్ముల ఎల్లన్న, స్వామి, శ్రీను, రవి, సునీల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
హనుమకొండ
14
బుధవారం | నవంబర్ 8, 2023 | www.navatelangana.com

పార్టీ గెలుపుకు కార్యకర్తలు సహకరించాలి : విశాల్

నవతెలంగాణ-వర్ధన్నపేట

తెలంగాణ ఉద్యమ పార్టీ బీఆర్ఎస్ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి సహకరించాలని బీఆర్ఎస్ సోషల్ మీడియా ఉమ్మడి జిల్లా ఇంచార్జి ఆరూరి విశాల్ పిలుపునిచ్చారు. వర్దన్నపేట సోషల్ మీడియా మెంబర్ కొండేటి మధు ఆధ్వర్యంలో మున్సిపాలిటి 3వ, 10వ డివిజన్‌ల నాయకులు మంగళవారం హన్మకొండ ప్రశాంత్ నగర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో నూతనంగా పార్టీలో చేరగా విశాల్ పార్టీ కండువా కప్పి స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియాలో బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువయ్యే విధంగా ప్రచారంచేసి పార్టీ గెలుపు కోసం పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందుల యాదగిరి, బర్ల సోమయ్య, కొండేటి శేఖర్, పసునూరి శ్రీకాంత్, అర్ర గౌతం, తుమ్మల రెడ్డి, కన్నం శశికాంత్, మారపల్లి శివ పాల్గొన్నారు.



క్యాన్సర్ నిర్మూలనకు ప్రజలు సహకరించాలి

- డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ యాకూబ్‌పాషా

నవతెలంగాణ-హసన్‌పర్తి



క్యాన్సర్ వ్యాధి నిర్మూలనకు ప్రజలందరు సహకరించాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ యాకూబ్‌పాషా అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత శ్రేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హసన్‌పర్తి యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వాణిశ్రీ ఆధ్వర్యంలో మంగళవారం ఏఎన్ఎం, ఆశాలకు క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. క్యాన్సర్ వ్యాధి లక్షణాలు ఉన్న వారు జాగ్రత్తలు పాటిస్తే ఆరోగ్యవంతులుగా జీవించవచ్చున్నారు. క్యాన్సర్ వ్యాధి వల్ల రోగులు భయపడాల్సిన అవసరం లేదన్నారు. వ్యాధిని గుర్తించి తగిన జాగ్రత్తలు పాటించి పోషకాహారం తీసుకుంటే నయమవుతుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో పనిచేసే ఏఎన్ఎంలు, ఆశాలు రోగులకు తగిన సలహాలు, సూచనలు అందించి మెరుగైన మందులు అందేవిధంగా జాగ్రత్తలు తీసుకునేందుకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఐఓ, డీఎస్ఓ డాక్టర్ ఉమశ్రీ, డీఈఎంఓ అశోక్ రెడ్డి, పీహెచ్ఎన్ మెరీనా సిస్టర్, హెల్త్ అసిస్టెంట్లు కందుకూరి సంతోష్ కుమార్, లచ్చులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలవేళ కొనుగోళ్లు ఎలా...?

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలో వరి కోతలు ప్రారంభమయ్యాయి, కానీ కొనుగోలు కేంద్రాల ఏర్పాటు జాడ కనిపించడం లేదు, ఎన్నికల హడావిడిలో ధాన్యం కొను గోలు కేంద్రాల గురించి ఆలోచించే వారే కరువయ్యారు. పొలాలు కోతకు వచ్చిన పొలాల్లో తడి ఆరకపోవడంతో గంటల్లో కోయాల్సిన ఎకరం పొలానికి ప్రస్తుతం రెండు గంటల నుండి మూడు గంటల సమయం పడుతుంది, దీంతో రైతుకు అదనపు భారం పడుతుంది, ఎలాగోలా కోతలు కోసి ధాన్యాన్ని కేంద్రాలకు తరలిస్తే అక్కడ కొనుగోలు కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది, కోతలు ప్రారంభమై వారం రోజులవుతున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎన్నికల బిజీలో పడి కొనుగోలు కేంద్రాలను పట్టించుకోవడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

భారంగా మారుతున్న అద్దె పరదాలు ...

ఖరీఫ్ లో వరి సాగు చేసిన రైతులు వారం రోజులుగా కొనుగోళ్ల కోసం ఎదురుచూస్తున్నారు. ఓ పక్క వరి కోతలు సాగుతుంటే కొనుగోలు కేంద్రాలు జాడలేక రైతులు ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. మండలంలో జల్లి ఎల్లయ్యగూడెం గ్రామాలలో వారం రోజులుగా రైతులు వరి కోస్తున్నారు. ఈరోజుల్లో తుఫాను అల్పపీడన ద్రోని ప్రభావంతో ఎప్పుడు వర్షం వస్తుందో తెలియని పరిస్థితులు ఉన్నాయి. ఈ భయంతో రైతులు వరి కోతలు ప్రారంభిస్తుంటే మరోపక్క ధాన్యాన్ని ఎక్కడ అమ్మాలో అర్థం కావడం లేదు, వర్షాల భయానికి కొందరు రైతులు తక్కువ ధరకు దళారులకు, రైస్ మిల్లర్లకు అమ్ముతున్నారు. కోసిన రైతులు మరో రెండు వారాలు పడిగాపుల తో తప్పని పరిస్థితి కనబడుతుంది, ఎన్నికల బిజీలో ఉంటూ ప్రభుత్వ అధికారులు కొనుగోళ్లపై ఇంకా స్పష్టతకు రానట్లు తెలుస్తుంది, అధికారుల తీరు ఇలా ఉంటే కొనుగోలు వేగవంతం అయ్యేలా చూడాల్సిన అధికారులు ప్రజాప్రతినిధులు, కొనుగోళ్లపై ప్రశ్నించాల్సిన ప్రతిపక్షాలు రైతుల తిప్పలు పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి, అసలే కొనుగోలు కేంద్రాలలో ధాన్యం ఆరబోసుకునేందుకు ప్లాట్‌ఫాం లేక పరదాలు కిరాయి తెచ్చి వాటిలో దాన్యం ఆరబోస్తున్నారు. కొనుగోలు ఆలస్యం అవుతుండడంతో పరదాల కిరాయిలు వేళల్లో అవుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కొనుగోలు కేంద్రాలకు చేరని గన్నీసంచులు .....

మండలంలో ఈ ఖరీఫ్ 84 23 ఎకరాలలో వరి సాగు అయింది సుమారు 16. 63 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి రానుంది, దీనికోసం 11 కొనుగోలు కేంద్రాలలో ఏర్పాటు అవసరం ఉంది, 60 వేల గన్ని సంచులు అవసరం కాగా ఇప్పటికి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంపై అధికారుల అలసత్వం ఉందని రైతులు విమర్శిస్తున్నారు. గండి సంచులు లేకనే కొనుగోలు ప్రారంభించడంలేదని అభిప్రాయాలు వ్యక్తమవుతు న్నాయి. ఖరీఫ్ లో అక్టోబర్ నెలలోనే గన్ని సంచులు సిద్ధం చేసి కొనుగోలు సన్నద్ధం కావాల్సి ఉంది, ఇప్పటికైనా కొనుగోలు కేంద్రాలపై అధికారులు నిర్లక్ష్యం వీడి తక్షణమే కొనుగోలు జరిగేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

వరి కోతల మొదలై వారం రోజులైతాంది : జక్క వీరస్వామి

ఈ ఖరీఫ్ లో రెండు ఎకరాలలో దొడ్డు రకం వరి సాగు చేశాను పొలం కోసి వారం రోజులవుతుంది సెంటర్లలో ధాన్యం ఆరబోశాను, అధికారులు ఇటువైపు రావడం లేదు కొనుగోలు ఎప్పుడు జరిపేది చెప్పడం లేదు, ఇప్పటికైనా అధికారులు స్పందించి కొనుగోలు నిర్వహించాలి.

బీఆర్ఎస్‌ను వీడుతున్న ఉద్యమకారులు

నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుల పరిస్థితి పార్టీలో రోజురోజుకు ఆందోళనకరంగా మారింది. ఒక్కొక్కరుగా పార్టీని వీడడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఆందోళన మొదలైంది. గత రెండు రోజుల క్రితం మడిపల్లిలో తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన ఉద్యమకారుడు చిలువేరు రమేష్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో బీఆర్ఎస్ పార్టీ ఉనికికే ప్రమాదం ఏర్పడింది. ఎమ్మెల్యే వ్యవహార శైలీతో ఇటు ఉద్యమకారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధుల్లో నైరాశ్యం మొదలైంది. పార్టీ ప్రారంభం నుంచి పనిచేస్తున్న కార్యకర్తలు సైతం ఎమ్మెల్యే పనితీరుతో ఇబ్బందులు పడుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గత వారం రోజుల క్రితం 'నవ తెలంగాణ' దినపత్రికలో 'ఓటమి భయంతోనే ఎమ్మెల్యే మంతనాలు' అనే కథనంపై వచ్చిన వార్తా కథనంపై ఎమ్మెల్యే స్వయంగా రంగంలోకి దిగి విలీన గ్రామాలలోని డివిజన్ అధ్యక్షులు, కార్పోరేటర్లతో సర్వే రిపోర్టు తెప్పించుకొని సమీక్ష నిర్వహించారు. వారిలో కొంత మంది ఎమ్మెల్యే ఏమనుకుంటాడోనని కొంత సర్వే రిపోర్టును స్వంతంగానే తయారు చేయించి ఎమ్మెల్యేను సంతృప్తి చేసినట్లు సమాచారం. అయితే ఎమ్మెల్యే వారి మాటలు నమ్మకనే ప్రత్యేకంగా సర్వే చేయించి కసరత్తును ప్రారంభించినట్లు తెలిసింది. సర్వే అనంతరం కొంత మంది సర్పంచ్‌లకు కొంత మొత్తం ఇనాం ఇచ్చి సంతృప్తి చేయ



గా ఇనాంపొందని వర్గం నైరాశ్యంతో ఉన్నట్లు తెలిసింది. అంతేకాకుండా మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలను కొంత మందిని మాత్రమే సంతృప్తి చేయగా మరికొంత మందిని పట్టించుకోకపోవడంతో నిరాశకు గురైన వర్గంతో పాటు ఇనాం పొందిన ప్రజాప్రతినిధులు సైతం ఎమ్మెల్యేపై అసహనంతో ఉండి పార్టీని వీడేందుకు సిద్ధపడుతున్నట్లు తెలిసింది. పార్టీలో గుర్తింపు లేక ఎన్నికల నేపథ్యంలోనే ఎమ్మెల్యే ప్రవర్తన ఇలా ఉంటే ఎన్నికల్లో విజయం సాధిస్తే ఆ పరిస్థితి ఎలా ఉంటుందోనన్న చర్చ జరుగుతుంది. ఇప్పటికే ఎమ్మెల్యే పనితీరుతో అసంతృప్తితో ఉన్న వర్గం ఏకమై మూకుమ్మడిగా పార్టీని వీడే పరిస్థితి ఎదురైందని పార్టీ శ్రేణుల్లోనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొంత మంది పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే పనితీరును మార్చుకొని పార్టీ కోసం పనిచేసే వారికి గుర్తింపు ఇస్తే పార్టీ పటిష్టత మరింత మెరుగుపడుతుందని పలువురు సూచన ప్రాయంగా చెపుతున్నారు. అంతేకాకుండా ఎమ్మెల్యే వర్ధన్నపేట నియోజకవర్గంలో పార్టీ శ్రేణులను గ్రూపులుగా విడగొట్టి ధనబలంతో అధికారాన్ని చేజిక్కించునే విధంగా కొనసాగిస్తే పార్టీ ఉనికికే ప్రమాదమని మ రో వర్గం హెచ్చరిస్తున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న ఉద్యమకారులతో పాటు పార్టీ కేడర్‌ను కాపాడుకోలేని పరిస్థితిలో ఉంటే నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు బంగపాటు తప్పదన్న వాదనలను పార్టీ శ్రేణుల్లో బలంగా వినిపిస్తుంది. ఇక ఎమ్మెల్యే పనితీరు మెరుగుపర్చుకొని పార్టీలో గ్రూపు రాజకీయాలు చేయకుండా పార్టీ శ్రేణులను సమదృష్టితో చూస్తే తప్ప పార్టీకి పూర్వ వైభవంరాదని పలువురు పార్టీ సీనియర్ నేతలు చెబుతున్నారు. ఇక నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ఎమ్మెల్యే ఏవిధంగా ముందుకు సాగుతారోనని పార్టీ శ్రేణులు ఎదురుచూస్తున్నారు.

ఉద్యమకారుడిగా పార్టీలో గుర్తింపులేకనే కాంగ్రెస్‌లో చేరా : చిలువేరు రమేష్, తెలంగాణ ఉద్యమకారుడు

పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న మడిపల్లికి చెందిన చిలువేరు రమేష్ ఒక ఉద్యమకారుడిగా పార్టీలో తనకు గుర్తింపు ఇవ్వలేదనే అసంతృప్తితోనే పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరానని అన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్‌లో మంచి భవిష్యత్తు ఉంటుందని కాంగ్రెస్ మెనిఫెస్టోలో ఉందని కాంగ్రెస్ చెబుతున్న 6 గ్యారంటీ స్కీములు పేదల బతుకుల్లో వెలుగులు నింపుతాయనే ఆశాభావంతోనే చేరినట్లు చెబుతున్నారు.

బీఆర్ఎస్ గెలిస్తేనే పేదలకు న్యాయం

- వర్ధన్నపేట మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణభాస్కర్



నవతెలంగాణ-వర్ధన్నపేట

రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ గెలిస్తేనే నిరుపేదలకు న్యాయం జరుగుతుందని వర్దన్నపేట మున్సిపల్ చైర్ పర్సన్ ఆంగోతు అరుణ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని 2వ డివిజన్‌లో కౌన్సిలర్ తోటకూరి రాజమణి, కార్యకర్తలతో కలిసి గడపగడపకు బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అరుణ తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే మరిన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు చేస్తూ పేద, బడుగుబలహీన వర్గాలకు వెన్నుదన్నుగా నిలుస్తారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తోటకూరి శ్రీధర్, మర్రిపుడగల ప్రసాద్, గద్దం సంతోష్, ముంజ క్రిష్ణ, పసునూరి కృష్ణ, తిరుపతి సురేష్, ఎండీ.రఫీ, తదితరులు పాల్గొన్నారు.

10వ డివిజన్‌లో...

వర్దన్నపేట మున్సిపాలిటీ పరిధి 10వ డివిజన్‌లో బీఆర్ఎస్ కౌన్సిలర్ తుమ్మల రవీందర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే రమేష్‌లు భారీ మెజారిటీతో గెలుపొంది హ్యాట్రిక్ సాధించడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలే పార్టీని అధికారంలోకి తీసుకురావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జి సిలువేరు కుమారస్వామి, సమన్వయ కమిటీ సభ్యుడు కంజర్ల రవి కుమార్, డివిజన్ అధ్యక్షుడు కొండేటి సంపత్, బూత్ కన్వీనర్ హన్మకొండ సుధాకర్ లక్ష్మీ ,100 ఓట్ల ఇంచార్జి మల్లెపాక అశోక్, ఐత యకాంతం, కొండేటి సాంబయ్య, కొండేటి భాస్కర్, మల్లెపాక భాస్కర్ తుమ్మల శ్రీధర్, వల్లందాస్ భాగ్య, ఎర్ర శ్రావణ్‌కుమార్, కొండేటి మహేందర్, మల్లెపాక భాస్కర్, కన్నం కుమారస్వామి, కొండెటి బాలకృష్ణ, కొండేటి భాస్కర్, పసునూరి రమేష్, కొండేటి మాధవ్, తుమ్మల చైతు, మహిళ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

11వ డివిజన్‌లో....

వర్దన్నపేట పట్టణంలోని 11వ డివిజన్‌లో వార్డు కౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కోమాండ్ల ఎలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ సంక్షేమ ఫలాలను వివరిస్తూ నూతన మేనిఫెస్టో ద్వారా భవిష్యత్తులో అందబోయే సంక్షేమ పథకాలను వివరించారు. బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి ఆరూరి రమేష్ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకుడు అన్నమనేని మోహన్ రావు, సిలువేర్ కుమారస్వామి, మడిశెట్టి లక్ష్మణ్, సిలివేరు రాజు, అధ్యక్షుడు తోట శ్రీనివాస్, పులి సత్యనారాయణ, బొంపెల్లి వెంకటేశ్వరరావు, చిదిరాల రమేష్, మైసా వీరేందర్, ఎడ్ల మల్లికార్జున్, మహమ్మద్ సొహెల్, బండి సంతోష్, పొడిశెట్టి రవిచంద్ర, ఆకుల కమలాకర్, వెంకటేష్, యాకుబ్ పాష, తదితరులు పాల్గొన్నారు.

మూఢనమ్మకాలు చెడుకు దారితీస్తాయి

- నిట్ వరంగల్ ప్రొఫెసర్ డాక్టర్ కాశీనాథ్

నవతెలంగాణ-కాజీపేట

మనచుట్టూ ఉన్న ప్రతి దానిలో సైన్స్ ఇమిడి ఉందని, మూఢనమ్మకాలు చెడుకు దారితీస్తాయని జాతీయ సాంకేతిక విద్యాలయం నిట్ వరంగల్ ప్రొఫెసర్ డాక్టర్ కాశీనాథ్ అన్నారు. మండలంంలోని కడిపికొండలో సెయింట్ జార్జ్ హైస్కూల్ నందు సర్ సివి రామన్ 135 జయంతి వేడుకలను జేవీవీ కాజీపేట మండల జనరల్ సెక్రెటరీ పాల కుమారస్వామి అధ్యక్షతన గ్లోబల్ సైన్స్ ఫర్ గ్లోబల్ వెల్ బీయింగ్ బీయింగ్ అండ్ కెమిస్ట్రీ ఇన్ డైలీ లైఫ్ అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ కాశీనాథ్ హాజరై మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న ప్రతి దానిలో సైన్స్ ఇమిడి ఉన్నదని, మూఢనమ్మకాలను నమ్మవద్దని, మూఢనమ్మకాల వెనుక దాగి ఉన్నది ఆధ్యాత్మిక మూఢనమ్మకాలన్నారు. ఆధ్యాత్మికత మనకు మానసిక ప్రశాంతతను ఇస్తుందని, మూఢనమ్మకాలు మనల్ని చెడు వైపుకు దారితీస్తాయని, సైన్స్ సాంకేతికత, సమాజం ఒకదానిపై మరొకటి ఆధారపడి పనిచేస్తాయన్నారు. ఇందులో ఏ ఒక్కటి లేకపోయినా సమాజం ముందుకు పోదని సైన్స్ అంటేనే నిత్య అన్వేషణ ప్రతి ఒక్క విషయాన్ని ఆధారాలు ప్రయోగాలతో నిరూపించేది సైన్స్ అన్నారు.

ఈ కార్యక్రమంలో జేవివి సభ్యులు ఎస్ రమ్య, శ్రావణి, జయంతి, ఆశ, డోలి రాజు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

